విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో పొంచి ఉన్న ప్రమాదం... 3


నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక

ప్రభుత్వ యంత్రాలను ప్రైవేటు పనులకు వాడే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి 3

సూర్యాపేట | బుధవారం | 31-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 157 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# తెలంగాణ రైతులకు తీపి కబురు

- రెండో విడత రుణమాఫీ ప్రారంభం
- లాంఛనంగా ప్రారంభించిన సింఎం రేవంత్
- అర్హులకు లక్షన్నర రుణమాఫీ కింద నిధులు విడుదల
- 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల
- రైతుల ప్రయోజనమే మా ప్రాధాన్యం అన్న సింఎం రేవంత్




హైదరాబాద్,జూలై30(( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమని, అందుకనే రుణమాఫీ చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కార్పొరేట్ సంస్థల అధిపతులు బ్యాంకులను మోసం చేస్తున్నారన్న ఆయన.. గత పదేళ్లలో కార్పొరేట్ కంపెనీలు రూ.14 లక్షల కోట్లు ఎగవేశాయని చెప్పారు. కానీ, సాగుకోసం బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పులు తిరిగి కట్టలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ల రుణాలను మాఫీ చేస్తోందని చెప్పారు. రెండో విడత పంట రుణాల మాఫీ నిధుల విడుదల సందర్భంగా శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండో విడత రైతు రుణమాఫీ నిధులు విడుదల చేశారు. ఇప్పటికే రూ.లక్ష ఉన్నవారికి రుణమాఫీ పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6,40,223 మందికి రూ.6190.01 కోట్లు నిధులు విడుదల చేశారు. మూడో విడత కింద 17, 75, 235 మంది రైతులకు రూ.12,224.98కోట్లు విడుదల చేశారు. రాజకీయ ప్రయోజనం కాదు... రైతు ప్రయోజనం ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు సంతోషంగా ఉండాలని 6మే 2022న వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించామని.. గత ప్రభుత్వం 60నెలలు నాలుగు విడతల్లో రూ.లక్ష రుణమాఫీ కూడా పూర్తిచేయలేకపోయారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.25వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయిందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు మాట్లాడారని.. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ చేయాల్సిందేనని ప్రణాళికలు రచించాం.. నిధులు సేకరించామని తెలిపారు నిధుల సమీకరణ చేసి ఇవాళ రెండో విడతలో రూ.6,198కోట్లు ఆరున్నర లక్షల మందికి మేలు జరిగేలా చేస్తున్నామని.. ఇది మా చిత్తశుద్ధి, ఇది మా నిబద్ధత అని ప్రకటించారు. నెహ్రూ ఆనాడు హరిత విప్లవం తీసుకు వచ్చారని.. జై జవాన్, జై కిసాన్ నినాదంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్లిందని రేవంత్ తెలిపారు. పేద రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయకరణ చేశారని.. సోనియమ్మ నేతృత్వంలో ఆనాడు ఆహార భద్రత చట్టం తీసుకువచ్చారని తెలిపారు. ఆనాడు రూ.72వేల కోట్లు రుణాలు మాఫీ చేసి దేశంలో రైతులను ఆదుకుంది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. అప్పుడు .. ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ రైతు పక్షపాతేనన్నారు. నెల తిరిగేలోగా 1.5లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి మా చిత్తశుద్ధి నిరూపించుకున్నామని..

➢ మిగతా 2వ పేజిలో..



# గిరిజన ప్రాంతాల్లో డోలీ కానరావద్దు

- గర్భిణి వసతి గృహాలు అందుబాటులోకి రావాలి
- ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలు చురుకుగా పనిచేయాలి
- గిరిజన సంక్షేమంపై సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,జూలై30((( నిజం చెపుతాం న్యూస్ )

గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు కనిపించకూడదని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గిరిజన మహిళల సౌకర్యం కోసం గర్భిణి వసతి గృహాలు, ట్రైకార్, జీసీసీ, ఐటీడీఏలను యాక్టివేట్ చేయాలని సూచించారు. గత ప్రభుత్వ వ్యవస్థల విధ్వంసంతో గిరిజనుల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని మండిపడ్డారు. అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఫీడర్ అంబులెన్స్‌లను తిరిగి ప్రవేశ పెట్టాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమశాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యానిధి, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గిరిజన ప్రజలకు విద్యా పథకాలు, వైద్యం, సంక్షేమ

➢ మిగతా 2వ పేజిలో..

# డిప్యూటి సింఎం పవన్ కళ్యాణ్‌కు ఊరట

**గత ప్రభుత్వ కేసులపై విచారణ నిలిపివేత**



అమరావతి,జూలై30(( నిజం చెపుతాం న్యూస్ )

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వైసీపీ ప్రభుత్వం పెట్టిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గతంలో గ్రామ వార్డు సచివాలయ వలంటీర్లపై పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని వైసీపీ కేసు పెట్టింది అయితే ఈ కేసుపై గుంటూరు కోర్టు మంగళవారం నాడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పవన్ తరఫు న్యాయవాదులు ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. అన్యాయంగా పవన్‌పై గత ప్రభుత్వం కేసు వేసిందని హైకోర్టు దృష్టికి న్యాయవాదులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గుంటూరు కోర్టుకు ఉన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. గత ప్రభుత్వం పలువురిపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు ఇచ్చిన జీవోను ఉపసంహరించుకునే విషయాన్ని పరిశీలిస్తున్నామని

➢ మిగతా 2వ పేజిలో..

# బిఆర్ఎస్ బాటలోనూ కాంగ్రెస్

**రునమాఫీని పూర్తిస్థాయిలో చేయకపోవడం దారుణం**

**పద్దులపై చర్చలో బిజెఎల్‌పి నేత మహేశ్వర్ రెడ్డి**

హైదరాబాద్,జూలై30(( నిజం చెపుతాం న్యూస్ )

రైతులందరికీ రుణ మాఫీ చేయనందుకే బిఆర్ఎస్ అక్కడ కూర్చొందని, ఇప్పుడు అదే బాటలో కాంగ్రెస్ నడవటం బాధాకరమని బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం శాసనసభలో పద్దులపై జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ రుణ మాఫీకి 30 వేల కోట్లకు పైగా బ్జడెట్ అవసరమని, కాని అంత బ్జడెట్ రుణమాఫీకి కేటాయించలేదని తెలిపారు. ముఖ్యమంత్రి చెప్పిన లెక్కల ప్రకారం 70 లక్షల మంది రైతులు తెలంగాణలో ఉన్నారని, కాని ఇందులో కోత విధించినట్లు తెలుస్తోందన్నారు. ఏ ప్రాతిపాదికన రైతులను ఎంపిక చేశారని ఆయన ప్రశ్నించారు. వరంగల్ సభలో ఎటువంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేస్తామని ఒప్పుకున్నారని, మెలికలు లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఏడాది రైతు బంధు పడలేదని, సీజన్ రైతు బంధు విడుదల చేయాలని కోరారు. రైతు బందుకు , రైతు భరోసా కు వేర్వేరు నిధులు కేటాయించాలన్నారు. రైతు భరోసాపై అసెంబ్లీ లో చర్చ పెడతామని ముఖ్యమంత్రి చెప్పారని, చర్చ ఎప్పుడు పెడతారో చెప్పాలని కోరారు. కౌలు రైతుల గోస పట్టించుకునే నాథుడే లేరని, తెలంగాణలో దాదాపు 15 లక్షల కౌలు రైతు లు ఉన్నారని, వారు మీరిచ్చిన హామీతో మీకు ఓటేశారని మహేశ్వర్ రెడ్డి అన్నారు. కౌలు రైతు లకు ఇస్తామన్న పెట్టుబడి సహాయం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. పంట బోనస్ రూ. 500 ఇవ్వాలని, ఎన్నికల హామీలు భారెడు నిధులు మాత్రం జానెడు అనే విధంగా ఉందన్నారు. బ్జడెట్ అంకెల గారడీ గా ఉందని ఆయనన్నారు. వ్యవసాయానికి 49 వేల కోట్లు అవసరమైతే బ్జడెట్‌లో రూ. 31 వేల కోట్ల ఇచ్చారని తెలిపారు.

➢ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్

**హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ మదన్ బి లోకూర్ నియామకం**

హైదరాబాద్,జూలై30(నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్ కొత్త ఛైర్మన్‌గా జస్టిస్ మదన్ భీమ్‌రావు లోకూర్ నియమితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన హైకోర్టు సీజేగా, ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త ఛైర్మన్‌ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది.

➢ మిగతా 2వ పేజిలో..

# స్టేషనరీ వాచ్‌మెన్ సమయస్ఫూర్తి

**రైలును ఆపడంతో వందలాదిమందికి తప్పిన ముప్పు**

**కేరళలో ట్రాక్‌లపై వరదలా నీటి ప్రవాహం**

తిరువనంతపురం,జూలై30 ( నిజం చెపుతాం న్యూస్ )

వరద నీరు పచ్చని ప్రాంతాలను నాశనం చేసింది. పల్లథోల్ నగర్ - వడకంచెరి మధ్య వరద కారణంగా చాలా రైళ్లు రద్దు చేయబడ్డాయి. వీటిలో రైలు నంబర్ 16305 ఎర్నాకులం-కన్నూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌ను త్రిసూర్‌లో నిలిపివేశారు. రైలు నెం. 16791 తిరునెల్వేలి-పాలక్కాడ్ పాలరువి ఎక్స్‌ప్రెస్‌ను అలువా వద్ద నిలిపివేశారు. రైలు నెం. 16302 తిరువనంతపురం-షోరనూర్ వేనాడ్ ఎక్స్‌ప్రెస్‌ను చాలకుడి వద్ద నిలిపివేశారు. ట్రాక్ నీటితో నిండి ఉంది. ఈ క్రమంలో కేరళ వరదలకు సంబంధించిన ఒక వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. రైల్వే ట్రాక్ పై వరద నీరు పొంగిపొర్లుతోంది. అంతేకాదు.. ఆ రైల్వే ట్రాక్‌ను ముంచెత్తేందుకు వరద నీరు వేగంగా పారుతోంది. ఆ సమయంలో రైలు ఆ పట్టాల పైకి వచ్చి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. ఒక స్టేషనరీ వాచ్‌మెన్ అలర్ట్ అయి రైలును ఆపడంతో పెను ప్రమాదం తప్పింది. ట్రైన్ నంబర్.16526 అదే సమయంలో

➢ మిగతా 2వ పేజిలో..

# ఇదే సభలో కులగణన బిల్లు ఆమోదిస్తాం

**అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యలపై రాహుల్ సవాల్**

**ఠాకూర్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందన**



న్యూఢిల్లీ,జూలై30(( నిజం చెపుతాం న్యూస్ )

ఇదే సభలో కులగణన బిల్లును ఆమోదించి చూపుతామని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మంగళ వారం ప్రకటించారు. లోక్ సభలో బిజెపి ఎంపీ అనురాగ్ ఠాకుర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ తీవ్రంగా విరుచుకుపడ్డారు. తనను అవమానించారని మండిపడ్డారు. అనురాగ్ ఠాకుర్ 'ఎవరికైతే తమ కులం కూడా తెలియదో వారు కుల గణన గురించి మాట్లాడుతున్నారని అన్నారు. దీనిపై రాహుల్ గాంధీ స్పందిస్తూ ఎవరైతే ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వారికి సంబంధించిన సమస్యలు

➢ మిగతా 2వ పేజిలో..



# శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న వరద

**ఏడు క్రస్ట్ గేట్లు ఎత్తి సాగర్‌కునీటి విడుదల**

➢ మిగతా 2వ పేజిలో..

# జిఎస్టీ కుంభకోణంపై సిబిఐ విచారణ

**అమిత్‌షాకు రాజాసింగ్ లేఖ**

➢ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ రైతులకు తీపి కబురు

➤ మొదటి పేజి తరువాయి

అగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులను రుణ విముక్తులను చేస్తామన్నారు. జూలై, ఆగస్టు నెలలు చరిత్రలో లిఖించదగ్గ నెలలు. దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ రికార్డు సృష్టించిందన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని.. గత బీఆరెస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ఆరునెలల్లో ఆర్థిక మంత్రి రూ.43 వేల కోట్లు వడ్డీ చెల్లించారని ఆరోపించారు. 12 రోజుల్లోనే రుణమాఫీకి 12వేల కోట్లు సేకరించిన ఆర్థిక మంత్రి, వారి సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. అసెంబ్లీ

సమావేశాలు జరుగుతున్నందున రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు అసెంబ్లీలోనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతులు, పంట పొలాలు, పంటలకు సంబంధించిన ఆంశాలతో ఆకర్షణీయం గా ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి కార్యక్రమం పూర్తి చేశారు. గతంలో అనేక మంది రైతులు సొంత పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయారు. ఏ రైతు కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోకూడదనేదే మా విధానం. అందుకే ఇవాళ రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలన్నీ మాఫీ చేశాం. రాష్ట్రంలోని రైతులందరి




ఇళ్లల్లో ఇవాళ పండుగ రోజు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేశాం. రెండో విడతగా రూ.6,190 కోట్లు మాఫీ చేశాం.' అన్నారు. రుణమాఫీ కింద సుమారు 6.4 లక్షల మంది రైతుల ఖాతాల్లో రెండో విడతగా రూ.6,190 కోట్లు జమ చేసింది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు విడుదల చేశారు. ఇప్పటి వరకు 17.75 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరింది. రెండు దశల్లో కలిపి రైతుల ఖాతాల్లో రూ.12,225 కోట్లు జమ చేశారు.

గత ప్రభుత్వంలో పూర్తిగా మూలనపడ్డ పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన మంత్రి... ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామన్నారు. ఒకే పంటకాలంలో రూ.2 లక్షల మేర రుణమాఫీ చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. ఆయిల్‌పామ్ సరఫరాలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ' రైతులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం. ఆగస్టులో రూ.2 లక్షల్లోపు ఉన్న రుణమాఫీని కూడా అమలు చేస్తాం. పంటలబీమా ద్వారా రైతులకు అండగా ఉంటాం. త్వరలోనే గతంలో కంటే భిన్నంగా రైతుభరోసా విధివిధానాలు రూపొందిస్తాం. ఐదేళ్లలో 5 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ వేయాలని కోరుతున్నాం. అనేక రాష్ట్రాలకు పామాయిల్ సరఫరా చేసే స్థాయికి మనం చేరాలి. రైతేరాజు అనే నినాదానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్థం చెబుతోందని తుమ్మల అన్నారు. రాహుల్ గాంధీ హామీలు ఇచ్చినప్పుడు అందరూ అనుమానాలు వ్యక్తం చేశారని, వారి అనుమానాలను పటాపంచలు చేస్తూ రుణమాఫీ చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతుల మేలుకోరే రుణమాఫీపై శరవేగంగా నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా రెండో విడతగా రుణమాఫీ పొందిన లబ్దిదారులకు ఆయన అభినందనలు తెలిపారు.

# స్టేషనరీ వాచ్‌మెన్ సమయస్ఫూర్తి

➤ మొదటి పేజి తరువాయి

ట్రాక్ మీదకు వస్తుండగా స్టేషనరీ వాచ్‌మెన్ రైలును ఆపాడు. దీంతో రైలు ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. కేరళలో వరదల కారణంగా వరద నీరు పట్టాల పైకి చేరడంతో రైల్వే శాఖ నాలుగు రైళ్లను రద్దు చేసింది. 12 రైళ్లను పాక్షికంగా రద్దు చేసింది.కేరళలోని వాయనాడ్ జిల్లాలోని మెప్పాడి సమీపంలోని కొండ ప్రాంతాలలో మంగళవారం ఉదయం సంభవించిన భారీ కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఇప్పటివరకు వందమంది వరకు మరణించారు, చాలా మంది గాయపడ్డారు. ఇది కాకుండా వందలాది మంది ప్రజలు చిక్కుకుపోయారని, వారిని సురక్షిత ప్రదేశానికి తీసుకెళ్లడానికి రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆ ప్రాంతంలో ఎక్కడ చూసినా వరదనీరు కనిపిస్తుంది. విధ్వంసం కళ్లకు కట్టినట్టు స్పష్టంగా కనిపిస్తుంది. కేరళ ప్రభుత్వం మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలో అధికారిక సంతాప దినాలు ప్రకటించింది. ఈ ఘటన పై కాంగ్రెస్ నేత కే సురేష్ స్పందించారు. వయనాడ్ కొండచరియలు విరిగిపడటం చాలా దిగ్భ్రాంతికరమైన సంఘటన అన్నారు. ఈ ఘటనలో చాలా మంది మరణించారు. వంతెన కూలిపోయి నీరు ప్రవహిస్తోంది. కొండచరియలు విరిగిపడిన ప్రదేశంలో ఒక గ్రామం పూర్తిగా కొట్టుకుపోయింది. కేరళ ప్రభుత్వం సహాయక చర్యలు ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం, వైమానిక దళం, ఎన్‌డిఆర్‌ఎఫ్ అన్నీ అక్కడికి చేరుకున్నాయి. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షం కారణంగా సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడుతోంది. మలప్పురంలోని నిలంబూర్ ప్రాంతంలో ప్రవహించే చలియార్ నదిలో చాలా మంది గల్లంతయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా ముండక్కైలో అనేక ఇళ్లు, దుకాణాలు, వాహనాలు శిథిలాల కింద కూరుకుపోయాయి. ఘటనా స్థలానికి వెళ్లే వంతెన కొట్టుకుపోవడంతో రక్షించడంలో ఇబ్బంది ఏర్పడింది. తాత్కాలిక వంతెనలు నిర్మించేందుకు, హెలికాప్టర్ ద్వారా ప్రజలను తరలించేందుకు, విపత్తు జరిగిన ప్రాంతంలో అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సైన్యం సహాయం తీసుకుంటామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ హామీ ఇచ్చారు. వైమానిక దళానికి చెందిన రెండు హెలికాప్టర్లు కూడా ఇప్పటికే అక్కడికే చేరుకున్నాయి. అయితే వర్షం కారణంగా ల్యాండింగ్ చేయడంలో ఇబ్బంది ఏర్పడింది. సంఘటనా స్థలానికి అదనపు ఎన్‌డిఆర్‌ఎఫ్‌ని కూడా పంపించారు. రెస్క్యూ ఆపరేషన్ కోసం ఆర్మీని కూడా రంగంలోకి దించారు. 225 మంది సైనికులతో సహా నాలుగు సైనిక బృందాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. గాయపడిన వారికి సహాయం చేయడానికి వైద్య సిబ్బందిని కూడా ఆర్మీ యూనిట్లలో చేర్చారు. కొండచరియలు విరిగిపడటం వల్ల గ్రామాల్లో పెద్ద ఎత్తున విధ్వంసం చోటు చేసుకుంది. ముండక్కై, చురల్‌మల, అత్తమాల, నూల్‌పూజ గ్రామాల చిత్రం రూపురేఖలు మారి

ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. వరద నీటిలో కొట్టుకుపోయిన వాహనాలు చాలా చోట్ల చెట్ల కొమ్మల్లో కూరుకుపోయి అక్కడక్కడా నీట మునిగాయి. ఉప్పొంగిన నదులు తమ పంథాను మార్చుకుని నివాస ప్రాంతాల్లోకి ప్రవహిస్తూ మరింత విధ్వంసం సృష్టిస్తున్నాయి. కొండలపై నుంచి పెద్దపెద్ద రాళ్లు దొర్లడం రెస్క్యూ సిబ్బందికి అడ్డంకులు సృష్టిస్తోంది. సహాయక చర్యల్లో నిమగ్నమైన ప్రజలు భారీ వర్షం మధ్య మృతదేహాలను, గాయపడిన వారిని అంబులెన్స్‌ల్లో తీసుకువెళ్లడం కనిపించింది. కొండచరియలు విరిగిపడిన ఘటనల కారణంగా పెద్ద ఎత్తున చెట్లు నేలకొరిగాయి.

# ఇదే సభలో కులగణన బిల్లు ఆమోదిస్తాం

➤ మొదటి పేజి తరువాయి

లేవనెత్తుతారో వారిని కించపరుస్తున్నారని అన్నారు. కులం తెలియని వారు కూడా కుల గణన గురించి మాట్లాడుతున్నారు. ఈ సభలోనే మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ రిజర్వేషన్‌ను వ్యతిరేకించారని నేను స్పీకర్‌కు గుర్తు చేయాలనుకుంటున్నాను అని బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ సభలో అన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామని దేశానికి హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ తన వాగ్దానాన్ని పునరుద్ఘాటించారు. మీరు ఎంత కావాలనుకుంటే అంతగా నన్ను అవమానించవచ్చు, కానీ మేము పార్లమెంటులో కుల గణనను పాస్ చేస్తామని రాహుల్ గాంధీ అన్నారు. తర్వాత ఠాకూర్ తన వ్యాఖ్యల్లో ఎవరి పేరును ప్రస్తావించలేదని చెప్పారు. కులం గురించి తెలియని వ్యక్తి కుల గణన గురించి మాట్లాడుతున్నారని నేను అన్నాను, కానీ నేను ఎవరి పేరు ప్రస్తావించలేదని అనురాగ్ ఠాకుర్ తెలిపారు. కానీ తర్వాత రాహుల్ గాంధీ , ఠాకూర్ తనను దుర్భాషలాడారని, అవమానించారని

ఆరోపించారు. అయితే ఆయన నుంచి తాను క్షమాపణలు కోరుకోవడం లేదన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన హామీల్లో కుల గణన ఒకటి. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ దీనిని భారతదేశం యొక్క ఎక్స్-రే అని పిలిచారు. దేశంలో ఎంత మంది వెనుకబడినవారు, దళితులు, గిరిజనులు ఉన్నారో ఎవరికీ తెలియదా? జనాభాలో అత్యధికంగా ఉన్న వారికి వారి సంఖ్య తెలియదు. బిజెపి ప్రభుత్వానికి కులాల డేటా అక్కర్లేదు. కానీ వివిధ కుల సమూహాల జనాభాను నిర్ధారించడానికి మేము భారతదేశం యొక్క ఎక్స్-రేను పొందుతాము. కుల గణన పూర్తయితే దేశం మారిపోతుంది' అని రాహుల్ గాంధీ అన్నారు. కాగా కుల ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని బిజెపి ఆరోపించింది.

## భక్తులకు పరిశుభ్రమైన ఆహారం

### హోటల్ యజామనులకు టిటిడి ఇవో ఆదేశాలు

తిరుమల,జూలై30( నిజం చెపుతాం న్యూస్ ) తిరుమలకు వచ్చే భక్తులకు హోటళ్లలో పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందించాలని టీటీడీ ఈవో జె. శ్యామలరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తిరుపతి పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో పెద్ద, జనతా క్యాంటీన్లు, ఏపీటీడీసీ హోటళ్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. హోటళ్లతో సహా అన్ని తినుబండారాల విక్రయ ప్రాంతాలలో వ్యర్థాలను తొలగించేందుకు రెండు డస్ట్ బిన్ల వ్యవస్థను నిర్వహించాలని తెలిపారు. భక్తుల నుంచి అభిప్రాయాన్ని పొందడానికి ఫిర్యాదులు, సూచనల పె÷-టటెను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని హోటళ్లలో చెత్తను తడిచెత్త, పొడి చెత్తగా సేకరించాలన్నారు. హోటళ్ళు ఆహార పదార్థాల ధరలతో ప్రదర్శన బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హోటల్ లైసెన్స్ పొందిన వారు వాటిని ఎటువంటి సబ్ లీజుకు ఇవ్వరాదని, సవరించిన ధరలను రెవెన్యూ విభాగానికి అందజేయాలని సూచించారు. వాటర్ బాటిళ్ల ను రూ.20కి మించి అమ్మకూడదని, తనిఖీ సమయంలో నిర్దేశిరచిన మార్గదర్శకాలను ఉల్లంఘించి నట్లు తేలితే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవోలు , జేఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ కుంభకోణంపై సిబిఐ విచారణ

అమిత్‌షాకు రాజాసింగ్ లేఖ

హైదరాబాద్,జూలై30(( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ రాష్ట్రంలో తాజాగా వెలుగు చూసిన జిఎస్టీ కుంభకోణాన్ని సిఐడి నుంచి సిబిఐకి బదిలీ చేయాలని గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను కోరారు. ఈ మేరకు మంగళవారం అమిత్‌షాకు లేఖ రాశారు. తెలంగాణ వాణిజ్యపన్నుల శాఖ విభాగంలో రూ.1000 కోట్ల అవినీతి జరిగిందని నిర్ధారిస్తూ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కుంభకోణంలో ఏ5గా రాష్ట్ర మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ పేరును పోలీసులు పేర్కొన్నారని అన్నారు.తాజాగా ఈ కేసును సీఐడీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందించి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే విధంగా వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారులు ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ కలిసి జీఎస్టీ పన్ను ఎగవేతదారులకు సహకరించినట్టు అంతర్గత ఆడిటింగ్‌లో అధికారులు గుర్తించారు.

## తెలంగాణ విద్యుత్ విచారణ కమిషన్‌కు కొత్త ఛైర్మన్

➤ మొదటి పేజి తరువాయి

ఇంతకు ముందు కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి వ్యవహరించారు. అయితే సుప్రీం కోర్టు సూచనలతో ఆయన రాజీనామా చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు... యాదాద్రి, భద్రాద్రి సబ్‌క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై విచారణ చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ కమిషన్ ను ఏర్పాటు చేసింది. ఛైర్మన్‌గా జస్టిస్ ఎల్.నరసింహారెడ్డిని నియమించారు. విచారణ జరుగుతున్న సమయంలో.. కమిషన్ ఏర్పాటు, దాని ఛైర్మన్ నిష్పాక్షికతను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలని ఆదేశించింది. అదే సమయంలో విచారణ కమిషన్ ఏర్పాటు నోటిఫికేషన్‌ను సైతం కొట్టేయాలన్న కేసీఆర్ వినతిని పరిగణనలోకి తీసుకోలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో కమిషన్ ఛైర్మన్ పదవి నుంచి వైదొలగుతున్నట్లు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి తన రాజీనామా లేఖను న్యాయవాది ద్వారా సుప్రీంకోర్టుకు సమర్పించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త ఛైర్మన్‌ను నియమిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నూతన్ చైర్మన్‌ను నియమించింది.

## డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు ఊరట

➤ మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది వాదనను హైకోర్ట్ పరిగణలోకి తీసుకుంది. అప్పటివరకు గుంటూరు కోర్ట్‌లో జరిగే విచారణపై స్టే ఇవ్వాలని పవన్ న్యాయవాదులు కోరారు. దీంతో విచారణను నాలుగు వారాలకు హైకోర్ట్ వాయిదా వేసింది. అప్పటివరకు పవన్‌పై నమోదైన కేసులో తదనంతర చర్యలు నిలిపి వేయాలని హైకోర్ట్ ఆదేశించింది.

## గిరిజన ప్రాంతాల్లో డోలీ కానరావద్దు

➤ మొదటి పేజి తరువాయి

పథకాలు అందించడంలో ఉన్న పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. గత ప్రభుత్వం గిరిజన సంక్షేమాన్ని నిర్వీర్యం చేసిన విధానాన్ని సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. గత ప్రభుత్వానికి గిరిజన సంక్షేమమనేది అత్యంత అప్రాధాన్యత శాఖగా చూసిందని అధికారులు వెల్లడించారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అధికారులు తెలిపారు. 2014-19 మధ్య కాలంలో గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకాలను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని చెప్పారు. అలాగే గిరిజనులకు సత్వర వైద్యం కోసం తెచ్చిన పథకాలను గత ప్రభుత్వం రద్దు చేసిన విధానంపై సీఎం సమీక్ష జరిపారు. గిరిజన ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు, అరకు కాఫీ మార్కెటింగ్, ఇతర గిరిజన ఉత్పత్తుల అమ్మకాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

## బిఆర్ఎస్ బాటలోనూ కాంగ్రెస్

➤ మొదటి పేజి తరువాయి

కెసిఆర్ మాదిరిగానే సన్న బియ్యం కు బోనస్ ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే.నన్నారు. ఇన్పుట్ సబ్సిడీ ఎప్పటిలోగా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో గత 7 నెలల కాంగ్రెస్ పాలనలో 150 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. గత బిఅర్ఎస్ ప్రభుత్వం రైతులను విస్మరించినందునే వారు అక్కడ కూర్చున్నారని తెలిపారు. భూమాత పోర్టల్ వచ్చేది ఎప్పుడని నిలదీశారు. భూ సర్వే తో నష్టపోయిన ఎంత మందికి మీరు న్యాయం చేశారు? రెవెన్యూ ట్రిబ్యునల్ కసరత్తు మొదలైందా? అని ప్రశ్నించారు. పేదల భూములు కేసిఆర్ లాక్కున్నారని. ఆ భూములు వెనక్కి తీసుకొని న్యాయం చేస్తామని రాహుల్ గాంధీ చెప్పిన మాటేమిటని ప్రశ్నించారు. గులాబి పార్టీ ఎంఎల్ఏలు లక్షల ఎకరాలు దోచుకున్నారని ఆరోపించారు. ఆ లెక్క ఏమైనా తెలిసిందా? అని ప్రశ్నించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 24 లక్షల ఎకరాల అసైన్ భూమి ఉంటే ఇప్పుడు 5 లక్షల మాత్రమే ఉందని, అవి ఎవరు లాక్కున్నారు ? దాని లెక్క ఏమైనా తెలిసిందా? అని ప్రశ్నించారు. దానిపై ఎంక్వైరీ ఏమైనా వేశారా? దీనిపై సిబిఐ ఎంక్వైరీ కి సిద్ధమా? కాళేశ్వరం స్కాం ను సిబిఐ ఎంక్వైరీ కి ఇచ్చేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. ధరణి పోర్టల్ విదేశీ కంపెనీ అధీనంలో ఉందని, విదేశీ కంపెనీకి అప్పజెప్పేందుకు బాధ్యులు ఎవరని అడిగారు. దీనిపై ఇప్పటి వరకు విచారణ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. దీని వెనకున్న మతలబు ఏమిటి? లక్షల ఎకరాల భూమిని బిఆర్ఎస్ బాకాసురులు తింటే ఎందుకు ఎంక్వైరీ లేదు? అని ప్రశ్నించారు. ధరణి సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారని నిలదీశారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నేరవేర్చకుంటే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు కౌంటర్ ఇస్తూ రెండు రోజుల క్రితం కేంద్రం రాష్ట్రానికి ఏమిచ్చింది అనేది వివరించామని, కేంద్రం ఇచ్చిన నిధుల మీద చర్చ కు సిద్ధమని అన్నారు. ధరణి లో జరిగిన అవినీతి పై విచారణ అడిగితే స్జబెక్ట్ డివియేట్ చేస్తున్నారన్నారు. డీన్ని బట్టి చూస్తే ఇద్దరి మధ్య ఉన్న అవగాహన ఒప్పందం అర్థం అవుతోందన్నారు. మీతో కాకుంటే సిబిఐ కి సిఫార్సు లేఖ రాయండని, 24 గంటల్లో సిబిసి ఆమోదం తీసుకొచ్చే బాధ్యత తనదని మహేశ్వర్ రెడ్డి అన్నారు.

## శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న వరద

### ఏడు క్రస్ట్ గేట్లు ఎత్తి సాగర్‌కునీటి విడుదల

శ్రీశైలం,జూలై30 (( నిజం చెపుతాం న్యూస్ )

ఎగువ నుంచి శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం భారీగా పెరుగుతున్నది. దీంతో అధికారులు ఏడు క్రస్ట్‌గేట్లను 10 అడుగులమేర ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్‌కు నీటిరాక పెరిగింది. మంగళవారం జూరాల ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తి నుంచి 19,653 క్యూసెక్కులు, క్రస్ట్‌గేట్ల ద్వారా 2,61,543 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. సుకేశుల నుంచి 1,07,246 క్యూసెక్కుల నీరు విడుదలై సాయంత్రానికి 3,88,460 క్యూసెక్కుల నీరు చేరుకోగా.. రిజర్వాయర్ నుంచి 4,13,178 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలైనట్లు తెలిపారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883 అడుగులు ఉన్నది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 207 టీఎంసీలుగా ఉన్నది. కుడిగట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి 25,684 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కుల నీటితో విద్యుత్ ఉత్పత్తి ద్వారా చేసి దిగువకు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. మరో వైపు శ్రీశైలం జలాశయం డ్యామ్ గేట్లు ఎత్తివేయడంతో శ్రీశైలం రహదారులన్నీ పర్యాటకులతో సందడిగా మారాయి. హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు శ్రీశైలం బాటపడుతున్నారు. మరో వైపు రిజర్వాయర్‌కు వరద పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్తగా ఎవరూ వెళ్లొద్దని సీఐ ప్రసాదరావు హెచ్చరించారు. మంగళవారం ఉదయం టూరిజంశాఖ అధికారులకు, మత్స్యకారులకు నోటీసులు జారీ చేశారు. నీటి ప్రవాహం తగ్గే వరకు పడవలు నడపొద్దని సూచించారు.

# గ్రామపంచాయతీ కార్మికులను అరెస్టు చేసిన పోలీసులు



మునుగోడు జులై 30 (నిజం చెబుతాం): మునుగోడు మండల గ్రామపంచాయతీ యూనియన్ చలో హైదరాబాద్ కార్యక్రమానికి గ్రామపంచాయతీ వర్కర్స్ వారి యొక్క డిమాండ్స్ కోసం హైదరాబాద్ కి పోతుంటే అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ అరెస్ట్ ను గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రెడ్డిమల్ల యాదగిరి తీవ్రంగా ఖండించారు పోలీస్ స్టేషన్లో ఉంచారు. వారు పెరుమాళ్ళ రాజు, మోహన్ బాబు, గాదె లక్ష్మి, గాదె సైదమ్మా, గాదె శివరాణి, మేడి సుజాత, వంటిపాక అండాలు, దర్శనం హేమలత, కంచి యాదమ్మ, కొక కమలమ్మ, ఈ అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా యూనియన్ నాయకులు కండిస్తున్నారు చలో హైదరాబాద్ కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్మికులు కనీసం వేతనం 26000 ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చెయ్యాలని భీమా సౌకర్యం కల్పించాలని కార్మికులందరికిని పెర్మనెంట్ చెయ్యాలని ఈ ఎఫ్, పి ఎఫ్ ఇవ్వాలని కార్మికులం డిమాండ్ లా కొరకు హైద్రాబాద్ వెళ్తుండగా అరెస్ట్ చేశారు...

# బిజెపి మండల కార్యకర్తల సమావేశంలో గంగిడి మనోహర్ రెడ్డి



మునుగోడు జులై 30 (నిజం చెబుతాం): మునుగోడు మండల కేంద్రంలో సత్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బిజెపి మండల కార్యవర్గ సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు పెంబల జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మిగిలించారు రాష్ట్రానికి వర్గబెట్టింది ఏమీ లేదు అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలల్లో ఏది నెరవేర్చలేదు రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని చెప్పిన ప్రభుత్వం మూడు విడతలుగా పెట్టి తప్పుదోవ పట్టించుతున్నారు. అలాగే ప్రతి మహిళలకు 2500, రైతులకు రైతుబంధు ఒక ఎకరానికి 15000 ఇస్తానన్నారు, కవులు రైతులకు 12000 ఇస్తామన్నారు, ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షలు ఇస్తామన్నారు, ఇందులో ఏది అమలు చేయలేదు కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చింది తప్ప చేసింది ఏం లేదు, అలాగే చౌటుప్పల్ లో ఎమ్మెల్యే అనుచరులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారు ఎమ్మెల్యే దానిపై విచారణ చేయాలి అన్నారు. అలాగే విషపూరితమైన కంపెనీలను నిషేదించాలి లేకపోతే మేము ధర్నాలు చేపడతాం అని అన్నారు. అలాగే బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు ఈసారి సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయతీ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, ఓ బి సి జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దర్శనం వేణు, కార్యదర్శి అశోక్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షగౌడ్, బండారు యాదయ్య బొబ్బిలి, పందుల యాదయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# తంగడపల్లిలో యువకుడి అనుమానస్పద మృతి



చౌటుప్పల్, జులై 30 (నిజంచెపుతాం):

అనుమానాస్పదంగా యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామం లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తంగడపల్లి గ్రామానికి చెందిన బోలమోని సంజీవ(19) మంగళవారం తంగడపల్లి గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యచేసుకున్నాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

# పాముకాటుతో కార్మికుని మృతి

చౌటుప్పల్,జులై30 (నిజంచెపుతాం):

నేల్ కంపెనీలో పని చేస్తున్న జార?ండ్ కార్మికుడు మృతి చెందిన ఘటన పంతంగి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్గేట్ సమీపంలో గల నేల్ కంపెనీలో పంతంగి గ్రామానికి చెందిన లేబర్ కాంట్రాక్టర్ గుండెపురం వెంకటేష్ వద్ద పనిచేస్తున్న సుజిత్ మహలి అను జార?ండ్ కు చెందిన కార్మికుడు లక్ష్మీనరసింహ వెంచర్ లో గల ఇంటిలో నివాసం ఉంటున్నాడు.గత ఆదివారం సుమారు 2:00 గంటల సమయంలో నిద్రిస్తున్న కార్మికున్ని విషసర్పం కాటు వేయడంతో అపమారక స్థితిలో ఉన్న అతన్ని హైదరాబాదులోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో ఆ కార్మికుడు ఆదివారం మృతి చెందడం జరిగిందన్నారు.ఈ సంఘటనపై కాంట్రాక్టర్ గుండెపురం వెంకటేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ ఘటనపై సిఐ అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.

# ముత్తులక్ష్మిరెడ్డి 138వ జయంతి ఘన నివాళి-మారం శ్రీనివాస్



మిర్యాలగూడ ప్రతినిధి జులై 30 (నిజం చెపుతాం)

విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాట్లాడుతూ ముత్తు లక్ష్మీరెడ్డి దేవదాసి అయ్యుండి వారికి జరిగిన అన్యాయం ఇంకొక మహిళలకు జరగకూడదు అన్న ఉద్దేశంతో బడుగు బలహీన వర్గాల కోసం మహిళలను నిర్బంధం నుండి తొలగించిన రోజులు 1947 అక్టోబర్ 8 మద్రాస్ అసెంబ్లీలో సభ్యులు ఒ.పి. రామస్వామి రెడ్డియార్, ముత్తులక్ష్మిరెడ్డి దేవదాసి నిర్మూలనచట్టం కోసం ఒక తీర్మానం ప్రవేశపెట్టారు.

సభలో గందరగోళం ప్రారంభం అయ్యింది. సత్యమూర్తి అయ్యర్, శ్రీనివాస్ అయ్యర్, గోవిందరాఘవ అయ్యర్, శేషగిరి అయ్యర్ల టీం.. "దేవదాసి వ్యవస్థను నిర్మూలించడం సనాతనధర్మానికి విరుద్ధం, మతశాస్త్రాలకు వ్యతిరేకం" అంటూ ఆందోళన చేశారు. రెండుపక్షాల ఆందోళనలో రాజాజీ మౌనం వహించాడు.సాయంత్రం ముత్తులక్ష్మి బహుజన ఉద్యమ నాయకుడు పెరియార్ రామస్వామి ని సలహాకోసం కలిసింది. ఏం చేయాలో పెరియార్ సలహా ఇచ్చాడు. ఇక సీను ఎలా మారిందో చూడండి..!

మరుసటి రోజు సభ ప్రారంభం కాగానే సత్యమూర్తి అయ్యర్ చర్చ ప్రారంభించారు. "దేవదాసిలు సనాతన ధర్మం, శాస్త్రాలతో దేవాలయంలో ఏర్పాటు చేయబడ్డ పరిచారికలు. దేవదాసిలు నేరుగా దైవ సేవకులు. వారు చేసే అన్నీ పవిత్రకార్యాలను బట్టి వారికి భగవంతుని సర్వఆశీస్సులు, సుఖభోగాలు లభిస్తాయి."…. సుదీర్ఘంగా సాగిన సత్యమూర్తి అయ్యర్ ప్రసంగం అనంతరం లేచిన ముత్తులక్ష్మి అమ్మ ఇలా అన్నది:

"అయ్యర్ గారు చెప్పిన శాస్త్ర విషయాలతో ఏకీభవిస్తున్నాను. ఐతే.. ఇన్ని వందల సంవత్సరాలనుండి మేము చేసిన సేవలకు మాకు దక్కిన శుభాశీస్సులు మాకు ఇక చాలు. ఇకపై ఇటువంటి పనులు చేయటం ద్వారా దైవాశీస్సులను మీరే స్వీకరించండి. ఇది సనాతన ధర్మం అని నమ్మే వారు మీ ఇంటి ఆడవాళ్ళని.. మీ బ్రాహ్మణ మహిళలని స్వచ్ఛందంగా దేవదాసీలుగా మార్చాలని కోరుతున్నాను!"

ఇక దాంతో ఫలితం సత్వరం తేలిపోయింది. మద్రాస్ అసెంబ్లీ "దేవదాసి నిర్మూలన చట్టాన్ని" ఆమోదించింది! అప్పటి మద్రాస్ స్టేట్ లో వున్న రాయలసీమ, కోస్తా ఆంధ్ర ల్లోని మాతమ్మ, జోగిని వ్యవస్థ, మలబార్ ప్రాంతంలోని నంగా వ్యవస్థ, కన్నడ ప్రాంతంలోని బసివి రద్దు చేయబడ్డాయి.

శాస్త్రాలు చెప్పాయని దేవుడితో కళ్యాణం జరిపించి బీసీ ఎస్సీల బిడ్డలని వేశ్యలుగా మార్చి వాడుకుని 40 ఏళ్ల తర్వాత వేలం వేసే నీచ నికృష్ట ఆచారం వందల సంవత్సరాల నుండి సనాతనధర్మం పేరుతో ఆచరించేవారు. ఒక్క తంజావూరు టెంపుల్ లోనే రాజరాజాచోళుని కాలంలో 400 మంది పైగా దేవదాసిలు ఉండేవారు అని చరిత్ర.

1886 జులై 30న దేవదాసి తల్లికి జన్మించిన డాక్టర్ ముత్తులక్ష్మిరెడ్డి (భర్త. డాక్టర్ సుందరరామిరెడ్డి ) పెరియార్ ఉద్యమఫలితంగా అనేక ప్రతికూల పరిస్థితులను ఎదిరించి చదువుకుని డాక్టర్ అయ్యింది. ప్రపంచ ప్రఖ్యాత అడయారు కేన్సర్ ఇన్స్టిట్యూట్ ఫౌండర్ కూడా డాక్టర్ ముత్తులక్ష్మి గారే ఉన్నారు. పెరియార్ వారసత్వాన్ని కొనసాగిద్దామని పత్రికా ద్వారా తెలియజేశారులి



# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో పొంచి ఉన్న ప్రమాదం...



చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు..

చింతపల్లి. జులై 30 నిజం చెపుతాం.

చింతపల్లి ఎక్స్ రోడ్ నుండి గ్రామానికి వెళ్లే రహదారి వెంట విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, ప్రమాదానికి పొంచి ఉన్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని చింతపల్లి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షిత కంచ లేకపోవడంతో ఇటీవల చింతపల్లి గ్రామానికి చెందిన రైతుల గొర్రెలు పశువులు విద్యుత్ షాకుకు గురై మృత్యువాత పడిన సంఘటన లు ఎన్నో చోటు చేసుకున్నాయి. అదేవిధంగా రహదారి వెంట గతంలో వేసినా స్తంభాల వైర్లు దూరం ఎక్కువ విద్యుత్ వైర్లు కిందికి వేలాడపడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి దాపరించింది. ఈ విషయమై పలుమార్లు సంబంధిత విద్యుత్ అధికారులకు గ్రామ ప్రజలు విన్నవించినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారే తప్ప సమస్యను పరిష్కరించడంలో నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారని చింతపల్లి గ్రామ ప్రజలు ఆవేదన పరుస్తున్నారు. దీంతో విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో పాటు ప్రాణాలు కూడా కోల్పోయే పరిస్థితి దాపురించిందనీ గ్రామ వాసులు పేర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత విద్యుత్ అధికారులువెంటనే స్పందించి రహదారి వెంట ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు చుట్టూ రక్షణ కంచ ఏర్పాటు చేసి విద్యుత్ ప్రమాదాలు అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# ప్రభుత్వ యంత్రాలను ప్రైవేటు పనులకు వాడే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి



చింతపల్లి,జూలై 30 నిజం చెపుతాం

గ్రామీణ పల్లెలు పరిశుభ్రవంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్ మంజూరు చేస్తే గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ట్రాక్ట ర్లను వినియోగించుకోకుండా గ్రామంలోని ప్రైవేటు వ్యక్తులకు వినియోగిస్తూ స్వంత ట్రాక్టర్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో చెత్తను డంపింగ్కు తరలించ డంతో పాటు హరితహారం, పల్లె ప్రకృతివనం లాంటి మొక్కలను తరలించి ట్యాంకర్ ద్వారా నీటిని సరపరా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పంచాయతీ కార్యాలయాలకు ట్రాక్టర్లను ప్రభుత్వం మంజూరు చేస్తే దానికి భిన్నంగా ప్రైవేట్ పనులకు వినియోగించుకొని డబ్బులు పోగుచేసుకుంటున్నారని పలువురు వాపోతున్నారు. చింతపల్లి మండలం వర్కాల గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఒక కోళ్లఫారంలోకి నీటిని సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాలను స్వంతపనులకు,అదే విధంగా ప్రైవేట్ పనులకు వాడుకొని సొమ్మ చేసుకుంటున్న వారెవరో సంబంధిత పంచాయతీ సెక్రెటరీ విచారణ చేసి వారిపై చర్యలు తీసుకోవాల ని గ్రామస్థులు కోరుతున్నారు.



నిజం చెపుతాం సూర్యాపేట

జిల్లాలో రెండో విడత 26,376 మంది రైతు కుటుంబాలకు 250.07 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పి శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర మంత్రులు, సిఎస్ శాంతకుమారి తదితరులతో కలిసి రైతులకు రెండో విడత లక్షన్నర రూపాయల రుణమాఫీ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ, ఆర్డిఓ వేణుమాధవ్ రావు, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎల్ డి ఎం బాపూజీ, డిసిఒ పద్మజ, వివిధ బ్యాంకు మేనేజర్లు సహకార సంఘాలు రైతులతో కలిసి పాల్గొన్నారు .అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలు 56,217 రైతు కుటుంబాలకు 282.7 8 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన రెండో విడత రుణమాఫీలో 26,376 మంది రైతు కుటుంబాలకు 250.07 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందని ఆమె పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు రైతు రుణమాఫీ లో భాగస్వాములై విజయవంతం చేశారని, ఇంకొద్ది క్షణాల్లో రైతుల ఖాతాలలో రుణమాఫీ జమ అవుతాయని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి, రెండో విడతలో ఏదైనా సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ జరగని రైతులు మండల, డివిజన్ వ్యవసాయ అధికారులు సంప్రదించాలని ఆమె సూచించారు. కొంతమంది రైతుల యొక్క ఆధార్ కార్డు నెంబరు ఆనుసందానమైన ఫోన్ నెంబరు తప్పుగా ఉండటం వల్ల రుణ మాఫీ నిధులు జమ కావడం లేదని, అట్టివారు ఎఈఓ ని కలిసినట్లైతే వారి యొక్క సమస్యను పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులను తప్పకుండా వారి సమస్యను వెంటనే పరిష్కరించి పంపాలని, ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీ అందరికీ అందేలా చూడాలని, రైతు అంటే మన ఇంట్లో మనిషిగా భావించి అందరికీ రుణమాఫీ జరిగేలా చూడాలన్నారు. డివిజన్ స్థాయిలో గాని మండలాల్లో గాని ఎలాంటి పొరపాట్లు జరిగిన వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని రావాలని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని రైతువేదికలలో రైతు రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని రైతులు అందరూ పాల్గొని విజయవంతం చేశారని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా రైతు రుణమాఫీ చెక్కును రైతుల చేతుల మీదుగా రిలీజ్ చేశారు.

## మార్కెట్ యార్డులో రైతులకు వ్యాపారులకు ఎలాంటి అసౌకర్యంకలగకూడదు-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి.



మిర్యాలగూడ ప్రతినిధి జులై 30(నిజం చెపుతాం). మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఇటీవల అవంతిపురం మార్కెట్ యార్డు సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన రైతులతో మరియు వ్యాపారులతో మాట్లాడారు. ఆయన మార్కెట్ యార్డు సదుపాయాల పరంగా కొన్ని సమస్యలను గుర్తించారు, ముఖ్యంగా త్రాగు నీరు, శానిటేషన్ తదితర సదుపాయాలు రైతులకు అందుబాటులో ఉండాలని చెప్పారు మార్కెట్ యార్డు పెద్దదిగా ఉండటం వల్ల రెండు సార్లు జరిగే సంతలలో బాగా జనాలు ఉంటున్నారు. అందువల్ల, రైతులు మరియు వ్యాపారులు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా, ఆయన మార్కెట్ యార్డు అభివృద్ధికి పునాదులు వేస్తామని చెప్పారు .ఇంతేకాకుండా, సిబ్బంది మరియు డ్రైవర్లు తమ పనిని నిజాయితీగా చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నారాయణపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీలో ఉన్న చిలువేరు శంకర్

బలపరిచిన యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందే నరేష్ యాదవ్



సంస్థాన్ నారాయణపురం, జులై 30 (నిజంచెబుతాం) :సంస్థాన్ నారాయణపూర్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా చిలువేరు శంకర్ ని గెలిపించాలని అందే నరేష్ యాదవ్ మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అందే నరేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.మంగళవారం నాడు నరేష్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం పార్టీ పరమైన కార్యక్రమాల్లో క్రియాశీలకమైనటువంటి పాత్ర వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి ప్రజల్లోకి ఎప్పటికప్పుడు తీసుకువెళ్తూ పార్టీకి విధేయుడుగ ఉంటూ యువతకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే చిలువేశంకర్ ని భారి మెజార్టీతో గెలిపించాలని మండలం యువతను కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

## హైపర్ టెన్షన్ డయాబెటిస్ పై అవగాహన



మిర్యాలగూడ ప్రతినిధి జులై 30(నిజం చెపుతాం). డాక్టర్ లయన్ జడి రాజు గారు 27 మంది పేషంట్లకు డయాబెటీస్ మరియు హైపర్ టెన్షన్ గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యమైనది. హైపర్ టెన్షన్ లేదా అధిక రక్తపోటు వల్ల కలిగే కొన్ని ముఖ్యమైన సమస్యలు:

1. లిగుండె సంబంధిత సమస్యలులి: హైపర్ టెన్షన్ ఉన్నవారిలో గుండెపోటు, గుండె దెబ్బలు, మరియు గుండె విఫలం అవ్వడం వంటి రిస్కులు అధికం అవుతాయి. 2. లికిడ్నీ సమస్యలులి: అధిక రక్తపోటు వల్ల కిడ్నీ సమస్యలు, కిడ్నీ దెబ్బలు లేదా ఫెయిల్యూర్ వచ్చే అవకాశం ఉంది. 3. లిస్రవేణి సమస్యలులి: అధిక రక్తపోటు స్రవేణి నాళాలను దెబ్బతీయడంతో స్ట్రోక్ వచ్చే అవకాశం ఉంది. 4. లినరాలు మరియు కంట్లులి: రక్తపోటు నియంత్రణ లేని వారు దృష్టి సమస్యలు, నరాల దెబ్బలు, మరియు బలహీనతలు కలిగి ఉండవచ్చు. 5. లిమెటబాలిక్ సింద్రోమ్‌లి: డయాబెటీస్ మరియు హైపర్ టెన్షన్ కలిగి ఉన్నవారు మెటబాలిక్ సింద్రోమ్ అనే సమస్యకు గురయ్యే అవకాశం ఉంది, దీనివలన ఇతర ఆరోగ్య సమస్యలు కలుగుతాయి.డయాబెటీస్ మరియు హైపర్ టెన్షన్ వలన కలిగే ఈ సమస్యలను నివారించేందుకు, సక్రమమైన డైట్, వ్యాయామం, మరియు మందుల సమీక్ష అవసరం. ఈ అవగాహన సదస్సు మీ ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి ఉపయోగపడుతుంది అని రాజుగారు అన్నారు.

## రైల్వే గేటు తాత్కాలికంగా మూసివేయబడును

వలిగొండ జూలై 30 (నిజం చెపుతాం)

వలిగొండ-చౌటుప్పల్ రహదారిలో నాగారం గ్రామం వద్ద ఉన్న రైల్వే గేటు నెంబర్ 16 లో (31/8-9 కె ఎమ్) వద్ద పనులు జరుగుతున్నందున రైల్వే గేట్ ను రెండు రోజులు బుధవారం, గురువారం తేదీ 31-7-2024 నుండి 1-8-2024 వరకు తాత్కాలికంగా మూసివేయడం జరుగుతుందని రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రాంభద్ర రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ రెండు రోజులు గేటు నుండి ఎలాంటి రాకపోకలు జరపబడవని ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి దానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకొని ప్రయాణించాలని, గేటులో పనులు జరుగుతున్నందున వాహనదారులు ప్రజలు అందరూ సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## మైనార్టీ సోదరులు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి-ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 30 (నిజం చెపుతాం)

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం మస్జీద్ అర్ఫాత్ (చిన్న మసీద్ ) నందు ముస్లిం మైనారిటీ మత పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం , పర్యావరణ పరిరక్షణ కోసం నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్చంధ కార్యక్రమాలకు మిర్యాలగూడ నియోజకవర్గ మైనారిటీ సోదరుల సహాయ సహకారాలు అందించాలని .. ప్లాస్టిక్ కవర్ల నియంత్రణ కార్యక్రమంలో , వన మహోత్సవం కార్యక్రమంలో వారు కూడా భాగస్వామ్యులు కావాలనీ కోరడం జరిగింది.. వెంటనే స్పందించిన పెద్దలు ఎమ్మెల్యే చేపడుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో తమ వంతుగా వారు కూడా భాగస్వామ్యులు అవుతామని .. ఆగస్టు 11 ఆదివారం రోజు తమ బాధ్యతగా అవంతిపురం లోని ఈద్గా పరిసరాలలో 2వేల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు... వారి విన్నపాన్ని స్వాకరించడంతో ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.. అలాగే ఆగస్టు 15 ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కూడా ప్రతీ ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువులు , పెద్దలు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సంపాదనలో కొంత భాగం సేవకువినియోగించాలి:-జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 30 (నిజం చెపుతాం)

పుట్టిన ప్రతి వ్యక్తి తన జీవితకాలంలో ఎదుటి వ్యక్తికి సాయపడాలన్న సంకల్పంతో జీవిస్తూ తన సంపాదించిన సంపాదనలో కొంత భాగాన్ని సేవకై వినియోగించాలని అప్పుడే మనిషి జన్మకు సార్ధకత ఏర్పడుతుందని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు మంగళవారం నాడు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకను గణేష్ టెంపుల్ పెయింటర్స్ అడ్డా శ్రీ వెంకటేశ్వర పెయింట్స్ దుకాణం వద్ద ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి మరియు రైస్ మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని పేదలకు... పెయింటర్స్ కు అల్పాహార వితరణ సేవలో పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న ఇట్టి అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని...ఎవరి నుండి విరాళాలు సేకరించకుండా సొంతంగా వారి డబ్బులతో నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి సేవలు మరెన్నో నిర్వహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు లింగయ్య, మల్లారెడ్డి, కోశాధికారి బి ఎం నాయుడు, ముక్కపాటి వెంకటేశ్వర్లు, రాంబాబు, గుండా రామారావు, డబ్బికార్ మల్లేష్, పాండు, మంద రాజు, పాశం గోవర్ధన్ రెడ్డి మరియు పెయింటర్స్ పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణి



సంస్థాన్ నారాయణపురం,జూలై 30 (నిజంచెపుతాం):

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చిలువేరు ప్రవీణ్ తండ్రి శివయ్య కి రూపాయలు 22,500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి రోగాల బారిన పడిన వారికి ఆపరేషన్ల నిమిత్తం నిరుపేద కుటుంబాలకు ఎంతగానో ఉపయోగంగా ఉందని.కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్,చేతుల మీదుగా చెక్కును అందివ్వడం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,చిలుకూరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిలువేరు శంకర్,ఉప్పల నాగరాజు,కొండ నవీన్ గౌడ్, ఉప్పల వెంకటేశం,దూసరి వెంకటేష్ గౌడ్,గుత్తా శేఖర్ రెడ్డి, మందుగుల గంగయ్య,కొండ్రెడ్డి యాదయ్య,ఏపూరి శివయ్య, లింగంపల్లి జంగయ్య,కొమిశెట్టి రవి,తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరి ఫౌండేషన్ సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ



ఖైతాపురం గ్రామంలో కస్తూరి ఫౌండేషన్ సేవలు

చౌటుప్పల్,జులై30 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండలంలోని ఖైతాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలో ఒకటవ తరగతి నుంచి నాలుగువ తరగతి చదివే విద్యార్థుల కోసం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు మహనీయుల చిత్రపటాలను, మరియు అంగన్వాడీ కేంద్రాలోని పిల్లలకు ఆట వస్తువులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ సభ్యులు బండిగారి శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ప్రతి ఒక్క నిరుపేద విద్యార్థికి అందాలనే లక్ష్యంతో కస్తూరి ఫౌండేషన్ తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో అనేక కార్యక్రమాలు చేపడుతూ వస్తుందన్నారు. విద్యార్థులు శ్రద్దగా చదువుకొని రాబోయే రోజుల్లో మంచి స్థాయికి వెళ్లాలని,వారి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు.విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలన్నదే మా కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు.ఇలాగే ఇంకా మరెన్నో కార్యక్రమాలు కస్తూరిఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసాటి ఉపేందర్ రెడ్డి, తగరం వెంకటేష్,పిల్లి శ్రీనివాస్,ముద్దం పర్వతాలు,గడ్డం శంకరయ్య,అనిల్, శ్రీకాంత్,ప్రవీణ్, రాకేష్, బాబు,సన్ని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గట్టు కొప్పుల రామ్ రెడ్డి గారి ఐదవ వర్ధంతి ఘన నివాళి-జూలకంటి



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 30(నిజం చెపుతాం). కామ్రేడ్ గట్టికొప్పుల రాంరెడ్డి గారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించిన యోధులలో ఒకరు. ఆయన సిపిఎం సీనియర్ నాయకుడిగా, రైతాంగం కోసం ఎప్పుడూ పక్షపాతం లేకుండా, ప్రజాస్వామ్యవాద నైపుణ్యంతో పోరాడారు. ప్రజల సమస్యలను పట్టించుకునే నాయకుడిగా, మరియు పేదలు, రైతులు, శ్రమజీవుల హక్కుల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తిగా ఆయన సుపరిచితులు. ఆయన స్ఫూర్తిదాయక నాయకత్వం మరియు అంకితభావం ఎన్నో మార్గదర్శక నినాదాలుగా నిలిచాయి.

గట్టికొప్పుల రాంరెడ్డి గారు నిరంతరం ప్రజల కోసం పోరాడుతూ, సిపిఎం పార్టీలోనే కాకుండా, దేశవ్యాప్తంగా గౌరవం పొందారు. ఆయన తన జీవితం మొత్తం ప్రజా సంక్షేమం, సమాజంలో అన్యాయాల తొలగింపు, సమానత్వం కోసం వెచ్చించారు. ఆయన యొక్క సమర్ధనలో సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం జరిగిన పోరాటాలు ఒక చరిత్రగా నిలిచాయి. ఆయన ప్రాణం త్యాగం చేసినప్పటికీ, ఆయన ఆశయాలు మరియు సంకల్పం కార్యకర్తలకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయి. ప్రజా పోరాటాల్లో అనుభవంతో కూడిన నాయకత్వం మరియు స్ఫూర్తి ఉన్న నాయకులు ప్రస్తుతం కూడా అవసరం. ఆయన వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ, రైతాంగ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిస్తూ, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగన్న గారు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా, రాంరెడ్డి గారి ఆలోచనలను మరియు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి ప్రతి కార్యకర్త ప్రయత్నించాలని, మరియు సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై కంఠమెత్తిన స్వరం కలిగి, సమానత్వం, న్యాయం కోసం పోరాడాలని ఆయన పేర్కొన్నారు.

## గంజాయి సరఫరా చేస్తూ వినియోగిస్తున్న 13 మంది అరెస్ట్



మిర్యాలగూడ ప్రతినిధి జులై 30(నిజం చెపుతాం). మిర్యాలగూడ రూరల్ పరిధిలో గల రైల్వే స్టేషన్ వద్ద గంజాయి అమ్ముతూ వినియోగిస్తున్న 13 మందిని అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ కొంత మంది గత కొన్ని రోజుల నుండి గంజాయి అమ్మటం,కొనటం చేస్తున్నారనే విశ్వనీయ సమాచారం మేరకు రూరల్ పోలీసులు ఈనెల 29న సాయంత్రం రైల్వే స్టేషన్ వద్ద చెట్ల కింద కొంత మంది చేతిలో కవర్లు తో ఉండటం గమనించిన పోలీసులు నిగా పెంచి మాచర్ల నుండి శివ, నాగరాజు మరియు మంజుల లక్ష్మి, ఎండు గంజాయిని తీసుకొని మిర్యాలగూడ రైల్వే స్టేషన్ వద్దకు రాగా షేక్ సమీర్, సిరిపాటి రవీందర్,అంజి, ఆంజనేయులు,చెలిమండ్ల సుభాష్,ఉపేందర్,మీసాల ప్రదీప్,బీహార్ కు చెందిన యాదాద్రి పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న లల్లు కుమార్ యాదవ్ లు 100 గ్రాముల చొప్పున కొనుగోలు చేసే క్రమంలో వారిని పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి1.95 గ్రాముల ఎండు గంజాయిని ఐదు సెల్ ఫోన్ లను, 35 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి గంజాయి విలువ సుమారు26000 ఉంటుందని వారు తెలిపారు.కేసును ఛేదించిన వారిలో రూలర్ సిఐ వీరబాబు,రూలర్ ఎస్ఐ నరేష్,వాడపల్లి ఎస్సై రవి, వేములపల్లి ఎస్ఐ విజయ్ కుమార్,సిబ్బంది యాదగిరి, రాముల నాయక్, ఉమాపతిరావు,ప్రభాకర్ రెడ్డి, రవి,సైదా నాయక్,శ్రీను, శ్రీనివాసరెడ్డి,శ్రీను నాయక్, వెంకటేశ్వర్లు,మహిళా కానిస్టేబుల్ఉష,గోపి,నాని, రమణ,సైదయ్య,మురళి, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## వెంపటిలో వక్ఫ్ బోర్డ్ అధికారుల సర్వే



సర్వే అధికారులతో వాదన చేసిన.... గ్రామస్తులు

తుంగతుర్తి ప్రతినిధి జూలై 30 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో సయ్యద్ సారాజ్ ఉసేని బాబా దర్గా సర్వే నెంబర్ 649 సుమారు 21 ఎకరాల 20 గుంటల భూమి వర్ఫ్ బోర్డ్ ఆధీనంలోగలదని, దర్గాలో వేడుకలు, దర్గా భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారని సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఫిర్యాదు మేరకు రాష్ట్ర వర్ఫ్ బోర్డు ఆదేశాల మేరకు, ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులు మహమ్మద్ మహమూద్ అధికారి వారి, సిబ్బందితో, స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారుల సహకారంతో రెవెన్యూ అధికారులు సర్వే చేస్తుండగా స్థానిక ప్రజలు అడ్డగించారు. దీనితో స్థానిక సీఐ శ్రీను నాయక్ ప్రజలకు నచ్చజెప్పి పంపించారు. జరిగిన సంఘటనపై జిల్లా ఉన్న అధికారులకు నివేదిక పంపనట్లు వర్ఫ్ బోర్డ్ అధికారులు పేర్కొన్నారు.

## చిలుకూరు అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహా అన్నదానం



అన్నదానం పుణ్య కార్యం

కోదాడ, జులై 30 (నిజం చెపుతాం)

కోదాడ నియోజకవర్గం లోని చిలుకూరు మండలం రహదారిపై కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆషాడ మాసం చివరి మంగళవారం రోజున మహా అన్నదాన కార్యక్రమాన్ని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన ఎలమంచి శ్రీనివాస చౌదరి సాఫ్ట్వేర్ ఉద్యోగి అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు చిలుకూరు అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు అదేవిధంగా సామాజిక కార్యక్రమాలకు దేవాలయాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారన్నారు ఆలయ ధర్మకర్త రజనీకాంత్ శర్మ ఆంజనేయ స్వామికి తెల్లవారుజామున అభిషేకాలు ఆకు పూజ ఆంజనేయ స్వామి అష్టోత్తరాలు స్వామివారి ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని దాత చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కట్టా శ్రీనివాస్ శాఖమూరి పాపారావు జింకల వీరాంజనేయులు తంగెళ్ల గోపరాజు వెంగల్ రెడ్డి నారాయణరెడ్డి డాక్టర్ రామారావు ఆలయ అధ్యక్షులు కొడారి వెంకటేశ్వరరావు వైస్ చైర్మన్ మాధవరపు లక్ష్మయ్య డైరెక్టర్ భద్రయ్య లక్ష్మి రోజా భవాని భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్ క్లబ్ పీ.ఎం.జే.ఎఫ్. ఘట్టమనేని బాబురావు . జన్మదిన వేడుక లు.




నేరేడుచర్ల 30/ నిజం చెపుతాం న్యూస్:

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో 30 %ష్ట్ర% జూన్ 2024 పీఎంజేఎఫ్ లయన్ ఘట్టమనేని బాబురావు ఇంటర్నేషనల్ డైరెక్టర్ జన్మదినము పురస్కరించుకొని అల్పాహార కార్యక్రమం నేరేడుచర్ల పట్టణంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ ఘట్టమనేని బాబు రావు

తెలుగు రాష్ట్రాలలో చేసిన వివిధ సహాయ సహకారాలు మరువలేనివివారి ఆధ్వర్యంలో అందించిన ఆర్థిక సాయంతో ఎన్నో సంస్థలు నడపబడుతూ పేద ప్రజలను కాపాడుతున్నాయని అన్నారు. లైన్స్ క్లబ్ ఒక స్వచ్ఛంద సంస్థ పేద ప్రజలకు సేవే మార్గముగా పనిచేయుచున్నది ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలను సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఈరోజు కార్యక్రమం లో దాదాపు 150 మందికి అల్పాహారం అందించనైనది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జోన్ చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి లయన్ బట్టు , లయన్ యడవెల్లి సత్యనారాయణ రెడ్డి , ప్రధాన కార్యదర్శి లయన్ గుండ్రెడ్డి ,సైదిరెడ్డి, కోశాధికారి లయన్ ఎస్కే యూసఫ్ , లయన్ సభ్యులు చిత్రం విశ్వనాధ్ మూలగుండ్ల వెంకటరెడ్డి బసవ కోటేశ్వరరావు , ఆది రెడ్డి బాలిన సైదులు ,ఉప్పల లక్ష్మారెడ్డి చిలక రాజు శీను నేరేడుచర్ల పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మిస్ అయిన సెల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించిన ఎస్సై రవీందర్ నాయక్.




నేరేడు చర్ల 30(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచెర్ల పట్టణానికి చెందిన వేమునూరి పున్నమా చారి ఫతేపురం గ్రామానికి చెందిన ఆరే సైదులు మొబైల్ ఫోన్ నెల రోజుల క్రితం మిస్ కావటం తో బాధితులు నేరేడుచెర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీస్ సిబ్బంది,సి.ఇ.ఆర్. అప్లికేషన్ సహాయముతో రెండు మొబైల్ ఫోన్ లను కనిపెట్టి, వాటిని బాదితులకి అప్పగించన. పోలీస్ సిబ్బంది సహకారంతో ఎస్ఐ రవీందర్ నాయక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి చదువుకు అండగా నిలిచిన మే డే రాజీవ్ సాగర్



తెలంగాణ మాజీ ఫుడ్స్ చైర్మన్: మేడే రాజీవ్ సాగర్

తుంగతుర్తి ప్రతినిధి జూలై 30 నిజం చెపుతాం

తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామానికిలి చెందిన రెడ్డిమల్ల రాజేష్ అనే విద్యార్థి ఫస్ట్ ఇన్స్టిట్యూట్ లో ఆర్టీఎల్ డిజైన్ అండ్ వెరిఫికేషన్ లో కోర్సు అభ్యసించడానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో ,ఈ విషయం ఇదే గ్రామానికి చెందిన తెలంగాణ మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ దృష్టికి తీసుక రావడం జరిగింది... దీనితో మంగళవారం రోజున ఆయన హైదరాబాదులో ఆయన నివాసంలో6నెలల పాటు కోర్సును ప్రతి నెల 20,000 చొప్పున అభ్యసించడానికి మొత్తం లక్ష ఇరవై వేల రూపాయలు ఆర్థికసాయం చేయడం జరిగింది. నిన్న కోర్సు పూర్తి చేసుకున్నందున సర్టిఫికెట్ రావడంతో నేడు నన్ను కలిసి సంతోషం వ్యక్తం చేసిన రెడ్డిమల్ల రాజేష్ ఈ సందర్భంగా మేడే రాజీవ్ సాగర్ మాట్లాడుతూ కష్టపడి చదవడానికి అవకాశం ఉండి, ఆర్థికంగా వెనుకబడిన రాజేష్ కు చేయూతనియ్యడం జరిగిందని తెలిపారు భవిష్యత్తులో గ్రామానికి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు...

## హుజూర్ నగర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి



కొత్తపల్లి శివకుమార్ సిపిఐ (ఎం.ఎల్ )మాస్ లైన్ .

నేరేడుచర్ల 30(నిజం చెపుతాం న్యూస్):

సూర్యాపేట జిల్లా కార్యదర్శి హుజూర్నగర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రతిపాదికన పరిష్కరించాలని ఈరోజు నేరేడుచర్ల పద్మావతి నగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడి ఉంది గతంలో ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా దోచుకోవడంలోనే ముందున్నాడని అన్నారు నియోజకవర్గంలో పారిశ్రామిక వ్యక్తులకు అధిక ప్రియారిటి ఇచ్చి మహా సిమెంటును పెంచి పోషించి అక్కడ ప్రజలు ఇబ్బంది పడేలా చేశాడని అన్నారు అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో రోడ్లు, డ్రైనేజీ వసతి లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు సిమెంట్ ఫ్యాక్టరీల వల్ల దుమ్ము , ధూళి, చెడువాసనతోటి వాతావరణం కాలుష్యమై ప్రజలు అనేక శ్వాసకోస మరియు లంగ్ క్యాన్సర్ లాంటి రోగాల బారిన పడుతున్నారు కాబట్టి ఈ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారు కల్పించుకొని పరిశ్రమలను పర్యావరణం కాపాడే విధంగా తయారు చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని అదేవిధంగా అన్ని రోడ్లను డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని దీనితోపాటు టిఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన అవినీతిని వెలికితీయాలని కోరారు

ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ పార్టీ డివిజన్ కన్వీనర్ వాసా పల్లయ్య, ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పి ఓ ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్ ,రజాక్, వినయ్, షాకీరు కోదాడ రాములు దేవయ్య అజీమ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాన్ని అడ్డుకోవాలి ఎస్ ఐ పెరిక రవీందర్




పెన్ పహాడ్ మండలం జూలై 30 నిజం చెపుతాం:

మానవ అక్రమ రవాణా చేయడం నేరమని అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై పెరిక రవీందర్ అన్నారు. మంగళవారం

మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై పెరిక రవీందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రజలు అధికగాఎదగాలని, విద్యార్థులను బెదిరించడం, బలవంతం చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం ,మోసం చేయడం, అపహరించడం ,అక్రమ రవాణా కొరకు ప్రేరేపించడం చేస్తే చట్ట ప్రకారం నేరమని ఇలాంటప్పుడు చైల్డ్ టోల్ ఫ్రీ నెంబర్ 100,1098,112, సంప్రదించాలని కోరారు, ఎయిడ్ సంస్థ జిల్లా బాధ్యులు వగ్గు సోమన్న మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చేయడం ఘోరమైన నేరమని, దీనినీ అరికట్టడానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. పిల్లలను అక్రమ రవాణా చేయడం ద్వారా వ్యభిచార వృత్తులకు పిల్లలను దించడం, చట్టపరమైన నేరమని ,పిల్లలు పనిలో కాదు బల్లో ఉండాలని, కోరారు. వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు,ఎంఈఓ రవి,తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్,

ఏపిఎం అజయ్ నాయక్ , ఇన్చార్జి ప్రిన్సిపాల్ కళావతి, విజయలక్ష్మి అశోక హెచ్ఈఓ సునంద హెల్త్, సూపర్వైజర్ సైదులు ,ఐసిడిఎస్ సూపర్వైజర్ హనీప,సిఆర్పిఎఫ్ డివిజన్ కన్వీనర్ గజ్జెల ల ధర్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సమస్యల వెంటనే పరిష్కారంచాలి



మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన.

నేరేడుచర్ల30 (నిజం చెపుతాం న్యూస్):

సూర్యాపేట జిల్లా వ్యాపితంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ మహిళా సమాఖ్య బాధ్యతాయుతగా వ్యవహరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన పిలుపునిచ్చారు మంగళవారం నాడు నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో జరిగిన తెలంగాణ మహిళా సమాఖ్య సూర్యాపేట జిల్లా స్థాయి విస్తృత సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు

ఎన్నికల సందర్భంగా అన్ని బూర్జువా పార్టీల వారు అన్ని వర్గాల ప్రజలకు తాయిలాలు ప్రకటించి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చాక, ప్రజలను మరిచిపోవడం పరిపాటి అయిందని, ఇటీవల కాలంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా అనేక వరాలు ప్రకటించిందని కానీ అమలు చేయడంలో తాత్సారం జరుగుతోందని, ముఖ్యంగా 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు పథకం అరకొరగానే అమలు జరుగుతోందని 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం కూడా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని, పెళ్లయిన ప్రతి మహిళకు 2500 పథకం ఇంతవరకు అమలులోచుకోలేదని ఇంకా మహిళలకు సంబంధించిన అనేక పథకాలు పెండింగ్లో ఉన్నాయని వాటన్నిటినీ సాధించుకునేందుకు మహిళా సమాఖ్య కృషి చేయాలని క్షేత్రస్థాయిలో ఉద్యమాలు నిర్వహించాలని ఉద్యమాల ద్వారా ప్రభుత్వాలకు కనువిప్పు కలుగుతుందని ఆమె ఉద్బోధించారు

సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో తెలంగాణ మహిళా సమాఖ్య బలోపేతానికి తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మహిళా ఉద్యోగులు అయిన అంగన్వాడి, ఆశ,మధ్యాహ్నం భోజన వర్కర్స్ అలాగే ఇతర సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు జీవిత భద్రతకై ఉద్యమాలు రూపొందించి అందుకు తగు కార్యాచరణను రూపొందించుకోవాలని ఆయన సూచించారు. ఎందరో త్యాగధనుల త్యాగాలతో పునీతమైన తెలంగాణ మహిళా సమాఖ్య లో పనిచేయడం అభినందనీయమని ఈ మహాసభలో భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం రూపొందించిన పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వాలకు ఇటు మహిళలకు తెలంగాణ మహిళా సమాఖ్య వారధిలా పనిచేయాలని ఆయన సూచించారు.

ఈసమావేశానికి ఉప్పతల కోటమ్మ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవర%శీ% మల్లీశ్వరి మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం మహిళా సమాఖ్య నాయకురాలు పశ్య పిచ్చమ్మ సాతూరు అలివేలు యల్లావుల ఉమ, రెమిడాల జయసుధ భీమిశెట్టి పద్మ సుందరి పద్మ రావిరాల భ్రమరాంబ నూతన గంటి నరసమ్మ పాల్గొన్నారు.

## అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా రాజేందర్ రెడ్డి బాధ్యతలు

హుజూర్ నగర్ జూలై 30 ( నిజం చెపుతాం )



హుజూర్నగర్ ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి గా ఎన్.రాజేందర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హుజూర్ నగర్ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో డిఏఓ గా పనిచేసిన కాశీ నారాయణ పదవీవిరమణ పొందడంతో ఆస్థానంలో నాగర్ కర్నూల్ లో డీఈవోగా పనిచేస్తున్న రాజేందర్ రెడ్డి బదిలీపై హుజూర్ నగర్ కు వచ్చారు. ఎన్ రాజేందర్ రెడ్డి డి ఏ ఓ గా బాధ్యతలు స్వీకరించడం పట్ల కార్యాలయ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. రెవిన్యూ డివిజన్ పరిధిలో వచ్చే సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రజలకు అందించేందుకు అధికారుల సమన్వయం తో కృషి చేస్తానని డీఈవో ఎన్ రాజేందర్ రెడ్డి తెలిపారు.

## బ్యాంకుల్లో రైతు క్రాప్ లోన్ రెన్యువల్ చేయకుంటే రుణమాఫీ లేనట్లేనా?

పెన్ పహాడ్ జూలై 30 నిజం చెపుతాం:



పెన్ పహాడ్ మండలంలోని వివిధ గ్రామాల రైతులు పలు బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకుని క్రాప్ లోన్ తీసుకొని మూడేళ్ల పాటు వడ్డీ చెల్లించకపోతే , రెన్యువల్ చేయకుంటే ఆ జాబితాలో ఉన్న రైతులకు రుణమాఫీ లేదని పలు బ్యాంకు మేనేజర్లు తెలిపినట్లు పలు గ్రామాల రైతులు నిజం న్యూస్ తో మాట్లాడుతూ బ్యాంకుల్లో నిరార్థక ఖాతాలు నాన్ ఫర్ సింగ్ ఆ సైట్స్ ఎన్ పి ఏ గా నమోదైన రైతు ఖాతాలను పంట రుణాల మాఫీ పథకం 2024 నుంచి మినహాయించారని రైతులు తమ ఆవేదన వెలుబుచ్చారు మొదటి విడతగా లక్షలోపు రుణ మాఫీ జరిగిన జాబితాలో ఎన్ పి ఏ ఖాతాలున్న రైతుల పేర్లు తొలగించినట్లు తెలిపినారు తమ పేర్లు రాలేదని బ్యాంకులకు వెళ్లిన రైతులకు ఈ మేరకు బ్యాంకు మేనేజర్లు సమాచారం ఇస్తున్నారు వరుసగా మూడేళ్లపాటు వడ్డీ చెల్లించని రైతుల ఖాతాలను బ్యాంకులు ఎన్ పి ఏ గా ప్రకటిస్తున్నారని ఇలా మండల వ్యాప్తంగా ఎంతో మంది రైతుల ఎన్పీఏ గా నమోదయ్యాయని వారిపై ఉన్న క్రాప్ లోను మాఫీ కావడం లేదని సాధారణ ఖాతాదారులతోపాటు వాణిజ్య పారిశ్రామికవేత్తలు వరుసగా మూడు కిస్తీలను చెల్లించని పక్షంలో ఎన్పీఏ గా ప్రకటించి జప్తు చేసే విధానం అమలవుతుందని రైతులకు రుణమాఫీ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత మూడేళ్ల కాల పరిమితి వరకు అవకాశం కల్పిస్తున్నాయి ఆ తర్వాత రెన్యువల్ గాని పూర్తిగా చెల్లింపులు జరపకపోయినా నిరార్ధక ఖాతాలుగా ప్రభుత్వం ప్రకటించిందని రైతులు తెలిపినారు రాష్ట్రంలో రుణమాఫీ పథకం అమలు అవుతుండడంతో చాలామంది రైతులు అసలు వడ్డీలు చెల్లించడం లేదు తమ ఖాతాలను రెన్యువల్ కూడా చేసుకోవడం లేదు గతంలో ఎన్ పి ఏ లతో సంబంధం లేకుండా విడతలో రుణాలు మాఫీ అయ్యాయి తాజాగా ప్రభుత్వం 2018 డిసెంబర్ 12 నుంచి రుణమాఫీ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది అంతకు ముందు తీసుకున్న రుణాలకు ఇది వర్తించదని స్పష్టం చేసింది ఇలా ఉన్న రైతు ఖాతాలు రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల కు పైగా ఉండగా అందులో ఎన్ పి ఏ ఖాతాలు ఖాతాలు6.91 లక్షలకు పైగా ఉన్నట్లు తెలంగాణ ప్రభుత్వం తెలుస్తుంది అసలు కంటే వడ్డీ ఎక్కువ అంటూ... తాజాగా ప్రభుత్వం రుణమాఫీ నిధులు ఖాతాల్లో జమ చేయకపోవడంతో ఆయా రైతులు బ్యాంకులకు వచ్చి ఆరా తీస్తున్నారు దీర్ఘకాలికంగా అసలు వడ్డీ చెల్లించని కారణంగా అవి మొండి బకాయి లుగా ఉన్నాయని అసలు కంటే వడ్డీ ఎక్కువగా ఉన్నాయని వాటికి రుణమాఫీ వర్తించదని బ్యాంకులు బ్యాంకు మేనేజర్లు వ్యవసాయ అధికారులు రైతులకు వివరిస్తున్నారు. లక్షల కోట్లల్లో బడా పారిశ్రామికవేత్తలకు మాఫీలు చేసినారు మా చిన్న కారు సన్న కారు రైతులకు రుణమాఫీ వర్తించేలా చేయాలని ప్రజా ప్రతినిధులను ప్రభుత్వ అధికారులను సన్న చిన్న కారు రైతులు కోరుతున్నారు.

# నాన్న సేవా సమితి ఆధ్వర్యంలో వికలాంగులకు వాయో వృద్ధులకు నిత్యవసర వస్తువులు పంపిణీ...



తుంగతుర్తి ప్రతినిధి జులై 30 నిజం చెపుతాం

నాన్నా సేవా సమితి వ్యవస్థాపకుడు వనగండ్ల సైదులు తన బిడ్డ పుట్టిన రోజు సందర్భంగా వికలాంగులకు వృద్ధులకు సూర్యపేట జిల్లా కేంద్రంలోని స్నేహ నిలయం ఆశ్రమంలో ఉన్నటువంటి 50మందికి నిత్యఅవసరవస్తువులు క్వింటా బియ్యం స్నేహ నిలయం నడిపిస్తున్న యజమాన్యనికి అందజేయడం జరిగింది సైదులు మాట్లాడుతూ ప్రకృతి రిత్యా అంగవైకల్యం కలిగిన వారిని చేరదీసి కూడు గుడ్డ నీడ కల్పించినటువంటి స్నేహ నిలయనికు కృతజ్ఞతలు తెలిపారు నా వంతుగా నాన్నా సేవా సమితి మ నాన్న జ్ఞాపకార్ధంగా మీరు ఎప్పుడు ఏది అడిగినా వెనకాడకుండా సహాయం చేయడంలో నా సహకారం ఎప్పుడు ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ప్రజా గాయకుడు గిద్దే గళంగిద్దే రాంనర్శయ్య . తెలంగాణా దళిత జేఏసీ. నాయకుడూ.మిట్టగడుపుల.యా క య్య. కందుకూరు రోశయ్య పాల్గొన్నారు..

## వానలు వస్తె వరద ఎస్సీ కాలనీ నిండా బురద



మోతె , జూలై 30 ( నిజం చెపుతాం )

వానలు వస్తె వరద ఎస్సీ కాలనీ నిండా బురద తో కాలని వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఇటీవల వరస గా వస్తున్న వానలతో వీధులన్నీ నీటి నిల్వలతో నిండు కుండ ల మారి నడవటం ఇబ్బంది గా ఉన్నట్లు గ్రామస్థులు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామ పంచాయితీ అధికారి కి పలుమార్లు పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదన్నారు గ్రామానికి చెందిన గురజాల సోమయ్య ముందు చెరువును తలపించే విధంగా నీరు నిలిచిందని గ్రామానికి నీటి సరఫరా చేసే మంచి నీటి బోరు లోకి వరద నీరు చేరి కలుషితం అవుతున్నాయని కలుషితమైన నీటిని త్రాగటం వలన వాంతులు విరేచనాలు అవుతాయని అతిసారం బారిన పడక ముందే జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు మురుగు నీటి నిల్వల తో దోమలు ఈగలు పెరిగి డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి విష జ్వరాలు వచ్చి దవాఖానల చుట్టూ తిరిగి డబ్బులు వదిలించుకొనే పరిస్థితులు వస్తాయని ప్రజలు వ్యాధుల కు గురికాక ముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి..సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్



మోతె , జూలై 30 ( నిజం చెపుతాం )

హక్కులు అడిగితే అరెస్టులు చేయడం ఏమిటని సి ఐ టి యు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్ అన్నారు మంగళ వారం మండల కేంద్రం లో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీకి బయలుదేరిన గ్రామపంచాయతీ సిబ్బందిని అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడం సరికాదని అన్నారు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు గత కొంతకాలంగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలియ జేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం మూలంగా కార్మికులు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. చలో అసెంబ్లీకి మండలకేంద్రం నుండి హైదరాబాదు బయలు దేరుతున్న గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చిట్యాల రవిచంద్ర, మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బొమ్మగాని వెంకటేష్ లను అరెస్టు చేశారనిప్రభుత్వం తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అక్రమ లేఅవుట్లు పరిశీలించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర...



పార్వతీపురం జూలై 31, (నిజం చెపుతాం (ప్రతినిధి) : పార్వతీపురం నియోజకవర్గం అడ్డాపుశీల పంచాయతీ పరిసర ప్రాంతాల్లోని, మండల పరిధిలోని పలుచోట్ల అక్రమ లేఔట్లను ఎమ్మెల్యే విజయచంద్ర పరిశీలించారు. రెవిన్యూ అధికారులతో మాట్లాడి వాటి పూర్వపరాలపై ఆరా తీశారు. అక్రమ లేఅవుట్లు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ భూములు స్థలాలు ఆక్రమణ గురి అయితే సహించేది లేదని హెచ్చరించారు.

# బండ రామారంలో రుణమాఫీ జరగడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు



తుంగతుర్తి ప్రతినిధి జులై 30 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ జరగడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రేగటి .రవి గౌడ్ సూచన మేరకు మంగళవారం సాయంత్రం బాంబులు కాల్చి, పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు వాగ్దానాలు నెరవేర్చున ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, కాంగ్రెస్ పార్టీతోనే రైతుల అభ్యున్నతి సాధ్యపడుతుందని అన్నారు. అసెంబ్లీలో బి ఆర్ఎస్, బిజెపి నాయకులు అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఐకమత్యంతో కలిసి పనిచేసి, గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు కార్యక్రమంలో మాజీ వార్డు నెంబర్ గడ్డం శివ ఆకారపుఎల్లయ్య,,యాదగిరి, మూత్తి లింగం. ఉప్పలయ్య, రాములు సార్,నరసయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# హిట్ అండ్ రన్ బాధితులకు పరిహారం



పార్వతీపురం, జూలై 30( నిజం చెపుతాం ప్రతినిధి) : హిట్ అండ్ రన్ (గుర్తు తెలియని వాహనాలు డీకొన్న) కేసులలో బాధితులకు పరిహారం అందించబడుతుందని జిల్లా రెవిన్యూ అధికారి జె. కేశవనాయుడు తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ఆయన చాంబరులో రెవిన్యూ, పోలీసు అదికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హిట్ అండ్ రన్ కేసులలో మరణించిన వారి కుటుంబీలకు రెండులక్షలరూపాయలు, తీవ్రంగా గాయపడిన వారికి యాబదివేల రూపాయలు పరిహారం అందించబడుతుందని తెలిపారు. తరువాత వాహనం గుర్తించినట్లయితే ఇన్సూరెన్స్ కూడా క్లెయిం చేసుకొనవచ్చునని, చాలామంది బాధితులు ఇన్సూరెన్స్ క్లెయిం చేయుటకు వీలుపడదనే ఉద్దేశంతో హిట్ అండ్ రన్ కేసులలో భాదితులకు కేంద్రప్రభుత్వం అందించే పరిహారం క్లెయిం చేయుటకు ముందుకురావడం లేదన్నారు. న్యాయ సేవాధికార సంస్థ వారు బాధితులకు అవగాహన కల్పించి పరిహారం అందించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినారని, కావున జిల్లాలో నమోదైన 13 హిట్ అండ్ రన్ కేసులలో బాధితులను ఆగష్టు 2 తేదీన సాయంత్రం 5.00 గంటలకు కలెక్టరు కార్యాలయంనకు తీసుకురావాలని, వారికి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా హిట్ అండ్ రన్ కేసుల బాధితులు ఉంటే శుక్రవారం సాయంత్రం 5.00 గంటలకు కలెక్టరు కార్యాలయం నకు రావాలని లేదా సంబంధిత పోలీసు స్టేషను అధికారులను సంప్రదించాలని జిల్లా రెవిన్యూ అదికారి తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజినల్ అధికారి కె.హేమలత, సర్కిల్ ఇనస్పెక్టరు కృష్ణారావు,పి. సత్యనారాయణ, ఎస్ ఐ కె.పి.మూర్తి పాల్గొన్నారు.

# పాడిపశువులపోషణకు ప్రాధాన్యత ఇవ్వాలి. ..ఎమ్మెల్యే పితాని.



పోడూరు జులై 30,నిజం న్యూస్ ప్రతినిధి.గ్రామీణ ప్రాంతాల్లో రైతులు సాగు భూమితో పాటు పాడి పశువుల పోషణకు ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ మంత్రి,ఆచంట నియోజకవర్గం ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పండిత విల్లూరులో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పశుసంపద పెంచుకోవాలని, ప్రస్తుత తరుణంలో పాడి రైతులు ఆసక్తి చూపడం లేదని అన్నారు. పాడిపంటలు సమృద్ధిగా ఉండాలంటే పశు సంపద ద్వారా అదనపు ఆదాయం వస్తుందన్నారు. అత్యాధునిక టెక్నాలజీ ద్వారా ఉచిత గర్భకోశ చికిత్స అందించి పశువులకు పశు సంపదను పెంపోందవచ్చునని రైతులకు చూపించారు. పశువుల్లో వచ్చే తెగుళ్లు పై పశు వైద్యులు సూచనలు సలహాలను పాడి రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని ఆదేశించారు. పండితవిల్లూరులో పాడి రైతులు అధికంగా ఉండడాన్ని అయన అభినందించారు. రైతులను అన్ని వ్యవస్థలు లూటీ చేస్తున్నాయని మండిపడ్డారు. ధాన్యం అమ్మకాలు లోనూ, కొనుగోలులోను రైతులను మోసం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి సొమ్ము సకాలంలో చెల్లించకపోవడంతో రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడ్డారన్నారు. ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాబార్డ్ వద్ద కోట్ల రూపాయలు రుణం తీసుకుని రైతులు ఖాతాలో జమ చేశారని గుర్తు చేశారు. మరో 10 రోజుల్లో మిగిలిన 600 కోట్ల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమవుతాయని అధైర్యపడవద్దన్నారు . పోడూరు మండలంలో 50 గృహాలు కనీసం రూపాయి కూడా బిల్లు చెల్లించలేదని వాటన్నిటినీ కొత్త స్కీములో పెట్టి వారికి గృహ నిర్మాణ బిల్లులు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడిఏ జీకే జాన్సన్,కేశవ రెడ్డి, రైతు సంఘం నాయకుడు బుల్లిరాజు, జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు,మాజీ జెడ్పిటిసి బొక్క నాగేశ్వరరావు,సర్పంచ్ సురేఖ,టిడిపి నాయకులు గణపతినీడి రాంబాబు,పాడి రైతులు,టిడిపి, జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5న సిపిఐ పల్నాడు జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి




– సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ

వినుకొండ జూలై 30 (నిజం చెపుతాం) నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయం లో 2024 ఆగస్టు 4వ తేదీన ఉదయం 10 గంటలకు సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశము నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్ లో ని షాదీ ఖానాలో ఆగస్టు 5వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని ఏడు నియోజకవర్గాల కార్యదర్శులు, మండల కార్యదర్శులు, శాఖా కార్యదర్శులు పార్టీ సభ్యులు అందరినీ ప్రజాసంఘాల బాధ్యులందరినీ కలుపుకొని జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ తెలిపారు. మంగళవారం నాడు వినుకొండలోని శివయ్య భవన్లో జరిగిన సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర జిల్లా స్థాయి సమావేశాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకొని ఉన్నాయని ముఖ్యంగా పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టి కార్యకర్తలను ప్రజా సంఘాలను ప్రజా ఉద్యమాల వైపు మళ్లించడానికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం చేయడం కోసం నాయకత్వాన్ని కార్యోన్ముఖులను చేయడం కోసం జరుగుతున్న ఈ సమావేశాలు పార్టీకి కార్యకర్తలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పార్టీ యంత్రాంగం మొత్తం కదిలి సమావేశాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కారం చేయడంలో జాప్యం చేయ వద్దని గత ప్రభుత్వ అవశేషాలను వెంటనే తొలగించి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. బొల్లాపల్లి మండలంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని సాగర్ పై భాగాన కురుస్తున్న వానలు ఫలితంగా నాగార్జునసాగర్ కు వరద నీరు వస్తున్న సందర్భంగా కుడి కాలువకు నీటి సర ఫరాను పూర్తిగా విడుదల చేయాలని రైతాంగం పంటలు వేసుకోవడానికి తోడ్పడుతుందని ఆయన అన్నారు. నరసరావుపేట లో ఆగస్టు 5న జరిగే సిపిఐ జనరల్ బాడీ సమావేశాలకు పార్టీ సభ్యులందరూ తరలి రావలసిందిగా కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, ఆర్ వందనం, కొప్పరపు మల్లికార్జున, కత్తి నవీన్, పొట్లూరు వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య నాయకురాలు తిరుమల దుర్గమ్మ, డి.సలోమి, మరి బాబు మీరావలి రంగా, దరియా తదితరులు పాల్గొన్నారు.

# ఒకటవ తేదీనే పింఛన్లు



పార్వతీపురం, జూలై 30 (నిజం చెపుతాం ప్రతినిధి) : ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు ఆగష్టు 1వ తేదీనే పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఎన్.టి.ఆర్ భరోసా పించన్లుపై మంగళ వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఒకటవ తేదీ ఉదయాన్నే పింఛన్లు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇంటింటికి పించన్లు పంపిణీ చేయడం జరిగిందని, ఈ మేరకు అధికారులు, సిబ్బందికి తగు సూచనలు జారీ చేశామన్నారు. జిల్లాలో 1,43,398 పించన్లు ఉన్నాయని, వీటికి రూ.59.58 కోట్లు పంపిణీ చేస్తామని ఆయన చెప్పారు. కదలలేక మంచానికే పరిమితమైన వారికి మొదటగా పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేశామన్నారు. గ్రామాల్లో దండోరా వేస్తున్నామని, సచివాలయం సిబ్బంది, వెలుగు ఏపీఎంలు, సీసీలు తదితరులను ఇందులో భాగస్వామ్యం చేస్తున్నామని చెప్పారు. జిల్లా అధికారులను మండల ప్రత్యేక అధికారులుగా నియమించామని ఆయన చెప్పారు. మొదటి రోజునే శత శాతం పంపిణీకి చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు. అనివార్య కారణాల వలన ఏమైనా మిగిలితే రెండవ రోజు పంపిణీ జరుగుతుందని ఆయన చెప్పారు. మొదటి రోజునే ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పొందాలని లబ్ధిదారులకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

### ఎం.పి.డి.ఓలు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేయాలి

ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ మొదటి రోజునే శత శాతం పంపిణీకి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఎం.పి.డి.ఓలు, మున్సిపల్ కమిషనర్లుతో వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. బ్యాంకులు నుండి నగదు పొంది సిద్ధం చేయాలని, ఒకటవ తేదీ ఉదయాన్నే పింఛన్లు పంపిణీ ప్రారంభం కావాలని ఆయన ఆదేశించారు. గ్రామాల వారీగా సిబ్బంది మ్యాపింగ్ ఇప్పటికే పూర్తి కావడం జరిగిందని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం. పక్కా కార్యాచరణ ప్రణాళిక ఉండాలని, విజయవంతంగా ఒకటవ తేదీన పంపిణీ పూర్తి చేసి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది అందరినీ సిద్ధం చేయాలని ఆయన అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీలలో అమలు చేయాలి



**- దుబాస్ రాములు డిమాండ్**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జులై 30 (నిజం చెపుతాం న్యూస్)మంగళవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బాన్సువాడ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో రమేష్ రాథోడ్ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీలలో అమలు చేసి కూలీలను ఆదుకోవాలని ఆయన తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద పని చేసిన కూలీలకు కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు డి శంకర్, వ్యవసాయ కార్మికులుఎల్లయ్య,సంగమేశ్వర్, బ్రహ్మం, ఎల్లవ్వ, యాదగిరి, యేసయ్య తదితరులు పాల్గొన్నారు

## గౌడుగామాలో ఘనంగా బోనాల పండుగ



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి తుక్కా రెడ్డి జులై 30(నిజం చెపుతాం )నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల పరిధిలోని గౌడ్ గామ్ గ్రామంలో మంగళవారం నాడు ఆషాడ మాశాన్ని పురస్కరించుకొని గ్రామ దేవత దుర్గమ్మకు భక్తి శ్రద్దలతో భోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉదయాన్నే తమ ఇల్లు వాకిలీ శుభ్రం చేసుకొని కళాపి చల్లి తలనీలాలు పోసుకొని తల్లికి అవసరమైన పిండి వంటలు చేశారు. అనంతరం తమ ఇళ్లనుండి పిల్లా పాపలతో కుటుంబ సమేతంగా కలిసి నిండు కలిశం.. నైవేద్యం తో గ్రామాదేవతలు దుర్గమ్మ. పోచమ్మ. లక్షిమీ. దేవతలకు నైవేద్యం సమరర్పించి గ్రామంలోని ప్రజలు సుకశాంతులతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఏ లోటురాకుండా చూడాలని కోరుకుంటూ కార్యక్రమం చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు. యువకులు మహిళలు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్



**- అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు**

వనపర్తి బ్యూరో 30 జూలై ( నిజం న్యూస్ ) : గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బంది వారి సమస్యల పరిష్కారం కోసం ఈరోజు చలో హైదరాబాద్ కార్యక్రమం ఉన్నందున హైదరాబాద్ వెళ్లడానికి సిద్ధమైతే గ్రామాలకు ఇండ్లకు వచ్చి అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు ప్రసంగిస్తూ అక్రమ అరెస్టులను సిఐటియు వనపర్తి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని 51 %+ూ% రద్దు చేయాలని మరియు కరోబార్ బిల్ కలెక్టర్ లకు స్పెషల్ స్టేటస్ ఇచ్చి సిబ్బందిని ఆదుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అలానే జీతాలు కూడా పెంచాలని పంచాయతీరాజ్ మంత్రిని కూడా కలవడం జరిగింది. కానీ ప్రభుత్వం నుంచి ఏలాంటి స్పందన లేకపోవడం వల్ల ఈరోజు చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ పద్ధతి రద్దు చేయాలని, బకాయి పడ్డ ఏడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని, ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తే 10 లక్షలు ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సాధారణ మరణము అయినప్పుడు అంత్యక్రియలకు ఇచ్చే 10000 కాకుండా 30 వేలకు పెంచాలని తదితర సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదులో ధర్నా చేసి ప్రభుత్వానికి వినపత్రం ఇవ్వడానికి పోతే అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాము. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాము. అరెస్టు అయిన వారిలో రాజపేట కారోబారు రాములు, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు దేవన్న, బాలయ్య, కొండన్న, సవరయ్య మొత్తం 20 మందిని అరెస్టు చేశారు. అసెంబ్లీలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రకటన చేయాలని కోరుతున్నాము.

## భానుగౌడ్ ను పరామర్శించిన పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి జులై 30(నిజం చెపుతాం):-నారాయణఖేడ్ నియోజికవర్గం పెద్ద శంకరం పేట్ పట్టణ అధ్యక్షులు భానుగౌడ్ ప్రమాదం జరగడం తో కోలుకొని ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని ఈరోజు వారి ఇంటికి పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ వెల్లి భాను గౌడ్ గారిని పరామర్శించిన ధైర్యం చెప్పడం జరిగింది వారితో కొండల్ రెడ్డి, జహంగీర్,ఫరూక్, ఫయాజ్ తదితరులు కలరు

# రెండవ విడత పంట రుణమాఫీ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**- ఐ డి ఓ సి సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం**



వనపర్తి బ్యూరో 30 జులై ( నిజం న్యూస్ ) : రెండవ విడత పంట రుణ మాఫీ సందర్భంగా వనపర్తి జిల్లాలో 16527 రైతు కుటుంబాలకు రూ. 154.58 కోట్ల నిధులు విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ లో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ లో రెండవ విడతగా 6.30 లక్షల రైతు కుటుంబాలకు రూ. 6198 కోట్లు రుణమాఫీ ప్రకటించగా వనపర్తి జిల్లా రైతులకు జిల్లా కలెక్టర్ రుణమాఫీ నిధులు విడుదల చేసారు. ఐ .డి. ఒ.సి. సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించగా వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సంఘాల నాయకులు, రైతులు, బ్యాంకర్లు హాజరయ్యారు. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రెండవ విడత రుణమాఫీ కార్యక్రమాన్ని ఐ.డి. ఒ.సి లో ఏర్పాటుచేసిన పెద్ద టి,వి తెరల పై వీక్షించారు. ముఖ్యమంత్రి ప్రకటన అనంతరం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లాలోని 16527 మంది రైతు కుటుంబాలకు రూ. 154.58 కోట్ల నిధులు రుణ మాఫీ చేస్తూ నిధులు విడుదల చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత రుణమాఫీలో లక్ష రూపాయల వరకు జరిగిన రుణమాఫీ జిల్లాలోని 27,066 మంది రైతు కుటుంబాలకు రూ. 145.55 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మొదటివిడతలో వివిధ కారణాల వల్ల 1140 మంది రైతులకు రుణమాఫీ జరగలేదు అన్నారు. త్వరలోనే సమస్యను పరిష్కరించుకొని వారి ఖాతాల్లో సైతం రుణమాఫీ జమ చేయడం జరుగుతుంది అన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు రెండవ విడతలో సైతం ఆధార్ కార్డులో పేరుకు బ్యాంకు లో ఉన్న పేరుకు తేడా ఉండటం లేదా అకౌట్ నెంబరు సరిగ్గా రాయకపోవడం వంటి చిన్న చిన్న సమస్యల వల్ల ఎవరికైనా రుణమాఫీ రాని పక్షంలో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08545-220351 లేదా 08545-233525 కు ఫోన్ చేయవచ్చు అని తెలియజేశారు. ఇప్పుడు విడుదల చేసిన నిధులను రైతుల ఖాతాకు త్వరగా జమ చేసేందుకు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను సూచించారు. ఇంత పెద్దమొత్తంలో జరుగుచున్న రుణ మాఫీ కార్యక్రమాన్ని రైతులు అందరూ ఒకచోట గుమికూడి సంబరాలు చేసుకునే విధంగా జిల్లాలోని రైతు వేదికల్లో టి.వి తెరలు ఏర్పాటు చేశారు. ఉదయాన్నే జిల్లా కలెక్టర్ పెద్దమందడి మండలంలోని మణిగిల్ల గ్రామ శివారులో జరుగుచున్న క్రాప్ బుకింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పెద్దమందడి, నాగవరం రైతివేదికల్లో రుణమాఫీ కార్యక్రమాన్ని రైతులు వీక్షించేందుకు ఏర్పాటు చేసిన టి వి తెరల ఏర్పాట్లు పరిశీలించారు. రైతులతో ముచ్చటించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఒకేసారి ఇంత భారీస్థాయిలో రుణమాఫీ జరగటంతో వనపర్తి జిల్లా రైతు కుటుంబాల ఇళ్ళల్లో పండగ వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మెంచు నగేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్, ప్యాక్స్ చైర్మన్లు, బ్యాంకర్లు, మండల వ్యవసాయ అధికారులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్





నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 30 (నిజం న్యూస్) ఊట్కూరు మండలం పగిడి మారి శివారులో గల డంపింగ్ యార్డును మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాయంక్ మిత్తల్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ లో కొనసాగుతున్న తడి చెత్త, పొడి చెత్త నిర్వహణను పర్యవేక్షించారు. నారాయణపేట మున్సిపాలిటీలోని 24 వార్డుల నుంచి రోజుకు ఎంత చెత్త సేకరణ జరుగుతుందని? ఎన్ని ట్రాక్టర్లు? ఎన్ని ఆటో లు ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ సునీతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రోజుకు 18 మెట్రిక్ టన్నుల చెత్తను 4 ట్రాక్టర్లు, 10 ఆటోల ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని కమిషనర్ సునీత కలెక్టర్ కు తెలిపారు. డంపింగ్ యార్డ్ లో ఇతర వ్యర్థాల నిర్వహణ ఎలా సాగుతోందని అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో సేకరించిన చెత్తా చెదారాన్ని యార్డులో వేరు చేస్తున్న తీరును కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలతో ఆయిల్ ను తయారీని, ఇటుకల తయారీని కూడా పరిశీలించారు. ఇటుకలు, అయిల్ ను ఎక్కడికి ఎగుమతి చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డ్ లో చెత్త నిర్వహణ కోసం స్టాటాస్ ప్రాజెక్ట్ లిమిటెడ్ అనే సంస్థ కు నెలకు రూ.4 లక్షలు చెలిస్తున్నట్లు కమిషనర్ సునీత కలెక్టర్ కు వివరించారు. చివరగా కలెక్టర్ మానవ వ్యర్థాల నిర్వహణ తీరును కూడా పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, ఇంజినీర్ మహేష్, హెల్త్ అసిస్టెంట్ లు శ్రీనివాస్ జి, చెన్నకేశవులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## భారతీయ జనతా పార్టీ ఊరుకోండ మండల కార్యవర్గ సమావేశం

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి.**



నిజం చెప్తాం జులై 30(ఊరుకొండ )ఊరుకొండ మండలం బీజేపీ మండల అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా రాబోతుల శ్రీనివాస్ గౌడ్ ఎం రాజేశ్వర్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి వార్డు మెంబర్ గెలవాలి అని మండలంలో నీ అన్ని గ్రామ పంచాయతీలలో పార్టీ గెలేపే లక్ష్యంగా కార్యాచరణ తీసుకుందాం అని అన్నారు. గ్రామాలలో కేంద్ర నిధులతో నే అభివృద్ధి జరిగిందని అది ప్రజ్లలోకి తీసుకెళ్ళాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలతో ప్రజలు విసుగు పోయారని ఉన్నారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందినందున రాష్ట్ర ప్రజలు ప్రస్తుత ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకంగా ఉందని దీన్ని సద్వినియోగం చేసుకోని బీజేపీ నాయకులను గెలిపించే విషయంలో కంకణం కట్టుకొని పనిచేయాలని ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల కుప్పగా రోజురోజుకు రాష్ట్రాన్ని నెడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు రాజేందర్, పరశురాము, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, ధర్మారెడ్డి, అశోక్ రెడ్డి,రేపని శ్రీనివాసులు, రవీందర్, బ్రహ్మాచారి,వేణు,నాయక్ రెడ్డి గణేష్, లతోపాటు బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శివ శంకర్, అన్ని భూతుల అధ్యక్షులు నీలకంఠం,కొమ్ము శ్రీను, గోపి, బండి మల్లేష్, రాములన్న ,ఆంజనేయులు, మేస్త్రి కిట్టు, సంగోజు రామాంజనేయులు, శ్రీనివాసులు గౌడ్,వెంకటేశు, తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కొల్తూరి మహేష్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 30,( నిజం న్యూస్)వైద్య శిబిరం లో ఉచితంగా రక్త పరీక్షలు, బీ.పి, మధుమేహం, మూత్ర, థైరాయిడ్ మొదలైన అన్ని పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణి చేశారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ....మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య సమస్యలు ఏర్పడకుండా వారికి అవసరమైన వైద్య పరీక్షల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ త్రిళేశ్వర్ రావు, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళి, డాక్టర్ ప్రతిభ, కుమార్, అనురాధ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా వికారాబాద్ రైల్వే లైన్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి పరిశీలన



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 30 (నిజం న్యూస్)కృష్ణా -వికారాబాద్ రైల్వే లైన్ ఏర్పాటు చేయుటకు సోమవారం హైదరాబాద్ అసెంబ్లీ లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో పేట జిల్లా ఎమ్మెల్యేలతో కలసి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైల్వే అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్ రూట్ మ్యాప్ గురించి రైల్వేశాఖ చీఫ్ ఇంజనీర్ సుబ్రమణ్యన్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లతో చర్చించి ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. వికారాబాద్,పరిగి, కొడంగల్,నారాయణపేట, మక్తల్ మీదుగా రూ.3500 కోట్లతో 145 కీ.మీ రైల్వే లైన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో నారాయణపేట,పరిగి, మక్తల్ ఎమ్మెల్యేలు డా. చిట్టెం.పర్ణికరెడ్డి,రాంమోహన్ రెడ్డి, వాకాటి శ్రీహరి లు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫ్రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి



**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలి.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 30 ( నిజం న్యూస్)పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ , ఫ్రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలి. ప్రతి గ్రామానికి విద్యార్థుల సంఖ్య కనుక్కునంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలని పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి గౌస్ , మండల అధ్యక్షుడు విజయ్ అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి , పాత బస్టాండ్ మీదగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు (పిడిఎస్ యు)ఆధ్వర్యంలో విద్యార్థులతో" ర్యాలీ "నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్య రంగానికి అధిక శాతం నిధులు కేటాయించకుండా ప్రభుత్వ విద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి సమస్యల సుడిగుండంలో ముంచేసినటువంటి పరిస్థితి. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి గారు మేము అధికారంలోకి వస్తే ప్రభుత్వ విద్య రంగాన్ని బలోపేతం చేస్తామని అనేక హామీలు ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నీ యమించకపోవడం సరైనది కాదు తక్షణమే విద్యా శాఖ మంత్రి ని యమించాలి.విద్య రంగానికి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో వాళ్ల మేనిఫెస్టో కనీసం విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం వాళ్ళు ఇచ్చిన మాటని కూడా నిలబెట్టుకోకుండా , నేడు విద్య రంగానికి 7.31%నిధులు కేటాయించడం అంటే విద్య రంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఎలాంటి చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థమైతే ఉన్నది.ఈ నిధులు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారికే వేతనాలకే సరిపోయే పరిస్థితి ఉంది , మరి ప్రభుత్వ విద్యను ఏ రకంగా బలోపేతం చేస్తారో ప్రభుత్వం విద్యార్థులకు స్పష్టత ఇవ్వాల్సిన పరిస్థితి ఉన్నది. విద్య రంగానికి ఇది సరైన బడ్జెట్ కాదని తక్షణమే ఈ బడ్జెట్ నీ కుదించి విద్య రంగానికి 30% నిధులు కేటాయించాలని పిడిఎస్ యు ప్రభుత్వాన్ని కోరుతున్నది.అట్లాగే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఏర్పాటు చేయాలి. ప్రతి గ్రామానికి విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలి. చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఫ్రీ బస్ పాస్ లు ఇవ్వాలి.మద్దూర్ మండల కేంద్రంలో బాయ్స్ , గర్ల్స్ కాలేజ్ హాస్టల్స్ మంజూరు చేయాలి.మద్దూర్ కళాశాల నూతన కాంపౌండ్ నిర్మాణం చేయాలి. కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా టాయిలెట్స్ రూమ్స్ నిర్మాణం చేపట్టాలి. ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఎమ్మార్వో మహేష్ గౌడ్ గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ , మండల కార్యదర్శి శ్రీను , మండల నాయకులు విజయ్ అశోక్ , మౌనిక , కల్పన , విద్య శ్రీ , అఖిల , అనురాధ అనిత ఐశ్వర్య , మహేష్ , నరేష్ వీరితోపాటు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడవ డివిజన్ లో త్వరితగతిన పూర్తి చేసిన మంచినీటి పైపులైను



రామగుండం జులై 30, నిజం న్యూస్ పెద్దపల్లి జిల్లా: రామగుండం కార్పొరేషన్ లోని,మూడవ డివిజన్ న్యూ పోరాట పల్లి ,(మర్రి చెట్టు కాడ) మేడిపల్లి, పరిసర ప్రాంతాలలో గత కొన్ని నెలలుగా పెండింగ్లో ,మిషన్ భగీరథ ,వాటర్ లైన్ కనెక్షన్, నీటి,ఎద్దడి కారణాల వలన కనెక్షన్, ఇవ్వకుండా..ఉండడం దాని గురించి,ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ దృష్టికి మూడవ డివిజన్ అధ్యక్షుడు ఈదునూరి మల్లేష్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోగా ..మున్సిపల్ కమిషనర్ కి,చెప్పి వెంటనే దానికి కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించడం మూలాన,ఈరోజు మిషన్ భగీరథ పైప్ లైన్ రోడ్డు ఇరువైపులా.. తవ్వి కనెక్షన్ ఇవ్వడం జరిగింది. అలాగే గ్రామవాసుల కు ఎలక్షన్ లలో, ప్రచార%శీ%లో భాగంగా.. ఇచ్చిన మాట ప్రకారం మంచినీటి కొరత తీర్చిన, ఎమ్మెల్యేకి డివిజన్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు.

## జీడికే -2ఇంక్లైన్ భూగర్భ గనినీ సందర్శించిన డైరెక్టర్ ఆపరేటర్స్ ఎస్ వి కే శ్రీనివాస్




రామగుండం జూలై 30, నిజం న్యూస్ సింగరేణి డైరెక్టర్ ఎస్ వి కె శ్రీనివాస్ రామగుండం ఏరియా-1లోని జీడీకే- 2 గ నినీ సందర్శించడం జరిగింది. ఇటీవలే జీడికే -2ఇంక్లైన్ గనిలో జరిగిన ప్రమాద వివరాలని గని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇ%శీ%దుకు సంబంధించి మ్యాపులను పరిశీలించారు. అనంతరం ప్రమాదం జరిగిన 30ఎల్ ,ఎస్/39 సీమ్ 3ఎస్/16 ప్యానల్ ను సందర్శించడం జరిగింది. డైరెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఉద్యోగి విధుల నిర్వహించు సమయంలో తప్పనిసరిగా రక్షణ సూత్రాలు పాటించాలని అధికారులు రక్షణ పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పించాలని, సూచించారు.డైరెక్టర్ వెంట ఆర్ జీవన్ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ కే హెచ్ ఎస్ గుప్తా, ఏరియా సేఫ్టీ అధికారి బైద్య. సేఫ్టీ అధికారి దొంత వెంకటేశ్వర్లు ఉన్నారు.అనంతరం మైనింగ్ ఇన్స్పెక్టర్ డిడిఎం ఎస్ ప్రేమ్ కుమార్ కూడా.. భూగర్భగనినీ సందర్శించడం జరిగింది. వీరి వెంట ఏజెంట్ చంద్రశేఖర్, స్ట్రాటా కంట్రోల్ కట్ట శ్రీధర్. జూనియర్ సర్వే అధికారి వెంకట్రావు ఉన్నారు.

## హైదరాబాదు లో జరిగే పెన్షనర్ల మౌన దీక్షకు వెళుతున్న పెన్షనర్లను అరెస్టు చేయడం చాలా అన్యాయం




వరంగల్ ప్రతినిధి జులై 30 నిజం న్యూస్ వరంగల్ ఈరోజు హైదరాబాదులో మధ్యాహ్నం ఒంటి గంట నుండి మూడు గంటల వరకు జరిగే పెన్షనర్ల మౌన దీక్షకు బయలుదేరిన వరంగల్ జిల్లా పెన్షనర్ల యూనియన్ టి.శుభాకర్ రావు సెక్రెటరీ జనరల్ జేఏసీ. కే లక్ష్మయ్య చైర్మన్ జేఏసీ. మాట్లాడుతూ ఈరోజు ఇంద్ర పార్క్ వద్ద జరిగే మౌన దీక్ష పెన్షనర్ల మౌన దీక్షకు వెళ్తున్న సందర్భంలో వరంగల్ జిల్లా పెన్షనర్ల యూనియన్ జే ఏసీ కీ ని నల్గొండ జిల్లా మార్గమధ్యలో సర్కిల్ నర్కట్పల్లి వద్ద పెన్షనర్లను ఆపి బలవంతంగా పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది. హైదరాబాదులో పెన్షనర్ల మౌన దీక్ష కు అనుమతి ఉన్నది. మమ్మల్ని వదిలి వేయండి మేము మౌన దీక్షకు అని చెప్పినా కూడా పోలీసులు వినకుండా పెన్షనర్లను పోలీస్ స్టేషన్లో ఆపడం జరిగింది. ఒక రిటైర్మెంట్ పెరిషనర్లను ఇలా చేయడం సరికాదని అందరినీ అరెస్టు చేయడం పర్మిషన్ ఉన్నా కూడా మైన దీక్షకు వెళ్లకుండా అరెస్టు చేయడం చాలా బాధాకరమని అన్యాయమని మా పెన్షనర్ల సమస్యలు డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా పెన్షనర్ల జేఏసీ యూనియన్ తెలియజేయడం జరిగింది

## మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో.. రైతు సోదరీ మణులకు రెయిన్ కోట్లు పంపిణీ



రామగుండం జూలై 30, నిజం న్యూస్. పెద్దపెల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గం లోని, పాలకుర్తి మండలం లో అన్నం పెట్టే రైతును ఆరోగ్యంగా చూసుకోవడమే మా లక్ష్యం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్సతీమణి మనాలి ఠాగూర్ అన్నారు.రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పాలకుర్తి మండలంలో వారి సతీమణి మనాలి ఠాకూర్ పంట పొలాల్లో రైతులతో మమేకమవుతున్న విషయం తెలిసిందే. రైతు సోదరీమణుల విజ్ఞప్తి మేరకు మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో.. రెయిన్ కోట్ల పంపిణీ కు శ్రీకారం చుట్టారు. బసంత్ నగర్ పంట పొలాల్లో నాట్లు నాటుతున్న రైతు సోదరీ మనులకు రెయిన్ కోట్లు పంపిణీ చేసిన రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మరియు మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ .ఈ కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ అధ్యక్షులు వివిధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో... రామగుండం ఎమ్మెల్యే పలు సమస్యల గురించి మంత్రులకు వినతి



రామగుండం జూలై 30, నిజం న్యూస్.తెలంగాణ రాష్ట్ర వర్షాకాల అసెంబ్లీ సమావేశాలలో భాగంగా.. పలుసమస్యలపై పలువురు మంత్రులు అలాగే శాసనసభ్యులు చర్చించిన అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గ సమస్యల గురించి ప్రసంగించడం జరిగినది. ఈ సందర్భంగా ..ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రసంగిస్తూ .. నిజాం పాలనలో 2 మెగావాట్ల నుండి మొదలుపెట్టిన బి పవర్ హౌస్ విద్యుత్ పవర్ ప్లాంట్ నేడు 62.5 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ గా అవతరించిందని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు దేశానికే వెలుగులు ఇస్తున్న రామగుండం చీకటిమయమైందని గత పాలకులు రామగుండంలో సబ్ సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని మళ్లీ రామగుండానికి పునర్వైభవం తీసుకొస్తామని మాన్చెస్టర్ ఆఫ్ సిటీ గా రామగుండానికి పునర్వైభవం తీసుకొస్తామని రామగుండంలో ఓపెన్ కాస్టు లేకుండా, బొగ్గు బావులకే ప్రాధాన్యంతను ఇచ్చేంతవరకు కుర్చీ వేసుకొని కూర్చుంటానన్న నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ గత పది సంవత్సరాల పాలనలో ఇటున్న పుల్ల అటు పెట్టలేదన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రామగుండం నియోజకవర్గ ప్రాంతం పూర్తిగా అంధకారమైందని గతంలో రామగుండంలో సబ్ సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని ఎన్నో పోరాటాలు చేశామని మంత్రి శ్రీధర్ బాబు అలాగే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ సమస్యల గురించి ఒక ఉద్యమంలాగ పోరాటం చేశామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చాక మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో, స్థానిక శాసనసభ్యుల సమక్షంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి రామగుండం ప్రాంతంలో సబ్ సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని తెలిపామని అదేవిధంగా ఈరోజు సభాధ్యక్షుల ద్వారా గౌరవ సీఎం డిప్యూటీ సీఎంలకు మరొక మారు 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, ఈ సందర్భంగా వారిని రిక్వెస్ట్ చేస్తున్నానని, అదేవిధంగా పత్తిపాక రిజర్వాయర్ తో పాటు ఎల్లంపల్లి, పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వెంటనే ప్రారంభిస్తే రెండు ఉమ్మడి మండలాల వ్యవసాయ సాగు భూములు సస్యశ్యామలమవుతాయని మాట్లాడడం జరిగినది.

## గోదావరిఖని ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు..

**- గత 28 సంవత్సరాలుగా ఎటువంటి యాక్సిడెంట్ లేని ముగ్గురు డ్రైవర్లకు ఆర్టీసీ డిపోలో ఘనంగా సన్మానం**




రామగుండం జులై 30,నిజం న్యూస్.టి ఎస్ ఆర్ టి సి సంస్థ నిర్వహిస్తున్న.. ప్రమాదరహిత వారోత్సవాల ముగింపు సందర్భంగా.. మంగళవారం రోజున గోదావరిఖని డిపోలో తమ సర్వీసులలో ఎలాంటి యాక్సిడెంట్ చేయని ముగ్గురు డ్రైవర్లు ఆర్ కే మూర్తి 29 సంవత్సరాలు, ప్రమాదరహిత సర్వీసు. కే భూమయ్య 28 సంవత్సరాల, ప్రమాదరహిత సర్వీసు. ఎస్ తిరుపతి 26 సంవత్సరాల, ప్రమాద రహిత సర్వీసు. వీరిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. రాజేంద్రప్రసాద్ సిఐ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ గోదావరిఖని, హరి శేఖర్ ఎస్సై ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ గోదావరిఖని, మరియు ఎం నాగభూషణం డిపో మేనేజర్ , గీతాకృష్ణ అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు టి స్వామి, వి ఇందిరా దేవి మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజేంద్రప్రసాద్ సీఐ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమైనది, అని ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే డ్రైవింగ్ చేయునపుడు డ్రైవర్లు ఏకాగ్రతతో బస్సులు నడపాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, డ్రైవర్లకు సూచించారు. హరి శేఖర్ ఎస్ ఐ మాట్లాడుతూ.. వాహనాలను నడుపునప్పుడు హఠాత్తుగా రోడ్డుపై వాహనాన్ని ఆపరాదని, ప్రమాదం జరిగినప్పుడు గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి, చికిత్స అందించాలని తెలిపారు. ఎం నాగభూషణం డిపో మేనేజర్ మాట్లాడుతూ.. గత సంవత్సరం తో పోలిస్తే గోదావరిఖని డిపో ప్రమాదాల రేటు 0. 06% నుండి 0.02% తగ్గినది. డిపోలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లకు తగు సూచనలు సలహాలు చేశారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**- ఇచ్చిన మాట నెరవేర్చిన యువనేత ధనసరి సూర్య**
**- ముఖ్యఅతిథిగా ఎస్సై టీవీఆర్ సూరి**





మంగపేట,జూలై,30 (నిజం న్యూస్)మండల రమణక్కపేట గ్రామంలో గతంలో పరామర్శకు వచ్చిన సందర్భంగా జ్వరాలతో, అనారోగ్య సమస్యలతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ. మంత్రి సీతక్క కుమారుడైన ధనసరి సూర్య దృష్టికి తీసుకెళ్లగా సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ డాక్టర్ లు శ్రీకాంత్ రెడ్డి (ఎండి ), డాక్టర్ యమున, అన్వేష్ లచే మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మంగపేట టీవీఆర్ సూరి సర్ విచ్చేసి ఈ కార్యక్రమం ప్రారంభించారు సుమారు గా 300 వందల మంది కి వైద్యం చేసి డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, అన్ని రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట కు కట్టుబడి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చెపించినందుకు తల్లి తగ్గ తనయుడు అని ఊరి ప్రజలు మెచ్చుకుంటున్నారు ఈ కార్యక్రమం లో.....జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అభ్యర్థి ఇస్సార్ ఖాన్, జిల్లా ప్రచార కార్యదర్శి %ఇ% సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సంబశివరావ్,సింగల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు, గ్రామ అధ్యక్షులు ఇందారపు లక్ష్మన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగం భాను చందర్, ప్రధాన కార్యదర్శి లు చెట్టుపల్లి ముకుందాం, బడిశా ఆదినారాయణ, సీనియర్ నాయకులు...పయ్యావుల బాబురావు,యువజన కాంగ్రెస్ నాయకులు..ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, మూగల చంటి, కర్రీ ప్రేమ్ కుమార్, బేత వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు ఎమ్మెల్యేను మండల పార్టీని అవమానపరిచిన వారిపై పార్టీ తగిన చర్యలు తీసుకోవాలి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులువినతి**



గార్ల, జులై 30, నిజం న్యూస్:-గార్ల మండలకాంగ్రెస్ పార్టీలో కొందరు నాయకులు మరియు ఇతర పార్టీ నాయకులతో కలిసి పార్టీని విచ్ఛిన్నం చేయుటకు కుట్రలు పన్నుతూ గ్రూపులు ఏర్పాటు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే పై క్రమశిక్షణగా ఉంటున్న కాంగ్రెస్ పార్టీపై, అనవసరమైన దుష్ప్రభావం, విమర్శలు, చేస్తున్నారని గార్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనియాకుల రామారావు తెలిపారు. రైతు రుణమాఫీ సందర్భంగా పాలాభిషేకం కార్యక్రమాలు పార్టీకి తెలియకుండా సమావేశాలు ఏర్పాటు చేయడం, గ్రూపులు కట్టడం కార్యక్రమాలు నిర్వహించారని ఇలా అనేక రకాలుగా చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీని ఆందోళనకు గురి చేస్తున్నారని వాపోయారు. ఇలాగే కొనసాగితే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల్లో పార్టీపై తీవ్ర ప్రభావం చూపుతోందని పార్టీకి ఇలాంటి వారి వలన కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు వస్తుందని రామారావు ఆరోపిస్తున్నారు. వీరిని గతంలో ఎన్నిసార్లు మందలించిన మార్పు రావడంలేదని రామారావు అన్నారు. ఇట్టి వాళ్లపై పార్టీ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యకు మరియు జిల్లా అధ్యక్షులు డిసిసి అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డికి రామారావు లెటర్ పెట్టినట్లు తెలిపారు.

## ఆశల అక్రమ అరెస్టులను ఖండించండి

**- బి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 30(నిజం న్యూస్ )ఆశ వర్కర్లు తమ న్యాయమైన హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలపడానికి సిద్ధమవుతుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అక్రమ అరెస్టులు చేయడం సరికాదని బి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు అన్నారు. అరెస్టు చేసిన ఆశా వర్కర్ల ను పోలీసు స్టేషన్ కి వెళ్లి వారికి మద్దతుగా ఉండి మనో ధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అని కూడా చూడకుండా అర్ధరాత్రి ఇండ్లలోకి వెళ్లి బలవంతంగా పోలీస్ స్టేషన్ లకి తీసుకెళ్లడం ఏంటని ప్రశ్నించారు. సమస్యలపై ఎవరు రోడ్డుమీదికి రాకుండానే మా ప్రభుత్వం వస్తే ప్రజా పాలన ప్రజల వద్దకే వస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ఆచరణలో వ్యవహరిస్తుందని ఆశ వర్కర్లచే పారితోషికం లేనటువంటి పనులను అనేక చేపిస్తూ ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందని పని ఒత్తిడి పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పరిష్కారం చేసేది పోయి ప్రశ్నించే వారిని అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు డివిజన్ నాయకులు అల్లావుద్దీన్ ఆశా యూనియన్ నాయకులు విజయ రామ సంధ్య స్వరూప కవిత అరుణ రజిత తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

**- డిమాండ్ చేసిన మండల కాంగ్రెస్ నాయకులు**
**- అహంకారంతో అడ్డగోలుగా మాట్లాడవద్దు**
**- కౌశిక్ రెడ్డి దురహంకారం మాటలు మానుకోలేదంటే ప్రజలే బుద్ధి చెప్తారు.**
**- నీ వ్యక్తిత్వంతోనే ప్రజలు నికు బుద్ధి చెప్పిన వారిని మభ్యపెట్టి ఓటు వేయకపోతే భార్య బిడ్డలతో ఆత్మహత్య చేసుకుంటా అని బెదిరించి ఎమ్మెల్యేగా తొలిసారిగా గెలిచావు.**




మంగపేట జూలై 30 (నిజం న్యూస్) కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ప్రెస్ మీట్ సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... పాడి కౌశిక్ నీకున్న అజ్ఞాన బుద్ధితో అసెంబ్లీలో ఒక మహిళా మంత్రి ప్రజాసేవకురాలు తెలంగాణకే కాదు భారతదేశంలో కూడా ఆదర్శ మహిళా మంత్రి సీతక్క పై జ్ఞానం లేకుండా మాట్లాడిన దానికి ప్రతిఫలంగా నీ నియోజకవర్గ మహిళా ప్రజలు నీకు బుద్ధి చెబుతారు. సీతక్క అంటే ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తుంది. ప్రాణాలకు తెగించి సాహసం చేస్తూ ప్రజలకు ధైర్యం చెప్పి తన వంతు సాయం చేస్తుంది.రాజకీయాలకతీతంగా పనిచేస్తూ ప్రజల శ్రేయస్సు కోరుకునే వ్యక్తిపై ఇలాంటి మాటలు మాట్లాడడం అది నీ నైజం కావచ్చు. కానీ సీతక్క ప్రజల శ్రేయస్ కోసం మాట్లాడుతారు. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్టు నీకు ఎమ్మెల్యే పదవి వస్తే ఏం మాట్లాడాలో తెలియక గొప్ప మహిళా మంత్రిపై ఈ విధంగా అసభ్యంగా ఆఫ్ నాలెడ్జ్ తో మాట్లాడడం సరైన పద్ధతి కాదు వెంటనే ప్రెస్ మీట్ పెట్టి సీతక్కకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము లేదంటే తర్వాత పరిణామాలను ఎదుర్కొంటావు ఖబర్దార్ కౌశిక్ రెడ్డి! ఖబర్దార్.. అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టబోయిన నర్సింహారావ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్ కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హైదయ్ తుల్లా, సింగల్ విండో డైరెక్టర్ నర్రా శ్రీధర్, మండల సీనియర్ నాయకులు...పచ్చ శేషగిరిరావ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, తాతినేని హరికృష్ణ, వీర్ల రఘునాథ శ్రీను, సంగే కోట, లక్కీ ప్రశాంత్, బడిశా ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు చేపట్టాలి




**- దివ్యాంగుల డిమాండ్స్ ను అమలుపరచాలి**
**- ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రావుల వెంకట్ రెడ్డి**

తొర్రూర్ జులై 30(నిజం న్యూస్)దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని అన్నారు. శనివారం దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దివ్యాంగుల సేవా సమితి ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రావుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మిత్ సబర్వాల్ (ఐఏఎస్) పైన (హెచ్ ఆర్ సి) లో కేసు నమోదు చేయడం జరిగిందని దీనికి అనుకూలంగా దివ్యాంగుల సేవా సంఘం తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సేవా సంఘం రాష్ట్ర సలహాదారుడు సమ్మెట వేణుగోపాల్ (అడ్వకేట్) మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలు గెలిచేసిన వికలాంగుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం కేసు నమోదు చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి స్వరూప, రాజయ్య, మహాలక్ష్మి, రాధిక, సంధ్యారాణి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**దివ్యాంగుల సేవ సంఘం డిమాండ్స్...**

**-రాష్ట్రంలో ఉచిత బస్సు మహిళలకు ఇచ్చిన విధంగా వికలాంగులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి.**
**-రాష్ట్రంలో వికలాంగులందరికీ బ్యాంకులో షురిటి లేకుండా 10 లక్షల లోనివ్వాలి.**
**-ప్రతి జిల్లాకు కమ్యూనిటీ హాల్ నిర్వహించాలి**
**-వికలాంగుల కార్పొరేషన్ లోని డైరెక్టర్ పోస్టులు నియమించాలి**
**-వికలాంగులందరికీ అంత్యోదయ కార్డులు ఇవ్వాలి**
**-వికలాంగులకు జీ. నెం. 56 ప్రకారం మూడు ఎకరాల భూమి ఇవ్వాలి**
**-రాష్ట్రంలో మహిళా శక్తి క్యాంటీన్లో వికలాంగులకు 5% రిజర్వేషన్ ఇవ్వాలి.**

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తి కి 03 రోజుల జైలు శిక్ష

రామగుండం జూలై 30, నిజం న్యూస్. రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో .. డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 11 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా.. 22,000/- రూపాయల జరిమానా విధించారు. రెండవసారి పట్టుబడిన బామినీ భారత్ కు 03 రోజుల జైలు శిక్ష విధించారు. కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.పి రాజేంద్రప్రసాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీని కాపాడండి...



**- సీనియర్ కాంగ్రెస్ నాయకుల మనోవేదన.**

గార్ల, జూలై 28, నిజం న్యూస్:-గార్ల మండలం పుల్లూరు గ్రామంలో మండలంలోని కొంతమంది సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలపరిచిన, కొంతమంది మండల నాయకులు, పుల్లూరు గ్రామంలో జులై 28 సోమవారం నాడు, సమావేశమై మండలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి వచ్చినటువంటి వ్యక్తి, ఒక నాయకుడు చెప్పిందే వేదంగా మండలంలో నడిపిస్తున్నారని, నడుస్తుందని, కాంగ్రెస్ పార్టీ, అధికారం, అతనిదే అయినట్లు ప్రవర్తిస్తున్నాడని, మండలంలోని పోలీస్, రెవిన్యూ, ఎండిఓ, తదితర అధికారులందరూ, అధికారం తనదే అని ఒక వ్యక్తి చెప్పిందే వినేటట్లు చేస్తున్నారని, వ్యక్తిగతంగా అనేక పార్టీ నాయకులను ప్రజలను అనేక విధాలుగా ఆర్థికపరంగా ఇబ్బందుల గురిచేస్తూ తప్పుడు కేసులు కేసులు పెట్టిస్తున్నారని, కొంతమంది అరాచక వ్యక్తులను వెంటవేసుకొని, అనేక అరాచకాలకు పాల్పడుతూ భయభ్రాంతులను సృష్టిస్తున్నారని, సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తూ తీర్మానించినట్లు సమావేశంలో పాల్గొన్న నాయకుల ద్వారా తెలిసినది. ఈ విధంగా చేయడం వల్ల భవిష్యత్తులో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అపజయాలకు అవకాశం ఇస్తూ భవిష్యత్తులో పార్టీ మనుగడకు ఇబ్బందులు ఏర్పడుతాయని దశాబ్దల కాలంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం వచ్చిన తర్వాత కూడా అనేక ఇబ్బందులకు పార్టీ వాళ్లే చేస్తున్నారని పాల్గొన నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాలపై స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య తో పెద్ద ఎత్తున వందలాదిమంది కార్యకర్తలు నాయకులతో మండల కేంద్రమైన గార్లలో సమావేశం ఏర్పాటు చేసి అట్టి మీటింగ్ కు స్థానిక ఎమ్మెల్యేను ఆహ్వానిస్తామనీ, సమస్యలు వివరించాలని తీర్మానించినట్లు సమావేశంలో పాల్గొన్న వర్గాలు తెలిపినారు.ఈ విషయాలపై మంత్రివర్యులైన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి, మానుకోట ఎంపీ బలరాం నాయక్ మరియు జిల్లా డిసిసి పిసిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని విన్నవించుకుంటామని సమావేశంలో పాల్గొన్న ముఖ్యమైన పుల్లూరు వెంకటరెడ్డి, ఆళ్ల సాంబశివరావు, వీర్య నాయక్, కొన కంచి రామకృష్ణ, రావూరి వెంకటరామయ్య, గుండా వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి శంషాద్ బేగం వెంకట్ లాల్ జాస్తి సత్యనారాయణ ఆదెపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్న నాయకులు కార్యకర్తలు తెలిపినారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గా మాదారపు శ్రీనివాస్ ఎన్నిక



చెన్నరావుపేట్రిపోర్టర్ జూలై 30(నిజం న్యూస్ )వరంగల్ జిల్లా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గా మాదారపు శ్రీనివాస్ ను ఎన్నిక చేసినట్లు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక విలేకరిగా పనిచేస్తూ తనదైన శైలిలో వార్తలను వ్రాస్తూ సమాజం యొక్క లోటుపాట్లను తెలిసిన వ్యక్తిగా వరంగల్ జిల్లా సోషల్ మీడియా లో తనదైన ప్రతిభను కనబడుస్తారని నమ్మకంతో మాదారపు శ్రీనివాసును ఎన్నిక చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన మాదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ నాకు ఇంతటి బాధ్యతను అప్పగించిన జిల్లా సమాచార హక్కు చట్టం ప్రతినిధులకు మరియు రాష్ట్ర, జాతీయ అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు రుణమాఫీ రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామ్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి జూలై 30 నిజం న్యూస్ వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీసులోని రైతు రుణమాఫీ రెండవ విడత నిధులు కార్యక్రమంలో పాల్గొన్న కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు రెండో విడత రైతు రుణమాఫీ 2024 నిధులు విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తున్న సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీసులోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మరియు అధికారులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మురుగు నీరు సమస్యను పరిష్కరించండి



**- కుల పెద్ద మనిషి చిలువేరు కొమ్మాలు**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 30(నిజం న్యూస్ )వర్షాకాలం రీత్యా 10వ వార్డులోని కాలనీ మట్టి రోడ్లు,బురద మయమై, మురుగు నీరు ప్రవహించి దుర్గందం విడుదల ఐ అడుగుపెడితే తీయరాని విధంగా తయారైంది అని నర్సంపేటకుల పెద్ద మనిషి చిలువేరు కొమ్మలు అన్నారు. అలాగే ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల నిధులు మున్సిపల్ బడ్జెట్ లో పెట్టడం జరుగుతుంది.. వార్డులలో అభివృద్ధి మాత్రం శూన్యం. అట్టి నిధులు ఎటువైపు మల్లుతున్నాయో తెలియడం లేదు. మున్సిపాలిటీ అధికారులు %ఁ% చైర్ పర్సన్ తీరుపట్ల అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలు అందరూ ఉన్నారు. అందరూ ఉన్న ఎవరు పట్టించు కోవడం లేదు అని అధికారులు కూడా ఉన్న లేనట్టు గానే ఉన్నారు అని వారు అంటున్నారు.దయచేసి అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేయగలరని విన్నాపిస్తున్నాను అని వారు తెలిపారు.

## జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులకు డిప్యూటేషన్ లను కల్పించకూడదు



**- లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ డిమాండ్**
**- భూక్య బాలాజీ నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు లంబాడి హక్కుల పోరాట సమితి**

మహబూబాబాద్ బ్యూరో జూలై 30 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో దాదాపుగా 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులు ఆశ్రమ పాఠశాలల ద్వారా హాస్టల్ ల ద్వారా పేద పిల్లల నోరు కొట్టి డిడి మరియు జిల్లా కార్యాలయంలో పనిచేసే డిడి అనుచరుడైన ఒక ఉద్యోగి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. అందువలన వారిని ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. కానీ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ ఉద్యోగులు జిల్లా కార్యాలయాన్ని వదిలిపెట్టడాన్ని వారి మనసు ఒప్పుకోవడం లేదు. ఇంకా అవినీతి, అక్రమాలకు పాల్పడి కావాల్సినంత దోచుకోవచ్చు అనే ఆలోచనతో డిప్యూటేషన్ ల పేరుతో అదే జిల్లా కార్యాలయంలో ఉద్యోగం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కావున పేద పిల్లల కడుపు కొట్టి సంపాదించిన అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ ఉద్యోగులకు డిప్యూటేషన్ లు కల్పించకుండా వారికి ఎక్కడైతే ట్రాన్స్ఫర్ అయిందో అక్కడికే వెళ్లి ఉద్యోగం చేసే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకొని జిల్లా గిరిజన అభివృద్ధి సంక్షేమ శాఖ కార్యాలయాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఉద్యమాల ద్వారానే పార్టీ అభివృద్ధి




**- కామ్రేడ్ జి నాగయ్య. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు**

వరంగల్ ప్రతినిధి జులై 30 నిజాం న్యూస్మంగళవారం రోజున సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఉర్సు గుట్ట సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో సింగారపు బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర నాయకులు కామ్రేడ్ జి నాగయ్య హాజరై మాట్లాడుతూ ... కేంద్రంలో అధికారానికి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేసి పేద ప్రజల సంపదను దోచి కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా బిజెపి ప్రభుత్వం అవలంబిస్తుంది అన్నారు దాంతోపాటు ప్రజలకు ఉచితంగా అందించవలసిన విద్య వైద్యం కార్పోరేట్ బడా బాబులకు కట్టబెట్టి కమిషన్లకు కక్కృతి పడడం ఇవ్వడం జరుగుతుంది .అంతేకాకుండా కార్మిక చట్టాలు కుదించి కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి రైల్వే విమానశ్రయం ఓడరేవులు మొత్తం ప్రైవేటు పరం చేస్తుందని అన్నారు మొన్న జరిగిన ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 400 సీట్లు వస్తాయని మాటలు చెప్పిన మోడీ కేవలం మిత్రపక్షాలతో ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే పరిస్థితి బిజెపి ప్రభుత్వానికి ఏర్పడింది అయినా ఈ ప్రభుత్వం మళ్లీ కులమతల పేరుతో రాజకీయం చేస్తుందన్నారు మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా వైద్యం వ్యవసాయ రంగానికి ఉపాధి హామీ సంక్షేమ పథకాలకు నిధులు తగ్గించి కార్పొరేట్ వ్యవస్థకు లాభం చేకూరేలా బిజెపి ప్రభుత్వం బడ్జెట్ పెట్టడం జరిగింది. రాబోయే కాలంలో ఈ బీజేపీ ప్రభుత్వం ద్వారా ప్రజల మీద అనేక భారాలు పడబోతున్నాయని ఈ దుర్మార్గపు పాలనను వ్యతిరేకించడానికి ప్రజలు మేధావులు ఈ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కంకణ బదులు కావాలని ప్రజా ఉద్యమాలను విస్తృతంగా నిర్మించి ముందుకు పోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య నలిగంటి రత్నమాల ముక్కెర రామస్వామి కోరబోయిన కుమారస్వామి జిల్లా కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లాలో పోలీస్ వాహనాల డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు




**- వాహనాల నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 30, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లాలోని పోలీస్ పోలీస్ అధికారుల వాహనాల డ్రైవర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని విధి నిర్వహణతో పాటించవలసిన అంశాలపై దిశ నిర్దేశం చేశారు. అనంతరం పోలీస్ వాహనాల డ్రైవర్ల సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన కంటి వైద్య పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించి వారితో పాటుగా ఎస్పి అఖిల్ మహాజన్ కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అత్యవసర సమయాలలో పోలీసులు సంఘటనా స్థలాలకు త్వరగా వెళ్లే క్రమంలో డ్రైవర్ల బాధ్యత చాలా ముఖ్యమని అందుకే ప్రతి ఒక్కరి కంటి చూపు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలోని అన్ని పోలీస్ వాహనాల డ్రైవర్లకు ఎల్వి ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్ సిరిసిల్ల వారి సహకారంతో కంటి వైద్య పరీక్షలు చెపిస్తున్నామని తెలిపారు. వైద్య పరీక్షలలో లోపం ఉన్న వారికి అవసరమైన చికిత్స తీసుకునేలా సూచనలు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటిస్తూ అందరికి ఆదర్శంగా ఉండాలని, అదే సమయంలో పోలీస్ వాహనాన్ని చూస్తేనే పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్టను పెరిగే విధంగా వాహనాల నిర్వహణ ఉండాలని, పోలీస్ ఉద్యోగం అత్యవసర సేవలలో ముఖ్యమైనది కాబట్టి డ్రైవర్లంతా అధికారులు సూచించిన విధంగా సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ముందుండాలని సూచించారు. డ్రైవర్లంతా వాహనాలలో ఇంజన్ ఆయిల్ మొదలుకొని, స్పేర్ పార్టులు, వాహనాన్ని శుభ్రంగా ఉంచుకోవడం, ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించడం లాంటి విషయాలలో జాగ్రత్తలు పాటిస్తూ వాహనాన్ని సొంత వాహనంగా చూసుకోవాని, పోలీస్ స్టేషన్ల వారీగా ఉన్న వాహనాలను కండిషన్ లో ఉంచుతూ, నిర్వహణ సక్రమంగా ఉన్న వాహనాలను గుర్తించి సంబంధిత డ్రైవర్లకు ఎస్పీ అభినందించి ప్రసంశ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వెంట ఆర్ఐ మాధుకర్, యాదగిరి, ఆర్ఎస్ఐ రాజు, సిబ్బంది తధితరులు ఉన్నారు.

## ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

వీర్నపల్లి, జూలై 30,(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామానికి చెందిన టి. ప్రవీణ్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియ జేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేక మైన చికిత్స అందించ వలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 60,000/- రూపాయలు మంజూరు చేపించారు. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.30, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.7462/CMRF-LOC/2024, Dated:26-07-2024

To
The Director,
M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the Sri Srinivas Aadi , Hon'ble Vemulawada - Govt WHIP, dt.:26-07-2024

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Sri T.Praveen, S/o Rajellaiah, H.NO.3-81,MADDIMALLA,VEERLAPALLY, RAJANNA SIRICILLA, to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.60,000/-(Rupees Sixty Thousand Only).

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
Sri Srinivas Aadi ,
Hon'ble Vemulawada - Govt WHIP

Copy to:
Sri T.Praveen,
S/o Rajellaiah,
H.NO.3-81,MADDIMALLA,VEERLAPALLY, RAJANNA SIRICILLA,

## ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యా బోధన అందజేయాలి



**- జిల్లా కలెక్టర్ దందీప్ ఝా:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 30 , (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, తరగతి గదులను, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు కార్పోరేట్ ప్రమాణాల స్థాయిలో నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో అన్ని వసతులు, సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అని మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏ తరగతి గదిలో ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆరా తీశారు. కిచెన్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. తనిఖీలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పెన్షనర్ల, స్పెషల్ టీచర్ల జెఎసి ఆధ్వర్యంలో మౌన దీక్షకు బయలు దేరిన రిటైర్డ్ ఉపాధ్యాయులు



తంగళ్లపల్లి, జూలై 30, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం కేంద్రం నుండి స్పెషల్ టీచర్స్, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం పెన్షనర్ల, స్పెషల్ టీచర్ల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మౌన దీక్షను విజయవంతం చేయడానికి పెన్షనర్ల, స్పెషల్ టీచర్ల సిరిసిల్ల జేఏసీ ఆధ్వర్యంలో దాదాపు 25 మంది రిటైర్డ్ ఉపాధ్యాయులు సిరిసిల్ల నుండి బయలు దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒకే జీవో, ఒకే డీఎస్సీ ద్వారా ఎంపికై, 398/- రూపాయల వేతనంపై నియమింపబడి, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏపీకి బదిలీ చేయబడిన ప్రత్యేక ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షన్ బెనిఫిట్ కి ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం తెలంగాణలో నాటి ముఖ్య మంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి సమస్యను దాటవేశారని, కావున నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్పెషల్ టీచర్లకు జరిగిన అన్యాయాన్ని సరి చేసి, స్పెషల్ టీచర్లకు రెండు నేషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి పెన్షన్ కు కలపాలని, సిరిసిల్ల జెఎసి పక్షాన డిమాండ్ చేశారు. పెన్షనర్లకు బకాయి ఉన్న నాలుగు డిఏలను ప్రకటించి, వాయిదాలను నగదు రూపంలో చెల్లించాలని కోరారు. ఈహెచ్ఎస్ ద్వారా అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పెన్షనర్లకు నగదు రహిత చికిత్స వర్తింప జేయాలని, అలాగే అన్ని జిల్లాలలో రెండు వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు మూడు నెలల్లోనే చెల్లించే ఏర్పాటు చేయాలని, పెన్షనర్ల సమస్యను త్వరితగతిన పరిష్కరించడానికి డైరెక్టర్ స్థాయి అధికారిని నియమించాలని, ప్రత్యేకంగా పెన్షనర్స్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలని, కమ్యూటేషన్ విలువ తిరిగి చెల్లించే కాలన్ని తదితర సమస్యల పరిష్కార దిశగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా వి.మధుకర్ రావు, ఏ.రాజేశ్వరరావు, పి.వెంకటేశ్వర్లు, ఆనంద రెడ్డి, ఈ.దేవయ్య, శనిగరం అశోక్, బి.ఆనంద్, గాజుల ప్రతాప్, ఏ.హనుమంత రెడ్డి, కే.రమేష్, ఎండీ.రియాజుద్దీన్, ఎస్.రాధా కిషన్, ఎస్.రాజేశ్వరరావు, ఎస్.రామారావు, డి.రాజన్న, సిహెచ్.జనార్ధన్, ఎస్.రామారావు, టి.అంజయ్య, ఎస్.భాస్కర్, పి.గోవర్ధన్, ఎస్ భూమ్ రావు, బి.దేవరాజం తధితరులు పల్గొన్నారు.

## రాజన్న కు అగ్గిపెట్టె లో ఇమిడే చీర బహుమానం






వేములవాడ,జులై 30,(నిజం చెపుతాం)సిరిసిల్ల చేనేత కార్మికులు నల్ల విజయ్ కుమార్ కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.నల్ల విజయ్ కుమార్ అగ్గిపెట్టే లో ఇమిడే శాలువా మరియు చీరను తాను స్వయంగా నేసి శ్రీ రాజరాజేశ్వర స్వామి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి బహుకరించుటకు ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి కి అందజేశారు.ఆలయ అర్చకులు నేత కార్మికులు నల్ల విజయ్ కుమార్ దంపతులకు ఆశీర్వదించారు.వీరి వెంట ఈఓ సిసి ఎడ్ల శివ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు

**- 23 అడుగుల విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 30,( నిజం న్యూస్ ) ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. స్టేడియంలో 23 అడుగుల రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు మంగళవారం మాజీ ఏంపి వి.హనుమంత్ రావు ,రాష్ట్ర క్రీడా ప్రాధీకార సంస్థ ఛైర్మన్ శివసేనారెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఆగస్టు 20న ప్రియాంకగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టుగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ గౌడ్ ,లక్ష్మణ్ యాదవ్ ,శంబుల్లా శ్రీకాంత్ గౌడ్ ,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,యూసుఫ్ ,సుర్వి మురళి గౌడ్ ,ఛేన్రెడ్డి రఘుపతి రెడ్డి ,అది అవినాష్ ,లింగంపల్లి రామకృష్ణ , రఫీక్ ,గణేష్ నాయక్ ,కంది శ్రవణ్ రెడ్డి ,ఆకారపు అరుణ్ ,లూకాస్ ,జలీల్ పాశ ,బొట్టు రాజేష్ ,భాస్కర్ గంగపుత్ర ,గారేక సుధాకర్ , సందీప్ ,సతీష్ గౌడ్ , భాస్కర్ , ధర్మేందర్ నాయక్ , కోటి , బాబు , అలీమ్ ,అమర్ ,సత్యం రమేష్ నాయక్ ,పల్లె రమేష్ గౌడ్ ,రాజు, రాజు నాయక్ ,రాఘవేంద్ర ,వసు ,అలుగుపల్లి వెంకట్ రెడ్డి ,నాగేశ్వర్ రావు , సుధాకర్ ,బ్రహ్మ చారి ,సురేందర్ రెడ్డి , పూర్ణచందర్ రెడ్డి ,కేశవ్ రెడ్డి ,మధు బాబు ,శోభనబాబు ,శ్రీహరి చారి , బిక్షపతి చారి ,భాను పాల్గొన్నారు

## తెలంగాణ రైతులకు రెండో రుణమాఫీ నిధులు విడుదల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జులై 30,( నిజం న్యూస్)తెలంగాణలో రైతులకు రేవంత్ సర్కార్ ఇవాళ మరో గుడ్‌న్యూస్ చెప్పింది.రైతురుణమాఫీ రెండోవిడత మంగళవారం విడుదల చేసింది. రెండు విడత రుణ మాఫీలో భాగంగా లక్షన్నరలోపు ఉన్న వారికి రుణమాఫీ చేసింది.

**జిల్లాల వారీగా రుణమాఫీ పొందిన వారి వివరాలు చూస్తే..**

**నల్లగొండ జిల్లాలో 51వేల 515 రైతుల ఖాతాల్లో 514 కోట్లు జమ చేసింది సర్కార్.**

**నాగర్ కర్నూల్ జిల్లాలో 32వేల 406 రైతుల ఖాతాల్లో 312 కోట్లు,**

**సంగారెడ్డి జిల్లాలో 27వేల 249 రైతులకు 286 కోట్లు విడుదల చేసింది.**

**సిద్దిపేట జిల్లాలో 27వేల 875 రైతులకు 277 కోట్లు,**

**సూర్యాపేట జిల్లాలో 26వేల 437రైతులకు 250 కోట్లు కేటాయించింది.**

**ఖమ్మం జిల్లాలో 33వేల 942 రైతులకు 262 కోట్లు,**

**రంగారెడ్డి జిల్లాలో 24వేల ఏడుమంది రైతులకు 229 కోట్లు,**

**మెదక్ జిల్లాలో 22వేల 850మంది రైతులకు 216 విడుదల చేసింది తెలంగాణ సర్కార్.**

**ఇక వికారాబాద్ జిల్లాలో 23వేల 912మంది రైతులకు 240 కోట్లు రిలీజ్ చేసింది.**

**మహబూబ్‌నగర్ జిల్లాలో 22వేల 253మంది రైతులకు 219 కోట్లు,**

**నిజామాబాద్ జిల్లాలో 23వేల 769మంది రైతులకు 219 కోట్లు,**

**కరీంనగర్ జిల్లాలో 21వేల 785మంది రైతులకు 207 కోట్లు విడుదల చేసింది సర్కార్.**

**కామారెడ్డి జిల్లాలో 24వేల 816మంది రైతులకు 211 కోట్లు,**

**నిర్మల్ జిల్లాలో 18వేల 728మంది రైతులకు 196 కోట్లు,**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో 18వేల 127మంది రైతులకు 177 కోట్లు విడుదల చేశారు.**

**జగిత్యాల జిల్లాలో 17వేల 903మంది రైతులకు 169 కోట్లను రుణమాఫీ కింద రిలీజ్ చేసింది ప్రభుత్వం.**

## ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బదిలీ భోగ ప్రకాష్ హెల్త్ సూపర్వైజర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 30,( నిజం న్యూస్ )బోగా ప్రకాష్ ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో దాదాపు 11 సంవత్సరము లుగా హెల్త్ సూపర్వైజర్ గా పని చెసి నేడు బదిలీపై వెళ్ళి నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధులలో చేరడం జరిగిందీ. నా విధి నిర్వహణలో మీరు అధించిన సహాయ సహకారాలు మరువలేనిది. అందుకు ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. నా విధులు సక్రమంగా నిర్వహించటానికి తొట్పాటు అందించిన రాజకీయనాయకులకు , విలేకరులకు, ప్రజలకు, నా ఉప్పల్ ప్రాదమిక అరోగ్య కేంద్రం సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. మీ అందరి అభిమానము ఇలాగే అందించాలని . బోగా ప్రకాష్ హెల్త్ సూపర్వైజర్ అన్నారు,

## రామంతాపూర్ లో ఫలహారం బండి ఊరేగింపు కు హాజరైన ఎంపీఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 30,( నిజం న్యూస్ ) బోనాలను పురస్కరించుకొని రామంతాపూర్ యాదవ్ సంఘము ,రామంతాపూర్ రామ్ రెడ్డి నగర్ కిషోర్ ,మరియు సత్య నగర్ కృష్ణ అద్వర్యం లో ఫలహారం బండి ఊరేగింపు లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కార్యక్రమంలో తౌఫిక్ ,ఆకారపు అరుణ్ ,ఉపేందర్ రెడ్డి ,ఉదయ్ భాస్కర్ గంగపుత్ర ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,సతీష్ గౌడ్ ,షాగా శ్రీధర్ ,సత్తి రెడ్డి ,జంగయ్య ,భాస్కర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 20 వేల రూపాయల చెక్కును కంటి చూపు కోసం నవీన్ పూజలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 30,( నిజం న్యూస్)ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కి చెందిన నవీన్ పూజిత నేత్ర విద్యాలయ జూనియర్ కళాశాలలో చదువుతున్నారు. వారిద్దరికీ కంటి చూపు లేని కారణంగా విద్యార్థులకు కుషాయిగూడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 20 వేల రూపాయల చెక్కును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఏ ఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కుషాయిగూడ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రవి శంకర్ రాజు, కార్యదర్శి ఎం ఎస్ పి లై తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

**- ఎం. రాఘవేందర్ గౌడ్ భారతీయ జనతా పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు**



వనపర్తి బ్యూరో 30 జూలై (నిజం న్యూస్ ) : భారతీయ జనతా పార్టీ ఓ బి సి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం జిల్లా ఓ బి సి అధ్యక్షులు ఎం రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది .అదేవిధంగా ఎలక్షన్ కంటే ముందు కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రవేశపెట్టడం జరిగింది ఈ యొక్క బీసీ డిక్లరేషన్ లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని వారం రోజుల కిందట రాష్ట్రంలో అన్ని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నటువంటి తెలంగాణ ప్రభుత్వం కేవలం బీసీలకు 9600 కోట్ల బడ్జెట్ను మాత్రమే ప్రవేశపెట్టి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు బీసీ డిక్లరేషన్ లో ప్రతి సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తానని బీసీలను మోసం చేసింది అన్నారు అదేవిధంగా బీసీలు ఒక కులమైనటువంటి గొల్ల కురువలకు రెండో విడత గొర్ల పంపిణీ చేస్తానని వారి అకౌంట్లో నగదు బదులుగా రెండు లక్షల రూపాయలు కేటాయిస్తానని హామీ ఇచ్చి ఇంతవరకు ఆ ప్రకటన చేయలేదు అదేవిధంగా ముదిరాజు సోదరులకి చాప పిల్లల పంపిణీ కూడా చేయలేదన్నారు ఎంబీసీ కులాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయిస్తానని ఇంతవరకు కేటాయించలేదు బిసి మహాత్మ జ్యోతిరావు పూలే సబ్ ప్లాన్ కింద బీసీ సంక్షేమ శాఖల నిధిని సంవత్సరానికి 20వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెడతానని చెప్పి మొదటి బడ్జెట్లో తూర్పు మంత్రంగా 9600 రూపాయలను మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు బీసీ డిక్లరేషన్ లో మీరు ఇచ్చినటువంటి హామీలను గిట్ల నెరవేర్చకుంటే రాబోయే కాలంలో బీసీ కులాలకు కుల సంఘాలకి నాయకులకు విద్యార్థులకు పౌరులకు వివరించి మోసపూరిత వాగ్దానాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్తామని హెచ్చరించడం జరిగిందిఈ యొక్క కార్యక్రమానికి కార్యక్రమం అతిథులుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం గారు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అయినటువంటి రేవంత్ రెడ్డి గారు బీసీలకు స్థానిక సంస్థల్లో ఉన్నటువంటి రిజర్వేషన్ 43 శాతానికి పెంచుతానని చెప్పడం జరిగింది ఇప్పుడేమో స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి నిధులు రావడంలేదని స్థానిక సంస్థల ఎలక్షన్స్ ఎలాంటి బీసీల రిజర్వేషన్స్ పెంచకుండా వెళ్లాలని బీసీలను మోసం చేయాలని చూస్తుందని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వనపర్తి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో 90 కులాలకు పైగా ఉన్న బీసీలను తమ ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని అనేక రకాలైనటువంటి మోసపూరిత వాగ్దానాలు చేసి పబ్బం గడిచాక తన ముఖ్యమంత్రి సీటు దక్కించుకున్న తర్వాత బీసీలను తునాప్రాయంగా విస్మరించడం జరిగిందన్నారు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడు మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే చెల్లించాలని బీసీ విద్యార్థులు విద్యాపరంగా విదేశీ విద్యాపరంగా ఎదగడానికి మీరు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయకుండా ఉంటే రాబోయే కాలంలో విద్యార్థుల దగ్గరికి మీరు చేసిన మోసాలను తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తానని అన్నారు అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గౌని వేమారెడ్డి గారు కుమారస్వామి గారు చిత్తారి ప్రభాకర్ గారు పాల్గొని బీసీలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేసిందన్నారు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు గారు మాట్లాడుతూ బీసీల్లో ఉన్నటువంటి కులానికి ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి బీసీల యొక్క అభివృద్ధికి తోడ్పడతానని చెప్పి బీసీల యొక్క ఆత్మగౌరవమైనటువంటి బిసిభవనాలను నిర్మిస్తానని చెప్పి బీసీల యొక్క ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు జరపలేదని ఆయన అన్నారు అదేవిధంగా ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణగారుజిల్లా కార్యదర్శి ఆశన్న అదేవిధంగా బిజెపి మండల అధ్యక్షులు ఘనపురం మండల అధ్యక్షుడు బుచ్చిబాబు వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము పెబ్బేరు రూరల్ మండల అధ్యక్షుడు నారాయణ జిల్లా విద్యా సెల్ అధ్యక్షుడు నరసింహనాయుడు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వినోద్ సాగర్ సురేష్ గౌడ్ కిషోర్ యాదవ్ వెంకటరమణ ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ విజయ్ బిజెపి మదనాపూర్ జనరల్ సెక్రెటరీ శ్రీను కొన్నూరు మొగల్ అన్న రాజమౌళి ముదిరాజ్ కొత్తకోట రూలర్ మండల్ బిజెపి జనరల్ సెక్రెటరీ రవి మండల అధ్యక్షుడు వెంకటస్వామి పెబ్బేర్ రూరల్ మండలం ఎలక్షన్ మండల ఉపాధ్యక్షుడు దేవేందర్ నాయుడు బిజెపి యువ మోర్చా పట్టణ అధ్యక్షులు తిరుమలేష్ తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది


## ఎస్.పి రావుల.గిరిధర్ గారిని మర్యాదపూర్వకంగా కలసిన మాజీ మంత్రివర్యులు ఎస్ నిరంజన్ రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా జూలై 30 కొత్త ఎస్.పిగా బాధ్యతలు చేపట్టిన రావుల.గిరిధర్ గారికి గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు ప్రజాప్రతినిధులతో కలసి వారిని ఎస్.పి గారికి పరిచయం చేస్తూ మా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. లక్ష్మీపల్లి గ్రామములో ఇటీవల హత్యకు గురైన బి.ఆర్.ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి విషయములో శ్రద్ధతో విచారణ వేగవంతం చేసి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎస్.పి గారు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశామని త్వరలో నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

## అన్నీ వర్గాల అభివృద్ధి బీజేపీ లక్ష్యం

**- బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దడిగే భోజన్న**



నిర్మల్ బ్యూరో జులై 30(నిజం చెపుతాము ప్రతినిధి ) కాగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తూ కాలం వెల్లదీస్తుందని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దడిగే భోజన్న అన్నారు మంగళవారం రోజున పార్టీ అధిష్టానం పిలుపుమేరకు బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని తెలుపుతూ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిసిసి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ హోదాలో కామారెడ్డి సభలో బిసి డిక్లరేషన్ చేస్తానని చెప్పడం బీసీలకు 23 ఉన్న శాతాన్ని 42 శాతానికి పెంచి బీసీలను ఆదుకుంటానని హామీ ఇచ్చిన మాటలను అమలు చేయాలనీ ఆయన అన్నారు గొల్ల కుర్మలకు గొర్ల పంపిణి తొ పాటు దళిత బంధు,బీసీ బందును యధావిధిగా కొనసాగించాలని పేదలకు డబుల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలని రైతు( బందు ) భరోసా నిధులను వెంటనే విడుదల చేసిఆధుకోవాలని అయన డిమాండ్ చేశారు రుణమాఫీ నిధులు మూడు సంవత్సరాలు వడ్డీ చెల్లించని రైతులకు రుణమాఫీ వర్తించదని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు అందరికీ ఒకేలాగా రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రేషన్ కార్డు ప్రామాణికం కాదని పట్ట పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేషన్ కార్డు ప్రకారం ఇవ్వడం రైతులకు మోసం చేయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో వెళ్లాల్సిందిగా ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో పార్టీ జనరల్ సెక్రెటరీ మెడిసిన్ రాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోస్లే బాజీరావు పటేల్, రావుల పోశెట్టి, ఓబిసి మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ నరేందర్ చారి, స్వచ్ఛభారత్ జిల్లా అధ్యక్షులు కే రమేష్, పవన్,కార్యకర్తలు పాల్గొన్నారు

## గుజ్జపు మచ్చేందర్ ను సన్మానించినా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూలై 30(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలంలో ర్యాకాల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల అదనపు తరగతి గదులు మరియు సైన్స్ ల్యాబ్ గదులలో కొందరు ఆకతాయిలు మద్యం తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తూ పాఠశాల తరగతి గదులను చెత్తాచెదారంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా తయారుచేసిన దుస్థితిని గ్రామ విద్యావంతులు నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు గుజ్జపు మచ్చేందర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఛైర్మన్ గుజ్జపు మచ్చేందర్ గారి దృష్టికి తీసుకురాగా వారు నేడు అక్కడ పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి తరగతి గదులను శుభ్రం చేయించారు అనంతరం గ్రామ కూడలి నుండి పాఠశాల వరకు గల రోడ్డు ఘతుకులతో ఉండగా రోడ్డు మరపతులు చేయించినారు. అదేవిధంగా ఉపయోగానికి నోచుకోలేకున్నా పాఠశాల గ్రౌండును జెసిబి తో చదును చేయించి విద్యార్థులకు ఆడుకునే సౌలభ్యని చేకూర్చిన వారు వారి పాఠశాలకు విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం పలికిన విద్యార్థిని విద్యార్థులు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మచ్చేందర్ గారు మాట్లాడుతూ మంచి లక్ష్యాలను పెట్టుకుని ఎదగాలని అన్నారు. తదుపరి విద్యార్థిని విద్యార్థులతో ముచ్చరించినారు. అనంతరం మచ్చేందర్ గారిని సన్మానించి పాఠశాలఉపాధ్యాయులు,విద్యార్థులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ బాషిత్,నారాయణఖేడ్ మండల తాజా మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,నాగల్గిద్ద మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,మాజీ సర్పంచ్ అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతసాగర్ ఖాజామియ,మాజీ విద్య కమిటీ ఛైర్మెన్ జ్ఞానేశ్వర్, పిజిహెచ్ఎం గోపాల్ ,బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సాయ గౌడ్, పండరి, విట్టల్, నర్సింలు,సాయిలు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జిహెచ్ఎంసి పరిధిలో ఇంటింటి సర్వే




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూలై 30, (నిజం న్యూస్ ) జిహెచ్ఎంసి పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లపై జీహెచ్ఎంసీ నేటి నుంచి ఇంటింటి సర్వే చేయబోతుంది. ఇటీవల జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ద్వారా సర్వేను మొదలుపెట్టిన బల్దియా రెవెన్యూ విభాగం, మంగళవారం నుంచి ఇంటింటికి వెళ్లి భవన నిర్మాణ అనుమతులతో పాటు ఆస్తి పన్ను రశీదులను పరిశీలించనుంది. ఆస్తి పన్ను చెల్లింపుల్లో లోపాలను గుర్తించేందుకు ఈ సర్వే చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ తెలిపింది. ముఖ్యంగా మౌలిక వసతులను పెంచేందుకు అభివృద్ధిలో ఎలాంటి లోటుపాట్లు ఉన్నాయని విషయాలను పరిగణించేందుకు 25 లక్షల ప్రాపర్టీస్ ఉన్నట్లుగా బల్దియాలో జిహెచ్ఎంసి గుర్తించింది, ఈ సర్వేలో రెండు రకాలుగా సర్వే చేస్తామని ఉప్పల్ డి సిఆంజనేయులు అన్నారు, ముఖ్యంగా ప్రతి ఇంటి యజమాని ఇంటింటికి సర్వే చేస్తూ అన్ని రకాల టాక్సను ప్రాపర్టీ టాక్స్ లను కడుతున్నట్టుగా చూసుకొని వారి ఏరియాలో మౌలిక వసతులు ఎలా ఉన్నాయి? అభివృద్ధి ఎలా ఉంది ఇలాంటి విషయాలను కూడా పరిగణలోకి తీసుకుంటారని అన్నారు

## పంచాయతీ రాజ్ అభియాన్ అధ్యక్షుల సమావేశం



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం జూలై 30 (నిజం చెపుతాం న్యూస్ )హైదరాబాద్ గాంధీభవన్లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ అభియాన్ జిల్లా అధ్యక్షుల సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గిరెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు స్థానిక సంస్థల ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చించినట్లు ఆయన తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని తీర్మానం చేయడం జరిగిందని తెలియజేశారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం మరియు జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు

## రోడ్లపై చెత్త వేస్తే ఫైన్ వేస్తాం: ఏ ఏం హెచ్ వో ఎజాజ్ కాసిం




గండిపేట్, జూలై 30 (నిజం చెపుతాం): రోడ్లపై చెత్త వేస్తే ఫైన్ వేసేందుకు వెనుకాడమని జిహెచ్ఎంసి సర్కిల్ 12 ఏఎంహెచ్ఓ ఏజాజ్ ఖాసీం తెలిపారు. రెడ్ హిల్స్ లోని ఎన్ ఎంజె ఆస్పత్రి ముందు గత కొన్ని రోజులుగా చెత్త వేస్తున్నారని తెలిపారు. అక్కడ పేరుకుపోయిన చెత్తను జిహెచ్ఎంసి సిబ్బంది పూర్తిగా తొలగించి క్లీన్ చేశారు. ఇంటి వద్దకు వచ్చిన స్వచ్ఛ ఆటోలోనే చెత్తను వేయాలని ఆయన ప్రజలను కోరారు. రాత్రి సమయంలో రోడ్డుపై చెత్త వేస్తున్నారని, వర్షం పడితే కాలనీలలో, బస్తీలలో ఈగలు, దోమలు కూడా అభివృద్ధి చెందుతాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలిపారు. ఇంటి వద్దకు స్వచ్ఛ ఆటోలు రాణి పక్షంలో తమకు ఫిర్యాదు చేయవచ్చని వారు తెలిపారు.

## జానంపేట లో బాటసారుల పై కుక్కల దాడీ



పినపాక జులై 30(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేటలో బాట సారులపై కుక్కల దాడిఈ కుక్కల దాడి లో ఒక వ్యక్తి కి స్వల్ప గాయాలు అవగా ఆ వ్యక్తి ని ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం గా పినపాక ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించారు ఈ మధ్య కాలం లో కుక్కల బెడద బాగా ఉంది రోడ్డు పైన వీధిలో తమ పనుల కొరకు వచ్చి పోయే వ్యక్తులపై కుక్కలు దాడిచేసిప్రజలనుభయబ్రాంతులకుగురిసేస్తున్నాయి కావున గ్రామ పంచాయితీ అధికారులు తగు చర్యలు తీసుకొని కుక్కల బెడదనుండిప్రజలనుకాపాడవలసినదిగా జనంపేట గ్రామ ప్రజలుఅధికారులనుకోరుకుంటూ న్నారు

## ఏఐటియుసి మండల నూతన కమిటీ ఎన్నిక





జూలై 30(నిజం చెపుతాం న్యూస్): వైరా భద్రాద్రి కొత్తగూడెంవైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడుఏఐటీయూసీ జూలూరుపాడు మండల నూతన కమిటీఎన్నిక మండల అధ్యక్షులుగా గార్ల పాటి,శివ కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి గా ఎస్.కె చాందుపాషా ఏఐటీయూసీ జూలూరుపాడు 6వ మండల మహాసభ లో నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా పెద్ద హరిజనవాడ గ్రామానికి చెందిన గార్లపాటి శివకృష్ణను మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నారు మండల ప్రధాన కార్యదర్శిగా వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఎస్.కె చాందుపాషాను ఎన్నుకున్నారు గౌరవాధ్యక్షులుగా గుడిమెట్ల సీతయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ గా వల్లమల్ల సామేలు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పత్తిపాటి మహేష్, ఉపాధ్యక్షులుగా సిలివేరి నరసింహారావు,ఎస్కె కరీముల్లా,కొట్టే శ్రీనివాసరావు, సట్టు రామారావు నిమ్మటూరి లక్ష్మయ్య,సహాయ కార్యదర్శులుగా భూక్య లలిత కత్తి గోపి,ముదిగొండ లక్ష్మి మల్కం వీరభద్రం,ఊడల శ్రీనివాసరావు,కోశాధికారిగా బానోత్ పార్వతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,16 మంది ఆఫీస్ బేరర్స్ గా 44 మందిని కౌన్సిల్ సభ్యుల గా ఎన్నుకున్నారు . నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష కార్యదర్శులు గార్లపాటి శివకృష్ణ,ఎస్.కె చందు పాషా లు మాట్లాడుతూ,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్ద ఎత్తున కార్మిక ఉద్యమాలను నిర్వహిస్తామని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు కార్మికులుకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మాపై బాధ్యతలు అప్పగించిన జిల్లా ఏఐటీయూసీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోటి రూపాయల తో నిర్మించిన గ్రంథాలయం నిరుపయోగం

**- ఉపయోగంలోకి తీసుకురావాలి**

**- సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి.. దుర్గ్యాల సుధాకర్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జులై 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కోటి రూపాయల వ్యయంతో ముత్యాలమ్మ నగర్ ప్రభుత్వ గవర్నమెంటు ఐటిఐలోలో నిర్మించినటువంటి కోటి రూపాయల వ్యయంతో గ్రంథాలయాన్ని నిర్మాణం చేపట్టి పూర్తయి సంవత్సరం కావస్తున్న నేటికీ గ్రంథాలయం తెరవబడ లేదని. నిరుపయోగంగా ఉందని దీనిని వెంటనే ఉపయోగం లోకి తీసుకురావాలని, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా దీనిని మార్చాలని. సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రంథాలయ నిర్మాణాన్ని వారు సందర్శించి నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... విద్యార్థులకు , నిరుద్యోగ యువతకు, పోటీ పరీక్షల్లో పాల్గొనే వారికి అనువుగా ఉండేటటువంటి ప్రదేశంలో గ్రంథాలయాన్ని నిర్మించాలని, విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం కోటి రూపాయలను వెచ్చించి గ్రంథాలయాన్ని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణం పూర్తయి సంవత్సరం కావస్తున్న నేటికీ గ్రంథాలయంలో పుస్తకాలు లేవు గ్రంథాలయం సంబంధించిన మెటీరియల్ లేదు .గ్రంథాలయాన్ని కూడా ఎవరూ ప్రారంభించలేదు. ప్రభుత్వ ధనం కోటి రూపాయలు వెచ్చించి నిర్మించినటువంటి గ్రంథాలయం నిరుపయోగంగా వుంది. విద్యార్థులకు, అటు ప్రజలకు, యువకులకు అందుబాటులో లేదు. కోటి రూపాయలు వెచ్చించి కట్టినటువంటి ఈ బిల్డింగ్ లోని ఉపయోగంలోకి తీసుకురావాలని, దీనికోసం సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ , స్థానిక ఎమ్మెల్యే ,ప్రజా ప్రతినిధులు దీనిపై దృష్టి సారించి ఇప్పటికైనా గ్రంథాలయాల్లో మెటీరియల్ ఏర్పాటు చేసి అందుబాటులో ఉపయోగంలోకి,,, (తీసుకురావాలని), లేదా దేనికైనా ప్రభుత్వ కార్యక్రమానికి ఉపయోగించాలని వారు డిమాండ్ చేశారు.

## నేత్ర దానం చేసిన భద్రాచలం వాస్తవ్యులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సాంబశివరావు జులై 30 (నిజం చెబుతాం న్యూస్) భద్రాచలం తను మరణించినప్పటికీ మరో ఇద్దరికి వెలుగునివ్వాలని తన రెండు కన్నులను నేత్ర దానం చేసారుభద్రాచలం కు చెందిన కొణిజర్ల వెంకట నాగేశ్వర రావు. (48)భద్రాచలం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అగర్వాల్ ఐ బ్యాంక్ ద్వారా ఎవరైనా మృతి చెందితే 8 గంటల లోపువారి కుటుంబ సభ్యుల అంగీకారంతో అక్కడే నేత్రాలను తీసుకొని అందత్వంతో ఉన్న ఇద్దరికి కంటి చూపును కల్పిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కు చెందిన కొణిజర్ల వెంకట నాగేశ్వర రావు నిన్న అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో నేత్రాలను తీసుకున్నారు. అవి ఇంకొక ఇద్దరు కన్నులు లేని వారి జీవితంలో వెలుగులు నింపడానికి ఉపయోగించనున్నట్లు తెలిపారు.

## పోడు భూముల సమస్య పరిష్కరించాలని.. కలెక్టర్ పివో కు వినతి పత్రం

**- న్యూడెమోక్రసీనేత..ఆవునూరి మధు..**



చర్లజూలై 30 (నిజం న్యూస్ )చర్ల మండలం కలివేరు, దుమ్ముగూడెం గౌరారం పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పిఓ ఆర్డీవో. లకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వినతిపత్రం మంగళవారం అందజేశారు .అనంతరం ప్రజలను ఉద్దేశించి లి అవునూరీ మధు మాట్లాడుతూ కలివేరు గౌరారం ప్రజలు గత దశాబ్దా కాలంగా పోడు సాగు చేసుకుని జీవిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఫారెస్ట్ అధికారులు వచ్చి ఈ భూమి ఫారెస్ట్ దే అని దీంట్లో మొక్కలు నాటుతామని గత మూడు నెలలుగా బెదిరిస్తున్నారు. అనేకసార్లు పిఓకి రేంజర్ కి వినతిపత్రంలు ఇచ్చామని తెలిపారు .పిఓ గారు గతంలో చర్ల రేంజర్ కు సమస్యను పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందని 2005 ముందు కొట్టుకున్న భూములకు పట్టాలు ఇవ్వాలని పిసా యాక్ట్ ప్రకారం గ్రామ తీర్మానాలు ఉంటే మీరు అని నిరూపించగలుగుతారా, కెపాసి తీర్మానాలను బయట పెట్టాలని వారన్నారు. ప్రజలు 20,30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటుంటే ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు బెదిరింపులు ఏంటని వారు ప్రశ్నించారు.తక్షణమే మీ సమస్యను పరిష్కరించే దశలో అధికారులు చొరవ చూపాలని సాగు చేసుకుంటున్న భూముల జోలికి రాకుండా చూడాలని కోరారు. మళ్లీ ఫారెస్ట్ రేంజర్ ఆధ్వర్యంలో మొక్కలేస్తామని బెదిరిస్తూనే ఉన్నా రని తెలిపారు .దుమ్ముగూడెం మండలం గౌరారం పంచాయతీలోని ప్రజలు పోడు గొట్టుకొని పట్టా భూములు ఉన్నా ఫారెస్ట్ అధికారులు ప్రజల్ని భయ ప్రాంతులను చేసి మొక్కలు వేశారు ప్రజలు వాటిని తీసివేశారు దీనితో హైకోర్టును ఆశ్రయించగా విచారణకు కోరడంతో కలెక్టర్,పి ఓ,ఆర్డిఓ వచ్చారని అధికార బృందాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బృందం ప్రజలు అధికారులను కలవడం జరిగిందని తెలిపారు . పరిశీలన చేసి ఈ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శులు సతీష్ నాయకులు బుర్ర సమ్మక్క ఈరప సమ్మక్క లక్ష్మి ఆదిలక్ష్మి సీతక్క చర్ల దుమ్ముగూడెం మండలాల పోడు భూముల ప్రజలు నాయకులు నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు

## మనస్తాపంతో వృద్ధ దంపతులు ఆత్మహత్య

**- కుటుంబ కలహాలే కారణం అని ఆరోపిస్తున్న గ్రామస్తులు**

**- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న మణుగూరు ఎస్ఐ రంజిత్ కుమార్**

**- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జులై 30 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు.** గ్రామంలో వృద్ధ దంపతులు కాసరాబాద చంద్రయ్య (80)భార్య సరోజిని (75) కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు. వివరాలు పగిడేరు గ్రామపంచాయతీకి చెందిన కాసరబా ద చంద్రయ్య, అతని భార్య సరోజినీ కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై కాసర బాధ చంద్రయ్య తన భార్య సరోజిని బావిలోకి తోసేసి తాను మామిడి చెట్టుకు ఉరివేసుకొని మరణించాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు స్థానిక ఎస్సై రంజిత్ కుమార్ కు ఫిర్యాదు చేయగా ఎస్సై తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని బావిలో విగతాజీవిగా పడి ఉన్న సరోజినీ ని పైకి తీసి అలాగే ఉరికి వేలాడుతున్న కాసర బాధ చంద్రయ్య ఇద్దరినీ బయటికి తీసి పంచ నామ నిర్వహించి పోస్ట్ మార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గ్రామంలో వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకోవడంతో చుట్టుపక్క గ్రామాల ప్రజలు తండోపతండాలుగా గ్రామానికి చేరుకొని బోరున విలపిస్తున్న దృశ్యం ప్రతి ఒక్కరిని కలచివేసింది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పగిడేరు గ్రామపంచాయతీ గొల్ల కొత్తూరు గ్రామంలో కాసర బాధ చంద్రయ్య, సరోజిని ఆత్మహత్య చేసుకొని మరణించిన విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పార్తివదేహాలను సందర్శించి పూలదండలతో నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మణుగూరు సొసైటీ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు టిఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టం రాంబాబు కుంట లక్ష్మణ్ ముద్దంగుల కృష్ణ అక్కి నరసింహారావు పప్పుల ప్రసాద్ రావుల చంద్రయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

## ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా జీవి విఎస్ ఆర్కే చారి



భద్రాచలం (నిజం చెబుతాం న్యూస్) జులై30 ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఇంపాక్ట్ ఫౌండర్ మాస్టర్ మోటివేటర్ గంప నాగేశ్వరరావు స్థాపించిన ఇంపాక్ట్ ఫౌండేషన్ వారు ఇంటికో స్పీకర్ ఊరికో ట్రైనర్ అనే లక్ష్యంతో నిర్వహించిన ట్రైన్ ద ట్రైనర్స్ శిక్షణ శిబిరంలో భద్రాచలం కు చెందిన ఎల్ఐసి ఏజెంట్ జీవివి ఎస్ ఆర్ కె చారి 30 రోజులఆన్ లైన్ లో రెండు రోజులు సికింద్రాబాద్ మినర్వా గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన ఆఫ్ లైన్ సెషన్స్ లోనూ పాల్గొని ట్రైనింగ్ పొంది ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా సర్టిఫికెట్ పొంది ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైలర్ గా అర్హత పొందారు. ఈ సందర్భంగా జీవి ఆర్ కె చారి మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్నుఈ ప్రముఖ నటులు,మరియు లైఫ్ కోచ్ పర్సనాలిటీ డెవలప్మెంట్ కార్పొరేట్ డెవలప్మెంట్ ట్రైనర్ కె వి ప్రదీప్ ,మాస్టర్ మోటివేటర్ నాగేశ్వరరావు లా చేతుల మీదుగా అందుకోవడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం బంధం టీం సుధీర్ బంధం ఆధ్వర్యంలో ఇన్చార్జి త్రినాథ్ అద్భుతంగా ఈ 30 రోజుల ఆన్లైన్ లో ట్రైనింగ్స్ నిర్వహించారు ఇందులో ట్రైనర్స్ గా మమ్మల్ని మలిచిన విధానం అద్భుతం అద్వితీయం అని కొనియాడారు. అలాగే రెండు రోజుల ఆఫ్లైన్ సెషన్ లో కూడా ఈ 30 రోజుల్లో మాకు ఇచ్చిన ఆయుధాల్ని (సబ్జెక్టు)ఎలా వాడాలో కులం కుషాంగ వివరించడం జరిగిందని అన్నారు. ఈ ట్రైనింగ్ వలన వ్యక్తిగతంగా మనం సామాజికంగా కూడా అభివృద్ధి చెందవచ్చని అభిప్రాయపడ్డారు. అలాగే అవసరమైన వారికి ట్రైనింగ్ కూడా ఇవ్వచ్చు మోటివేషనల్ స్పీకర్ గా మారొచ్చు పబ్లిక్ స్పీకర్ గా మారొచ్చు లైఫ్ కోచ్ గా మారొచ్చు ఇలా ఎన్నో అవకాశాలు ఈ ట్రైనింగ్ ద్వారా పొందగలిగామని స్పష్టం చేశారు. నేను ట్రైనర్ గా మారడానికి అవకాశం కల్పించిన గంప నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు అభివందనాలు తెలియజేస్తున్నాను అలాగే అత్యద్భుతంగా మమ్మల్ని తీర్చిదిద్దిన బంధం టీం సుధీర్ కి త్రినాథ్ కి మరియు ఈ 32 రోజులు కోఆర్డినేటర్స్ గా, మెంటార్స్ గా కో మెంటర్స్ గ వ్యవహరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు.అంతేకాకుండా ఇంపాక్ట్ ఫౌండేషన్ వారు గత 25 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల్లో మెగా ఇంపాక్ట్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారని అందులో భాగంగా ఆగస్టు నెలఒకటి రెండు మూడో తేదీల్లో హైదరాబాదులోని హరిహర కళాభవంలో మెగా ఇంపాక్ట్ నిర్వహిస్తున్న మోటివేషన్ క్లాసులో రకరకాల స్కిల్స్ నేర్పిస్తారని తెలియజేశారు. ఇప్పుడున్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్లాలనుకుంటున్న ప్రతి ఒక్కరూ హాజరు కావచ్చని కోరారు. ఈ మూడు రోజులు నిర్వహించే మెగా ఇంపాక్ట్ కార్యక్రమంలో ఎందరో మోటివేటర్స్ ఇన్స్పిరేషనల్ స్పీకర్స్ అనుభవిజ్ఞులు తమ తమ అనుభవాలను సమాజంలో ఉన్నత స్థితికి చేరాలనుకునే ప్రతి ఒక్కరికి తెలియజేస్తారని అన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు ఈ మెగా కార్యక్రమంలో పాల్గొని మీలో ఉన్న స్కిల్స్ ని డెవలప్ చేసుకుని అభివృద్ధి చెందాలని జీవి ఆర్కే చారి కోరారు.

## ఉచిత దుణుఖిలు పంపిణీ



కల్లూరు జూలై 30( నిజం న్యూస్) కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ అవరణములో జె ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత బట్టలను కల్లూరు ఎసిపి రఘు ట్రస్ట్ అధినేత జాస్తి శ్రీనివాసరావు లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కల్లూరు ఏసిపి రఘు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులకు, నిరుపేద మహిళలకు ఉచిత బట్టలు పంపిణీ చేయడం గొప్ప విషయమని,కన్న తల్లిదండ్రులను మర్చిపోకుండా వారి జ్ఞాపకార్థంగా గత ఎనిమిది సంవత్సరాల నుండి విశాల హృదయం కలిగి ఇలాంటి కార్యక్రమంలు చేయడం శ్రీనివాసరావును అభినందించారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో ట్రస్ట్ అధినేత శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షేక్ షాకీర్ ,కార్యదర్శి నాగేశ్వరావు, రిటైర్డ్ ఎంఈఓ రంగారావు, బానోత్ చిట్టిబాబు పలువురు పాల్గొన్నారు

## పునరావాస కేంద్రాలలో భోజన వసతి గురించి అడిగి తెలుసుకున్న భద్రాచలంమండల కాంగ్రెస్ మహిళ నాయకురాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సాంబశివరావు జులై 30 ( నిజం చెబుతాం న్యూస్)భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు చర్లరోడ్.నన్నపనేని స్కూల్ నందు పునరావస కేంద్రాన్ని పర్యవేక్షించిన భద్రాచలం మండల కాంగ్రెస్ మహిళ నాయకురాలు.భోజనం వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. పునరావాస నిర్వస్థితులకు మాట్లాడి స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల మహిళ నాయకురాలు పిట్టల లక్ష్మీకాంతం, కేతినేని లలిత, మానే కమల, ఓగ్గే అనురాధ, దుర్గ తదితరులు పాల్గొన్నారు..

## ఆకస్మిక గుండె పోటుతో ఆదివాసి నాయకుడుపూసం అర్జునరావుమృతి

**- ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన ఆదివాసీ తెగల సమన్వయకర్త కన్నా రాజు సోయం.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సాంబశివరావు:జూలై 30 (నిజం చెబుతాం న్యూస్) భద్రాచలం ఆదివాసి కాలానికి చెందిన యువ నాయకుడు పూసం అర్జున్ రావు ఆకస్మిక మరణం తీరని లోటని నిరుపేద కుటుంబంలో జన్మించిన అర్జునరావుప్రైవేటు ఎలక్ట్రిషియన్ గాపని చేస్తూ కుటుంబ బరువు భాద్యతలు మొస్తున్నాడు ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు ఒక అబ్బాయి ఇంటర్ మీడియట్ రెండవ ఒక అమ్మాయి పదవ తరగతి లిటిల్ఫ్లవర్స్ స్కూల్లో చదువుతున్నారు.ఒక వైపు కుటుంబ భాద్యతలు నిర్వహిస్తూనే మరో వైపు ఆదివాసి ఉద్యమాలలో చురుకుగా భార్య వసుందర తో కలిసి పాల్గొంటూ అనేక రకాల కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఎప్పుడు ఎటువంటి కార్యక్రమం ఉన్న అక్కడికి చేరుకొని నేను సైతం నా జాతి అస్తిత్వం కోసం అంటూ హాజరు అయ్యేవాడు అని.మంగళ వారం తెల్ల వారు జామున తీవ్రమైన ఛాతీ నొప్పితో ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్ళనప్పటికి అప్పటికే కొన ఊపిరితో ఉన్న అర్జున్ రావు మృతి చెందారు.ఆయన మృతి అత్యంత బాధాకరం అని గత నెలలో ఎక్కడో ఆక్సిడెంట్ జరిగినప్పటికి వారిని భద్రాచలం హాస్పిటల్ కి చేర్చి దగ్గరుండి వారికి సేవలు అందించారు.ఈ విధంగా అర్జున్ రావు అనేక రకాల కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ఉండేవారు అని వారి మరణం తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను .నితెలియచేసారు.ఈకార్యక్రమంలో ఆదివాసి తెగల నాయకులు బంధు మిత్రుల పాల్గొనీ సంతాపం తెలియచేసారు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## అశ్వాపురం మండలం, సీతారాంపురం గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి సమస్యలతో కూడిన వినతి పత్రం



**- సిపిఐ మండలం కార్యవర్గ సభ్యులు, అక్కినపల్లి నాగేంద్రబాబు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జులై 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం,సీతారాంపురం గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంధ్యకి, సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసి,, ఈ సందర్భంగా సిపిఐ అశ్వాపురం మండల కార్యవర్గ సభ్యులు, అక్కినపల్లి నాగేంద్రబాబు మాట్లాడుతూ,వర్షాకాలం ప్రారంభమై చెరువులు ,కాలువలు పొంగిపొర్లుతున్నాయని ,గ్రామాల్లో రోడ్ల వెంట ,ఇండ్ల వెంట ,పాములు తేళ్లు సంచరిస్తున్నాయని, గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రధానంగా, సీతారాంపురం మెయిన్ రోడ్డు దగ్గర నుంచి ఆనందపురం వెళ్లే దారిలో వీధిలైట్లు లేక రైతులు గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు,అలాగే ఖాళీగా ఉన్న స్థలాలలో వర్షపు నీరు చేరడం,సైడ్ కాలువ లేకపోవడం వల్ల ఇళ్లల్లో నుంచి వచ్చే నీరు నిలిచిపోవడం చెత్త చదరం వల్ల దోమల స్వైర విహారం చేస్తున్నాయి వెంటనే బ్లీచింగ్ చల్లించాలని, పారిశుద్ధ పనులు చేపట్టాలన్నారు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో కాలువలు శుభ్రం చేయాలని ,పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని,పెద్ద వర్షం వస్తే కాలువలు శుభ్రం లేకపోవడంతో రోడ్లపై నీరు చేరుతుందని, కావున కాలువలను శుభ్రపరచాలని విజ్ఞప్తి చేశారు,కొత్తనీరు చేరడం వలన బావుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, క్లోరినేషన్ చేయాలని వారు కోరారు, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ సెక్రెటరీ సంధ్య కి అందజేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు,చంద్రగిరి బోస్,దిలీప్ రెడ్డి,సిపిఐ నాయకులు చింతల నరేష్, లక్ష్మణ్, రాము, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

## ఇల్లందు సబ్ జైలును సందర్శించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



ఇల్లందు జూలై 30 (నిజం న్యూస్) ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ఇల్లందు సబ్ జైలును సందర్శించినారు అనంతరం పలు రికార్డులు తనిఖీ చేసినారు ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు ఖైదీలు వర్షాకాలంలో వ్యాధుల బారిన పడకుండా పరిశుభ్రత పాటించాలని ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తాము అని సందర్భంగా వారు తెలిపినారు ఈ యొక్క కార్యక్రమంలో జడ్జి గారితో పాటు సబ్ జైల్ సూపర్డెంట్ ఎన్ చంద్రశేఖర్ హెడ్ వార్డెన్ సిహెచ్ భుజరంగ రాజు సబ్ జైల్ సిబ్బంది కె శ్రీనివాస్ లీగల్ ఎయిడ్ న్యాయవాదులు కే ఉమామహేశ్వరరావు కీర్తి కార్తీక్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా ఫలహారం బండ్ల ఊరేగింపు... రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, 30 జులై ( నిజాం చెపుతాం ):- శేరిలింగంపల్లి డివిజన్ లో బోనాల పండుగను పురస్కరించుకొని ఫలహారం బండ్ల ఊరేగింపు ఏర్పాటుచేశారు. తారానగర్ శ్రీశ్రీశ్రీ తుల్జ భవాని అమ్మవారి ఆలయం నుండి మరియు నెహ్రూ నగర్ నుండి మరియు పలు బస్తీ లలో ఏర్పాటు చేసిన ఫలహారం బండ్ల ఊరేగింపునకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తీన్మార్ స్టెప్పులు వేసి అందరిలో ఉత్సాహం నింపారు. పోతురాజుల విన్యాసాలు, డప్పుల దరువులు, యువత కేరింతల నడుమ ఫలహార బండ్ల ఊరేగింపు కనువిందుగా సాగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్రపంచంలోని నలుమూలలా బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. ప్రతి ఒక్కరికి, భక్తిశ్రద్ధలతో అమ్మ వారిని కొలుస్తున్నందుకు ప్రతి ఒక్కరికి అమ్మవారి దయ ఎల్ల వేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కవిత గోపాల కృష్ణ, సీనియర్ నాయకులు రాంచందర్, యాదా గౌడ్, రామ చారీ, రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, దేవులపల్లి శ్రీకాంత్, రవి, బీమన్ శ్రీను, వెంకటేష్, బాలాజీ, పాండు ముదిరాజ్, సంతోష్, మహేందర్ సింగ్, ప్రదీప్, భీమ్ సింగ్, శ్రీపాల్, అంబు, రఘు, జ్ఞానేశ్, తుకారాం నిర్వాహకులు నరేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల కేటాయింపు పట్ల హర్ష వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు



మాడ్గుల జులై 30 (నిజం చెవుతాం)కల్వకుర్తి నియోజవర్గంలోని వెల్దండ మండలంలో కొట్రా గేట్ చౌరస్తా వద్ద ఆదివారం స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాడ్గుల మండల కేంద్రానికి ఏడు కోట్ల 75 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి, మండలంలోని వివిధ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు 10 కోట్ల రూపాయలు కేటాయించడం పట్ల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, ఇండియన్ గ్యాస్ ఎండి శ్రావణ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డి,ఆలంపల్లి సురేష్ లు హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం మాడ్గుల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు గత ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురైన మాడ్గుల మండలాన్ని అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి,అందుకు సహకరించిన టీపీసీసీ కార్యదర్శి సూదిని రామ్ రెడ్డికి, అభ్యుదయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మా రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికులను అరెస్టు చేయడం అన్యాయం

**- రంగారెడ్డి జిల్లా ఏఐటీయుసి కార్యదర్శి సూదిని రంగారెడ్డి..**




మాడ్గుల జులై 30 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం అన్యాయమని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి సూదిని రంగారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పంచాయతీ కార్మికులకు సంబంధించిన ఎలాంటి సభలు,సమావేశాలు,ధర్నాలు లేనప్పటికీ పారిశుద్ధ కార్మికులను మంగళవారం పోలీస్ స్టేషన్ కు తరలించడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అరెస్ట్ అయిన వారిలో మండల కేంద్రానికి చెందిన పారిశుద్ధ కార్మికులు,ఇర్విన్ గ్రామపంచాయతీకి చెందిన పారిశుద్ధ కార్మికులు ఉన్నారు.

## పేదలకు వరం ఉచిత వైద్య శిబిరాలు




**- మాజీ సర్పంచ్ అనిత రవి నాయక్.**

మహేశ్వరం, జూలై 30 నిజం, న్యూస్ ప్రతినిధి:ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో వరమని నాగారం మాజీ సర్పంచ్ అనిత రవి నాయక్ అన్నారు. మంగళవారం అవేర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అవేర్ సంస్థ ఫౌండర్ ట్రస్టు చైర్మన్ మాధవన్ జీ ఆధ్వర్యంలో ఆయన చేస్తున్న సేవలు మహేశ్వరం మండలం తో పాటు ఇతర ప్రాంతాలలో కూడా ఎన్నో సేవా, స్వచ్ఛంద కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అవేర్ సంస్థ నిర్వహిస్తున్నటువంటి ఉచిత వైద్య శిబిరాలు అతి తక్కువ ధరతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. మన ప్రాంతానికి అతి చేరువలో ఉన్న అవేర్ సంస్థ ద్వారా పేదలు మెరుగైన వైద్యాన్ని అందుకునే సదుపాయం ఉన్నదని ఆమె తెలిపారు. గ్రామంలో అవేర్ సంస్థ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. 200 మందికి షుగర్, బీపీ పరీక్షలను చేసి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కుండె వెంకటేశ్, మాజీ ఉపసర్పంచ్ కృష్ణా నాయక్, అవేర్ సంస్థ కార్య నిర్వహణ అధికారి వెంకన్న, డైరెక్టర్ వరుణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం





**- అక్రమ అరెస్టులు దారుణం**
**- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

చేవెళ్ల, జూలై 30 (నిజం న్యూస్) : తమ సమస్యల పరిష్కారం కోసం వెళుతుంటే ఆశాలను, నాయకులను పోలీసులు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ఎద్దేవా చేశారు. ఫిక్స్డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్స్ యూనియన్ మరియు సీఐటీయూ ఆధ్వర్యాన ఆశాలు మంగళవారం 'చలో హైదరాబాద్'కు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో వారిని అడ్డుకోవడానికి పోలీసులు రంగంలోకి దిగి, ఆశావర్కర్ల నిరసనను అడ్డుకునేందుకు ఎక్కడికక్కడ గృహనిర్బంధాలు, అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లపై నిర్బంధం, అక్రమ అరెస్టులు చేయడం దారుణమన్నారు. అక్రమ అరెస్టులను సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను ఆపి, ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే ధోరణితో కొనసాగితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అరెస్టు అయిన ఆశావర్కర్లలో ధనలక్ష్మి, విజయలక్ష్మి, సైదమ్మ, పావని, మంజుల, కవిత, అలివేలు తదితరులు ఉన్నారు.

## మీర్ ఖాన్ పేటలో జరిగే సీఎం సభను విజయవంతం చేయండి

**- మరో మహానగరం గా మహేశ్వరం సిటీ.**
**- ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలువనున్న మహేశ్వరం నియోజకవర్గం.**
**- నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, జూలై 30 నిజం, న్యూస్ ప్రతినిధి:ఆగస్టు 1న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభను నియోజకవర్గ ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడ లో జరిగిన విలేకరుల సమావేశంలో సీనియర్ జర్నలిస్టు కాంగ్రెస్ పార్టీ నాయకుడు వత్తుల రఘుపతి తో కలిసి ఆయన మాట్లాడారు. మహేశ్వరం నియోజకవర్గం త్వరలో మహానగరం గా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ఆయన తెలిపారు. కందుకూరు మండలంలోని మీర్కాన్ పేటలో అన్ని హంగులతో మహేశ్వరం హబ్ సిటీగా రూపాంతరం చెందబోతుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచేందుకు ఈ ప్రాంతంలో అత్యాధునికమైన సదుపాయాలతో ఇతర దేశాలకు ఆదర్శంగా స్కిల్ డెవలప్ మెంట్ సిటీ ని నిర్మించబోతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం ఒక సెంటర్ ను ఏర్పాటు చేయాలని యువతరంలో మార్పు తీసుకురావడం కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. యువతకు కావలసిన స్కిల్ డెవలప్ మెంట్ కొరకు ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు.ట్రాఫిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. హాస్పిటల్, స్కూల్, యూనివర్సిటీ, కోర్టు కోసం ఫౌండేషన్ వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమస్యలు లేని నగరం గా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని అన్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి ఫార్మాసిటీ వరకు మెట్రో రైలు పరుగులు పెట్టే విధంగా ప్రభుత్వం పావులు కదుపుతున్నట్లు ఆయన తెలిపారు. ధనవంతులు ఎంటర్ టైన్ మెంట్ కోసం ఇతర దేశాలకు వెళుతుంటారని అదే తరహాలో పేద వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా కందుకూరులో ఎంటర్ టైన్ మెంట్ సిటీ ఏర్పాటు కొరకు ఒక జంక్షన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని ఆయన చెప్పారు. ఈ ప్రాంతం అన్ని వాణిజ్య సముదాయాలతో కూడిన ఒక హబ్ గా ఏర్పాటు కాబోతోందని ఆయన అన్నారు. మహేశ్వరం పట్టణాన్ని ఒక ఎడ్యుకేషన్ హబ్, ఒక హాస్పిటల్ హబ్, ఒక మెడికల్ హబ్ గా తీర్చిదిద్దనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు గా ను ఉపాధ్యాయులు లేని చోట ఉపాధ్యాయులను భర్తీ చేసే విధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరుస్తూ మౌలిక వసతులను కల్పించడానికి లీడ్ ఇండియా ద్వారా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. గత ప్రభుత్వం ఉచితాల పేరుతో ప్రభుత్వాలను దివాలా తీయడం చేసిందని ఆయన తెలిపారు. రైతులు ఈ ప్రాంతంలో ఉన్న భూములను అమ్ముకోవద్దని రియల్ వ్యాపారం ఇంకా పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. చెరువులు, కుంటలను సంరక్షించి భూగర్భ జల వనరులను కాపాడుతామని తెలిపారు. గతంలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను పరిరక్షించి స్వాధీనం చేసుకుంటామని అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి మహేశ్వరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా తొట్టెలు, ఫలహారపు బండ్ల ఊరేగింపు..



పటాన్ చెరు జులై 30(నిజం చెపుతాం) అమ్మవారి బోనాల ఉత్సవాలను ముత్తంగి డి.ఎన్ కాలనీ లో తొట్టెల ఊరేగింపు గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెట్టు కుమార్,సందీప్ ముదిరాజ్,ఎం.డి.ఆర్ ఫౌండేషన్ పృథ్వీరాజ్,సారా శ్రీనివాస్ గౌడ్, సునీల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి తొట్టెల ఊరేగింపు ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులను గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.డప్పుల దరువుకు అనుగుణంగా విన్యాసాలు.. శివసత్తులు పూనకాలు.. తొట్టెల, ఫలహారపు బండ్ల ఊరేగింపు, బోనాల ఉత్సవాలు వైభవంగా సాగింది.వివిధ జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు ఆట, పాటలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వినయ్, టింకు, బంటి, అరుణ్, రాఘవేంద్ర, సతీష్, విష్ణు, సాయి రామ్ ,జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్కుల్ లో ఘనంగా మొదలైన దుర్గమ్మ జాతర

**- కట్ట మైసమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న నీలం మధు ముదిరాజ్.**



పటాన్ చెరు జూలై 30(నిజం చెపుతాం)ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఆషాడ మాసంలో మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్న దుర్గమ్మ ఉత్సవాలు చిట్కుల్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి.మూడు రోజులపాటు జరగనున్న ఉత్సవాల్లో మొదటిరోజు కట్ట మైసమ్మ దేవాలయంలో భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు.మొదటి రోజైన మంగళవారం కట్ట మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం దుర్గమ్మ దేవాలయానికి చివరి రోజు గురువారం పోచమ్మ దేవాలయంలో భక్తులు బోనాలు సమర్పించనున్నారు. బుధవారం సాయంత్రం ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో పలహారం బండి వేడుకలను నిర్వహించేందుకు నీలం మధు అభిమానులు సన్నాహకాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది:కాటా శ్రీనివాస్ గౌడ్



జిన్నారం జులై 30(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం ఊట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సాయిలు అనారోగ్యం బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాటా శ్రీనివాస్ గౌడ్ మేడ్చల్ హాస్పటల్ కి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అన్నారం సాయిలు కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పి తనకు అండగా నిలబడతామని భరోసా ఇవ్వడం జరిగింది. కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తను అండగా నిలబడతానని భరోసా ఇచ్చాడు.ఈ కార్యక్రమంలో జిన్నారం తాజా మాజా ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ ,మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఉట్ల మాజీ ఉపసర్పంచ్ జింకల రవి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 13 లక్షల విలువగల గంజాయి పట్టివేత



**- మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి.**



మహేశ్వరం, జూలై 30 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరంలో 13 లక్షల విలువగల గంజాయి సామాగ్రిని పట్టుకోవడం జరిగిందని డిసిపి సునీత రెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల పరిధిలోని సరస్వతి గూడ లో మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పక్కా సమాచారంతో వాహనాలు తనిఖీలు చేస్తుండగా 50 కిలోల గంజాయి, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆమె వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చదలవాడ అనిల్, వెంకటలక్ష్మి లను అదుపులోకి తీసుకొని రిమాండ్ చేసినట్లు చెప్పారు. వారిద్దరిపై ఇప్పటికే పలు పోలీస్ స్టేషన్ ల లో కేసులు ఉన్నట్లు ఆమె తెలిపారు. ఎవరైనా గంజాయి మత్తు పదార్థాలు వాడిన వారి పైన కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. పై అధికారుల ఆదేశం మేరకు గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. పక్క సమాచారంతో గంజాయిని స్వాధీనం చేసుకున్న మహేశ్వరం పోలీసులను ఆమె అభినందించారు.

## అంతారంలో కన్నుల పండువగా ఎల్లమ్మ బోనాలు



చేవెళ్ల, జూలై 30 (నిజం న్యూస్) : తెలంగాణ ప్రజలు తమ సంస్కృతిని ప్రతిభింభిస్తూ జరుపుకునే పండుగల్లో బోనాలకు విశిష్ట స్థానం ఉంది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా సర్వత్రా ప్రతియేటా బోనాల పండుగ జరుపుకుంటారు. గ్రామ, వన దేవతలను పూజించే ఈ బోనాల ఉత్సవం ఆషాఢ మాసం నుంచి ప్రారంభమై శ్రావణ మాసం ప్రారంభం వరకు జరుపు కుంటారు. వర్షాలు బాగా కురవాలని, పాడి పంటలు వృద్ధి చెందాలని, గ్రామాలు, కుటుంబాలు చల్లగా ఉండాలని కోరుతూ స్థానిక ప్రజలు గ్రామ దేవతలకు మొక్కులు తీర్చుకుంటారు. చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో పోచమ్మ బోనాలు సోమవారం ఘనంగా నిర్వహించగా, ఎల్లమ్మ బోనాలను మంగళవారం కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామస్థులందరూ కలిసి అమ్మవారికి బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకపూజలతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. డప్పు చప్పులతో, బోనమెత్తిన మహిళలతో గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి ఆలయం వద్దకు బోనాలతో మహిళలు నడుస్తుండగా, ముందు భాగంలో డప్పుల మోతలతో, పోతరాజుల విన్యాసాలతో కొనసాగిన ఊరేగింపు కన్నులపండువగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు



పినపాక రిపోర్టర్ ఉమా (నిజం చెపుతాం న్యూస్ )జులై 30 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్డు లో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం లో పూర్తిగా వైఫల్యం చెందుతుందని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం కుంటుపడిందని స్పెషల్ అధికారుల జాడ ఎక్కడ అంటూ మండిపడ్డారు సీతారామ ప్రాజెక్టు నీళ్లు నియోజకవర్గానికి ఇవ్వకుంటే ఆందోళన చేస్తామని అన్నారు

